www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
గురువారం 20 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 263 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## నేటి యువతకు శివాజీ స్ఫూర్తి
### - సీఎం రేవంత్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 19:** నేటి తరం యువత శివాజీ ని స్ఫూర్తి గా తీసుకుని ముందుకు సాగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు ,మరాఠా యోధుడు, జాతి వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిఆ మహాయోధుడికి ఘనంగా నివాళులు అర్పించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధ వారం జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

- రేఖాగుప్తాను ఎంపిక చేసిన బిజెపి
- ఆమోదించిన బిజెపి శాసనసభా పక్షం
- ప్రధాని మోడీ అధ్యక్షతన బిజెపి భేటీలో నిర్ణయం
- నేడు రామ్‌లీలా మైదానంలో సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం
- ప్రమాణ కార్యక్రమానికి హాజరవుతున్న ఎన్‌డిఎ పక్ష నేతలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి19 ( వెలుతురు ):** ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రేమ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ముందునుంచీ ఆమె పేరుపైనే ప్రధాని మోడీ,అమిత్ షాలు మొగ్గు చూపారు. విద్యార్థి దశ నుంచి బిజెపి రాజకీయాలతో పెనవేసుకున్న రేఖాగుప్తాను బిజెపి అధిష్టానం గుర్తించి సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఢిల్లీ ఎన్నికలు 5న జరగగా ఫిబ్రవరి8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. ఈ క్రమంలో బుధవారం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. రేఖాను ఎంపిక




2 లో..

# అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటికలలు కంటున్నారు
### - మంత్రి శ్రీనివాస్ రెడ్డి

- కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్
- 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికిఅభివృద్ధిఎలాకనబడుతుంది?
- రెవెన్యూ ,హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు ,హైదరాబాద్‌బ్యూరో, ఫిబ్రవరి 19:** ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందన్నట్లు ఫాంహౌస్ దాటని దొరవారు అధికారంపై పగటికలలు కంటున్నారని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. అధికారం కోల్పోగానే

2 లో..



## సిఇసిగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19( వెలుతురు ):** భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఈసి)గా జ్ఞానేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మార్చి 2024 నుండి ఎన్నికల

2 లో..



## ఎల్ ఆర్ ఎస్ అమలు పై సమీక్ష నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి భట్టి

- సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రులు, రాష్ట్ర రెవిన్యూ, హెచ్ ఎం డి ఏ మరియు ఇతర శాఖల అధికారులు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 19:** ఎల్‌ఆర్‌ఎస్ (లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం) అమలు ప్రగతిపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో బుధ వారం నాడు సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , దుద్దిళ్ల శ్రీధర్ బాబు ల తో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం ను నిర్వహించారు,ఎల్‌ఆర్‌ఎస్ పథకం అమలులో వేగం పెంచే కార్యక్రమంలో భాగంగా 25 శాతం రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు,రాష్ట్ర వ్యాప్తంగా గడిచిన నాలుగు సంవత్సరాల

2 లో..

# తెలంగాణ లో వచ్చేది మన ప్రభుత్వమే
### మాజీ సీఎం కేసీఆర్

- పార్టీ ముఖ్య నేతల సమావేశం లో కేసీఆర్ పలు కీలక వ్యాఖ్యలు
- కొందరు నాయకులు ఎదో భ్రమలో ఉన్నారు
- ఇంకొందరు పార్టీ నాయకులు కార్య క్రమాలకు దూరంగా ఉంటున్నారు
- ఏప్రిల్ 27 న పార్టీ భారీ బహిరంగ సభ
- పార్టీ సభ్యుల నమోదు ప్రక్రియ
- ప్రారంభం చేయాలని ఆదేశం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 19:** వంద శాతం మళ్లీ బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ధీమా వ్యక్తంచేశారు,బుధ వారం నాడు తెలంగాణ భవన్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కేసీఆర్ మాట్లాడారు, ప్రజల కోసం పార్టీ నేతలు కష్ట పడి పని చేయాలని కేసీఆర్ పిలుపు నిచ్చారు ,ఏప్రిల్ 10 నుంచి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ను విజయవంతంగా మొదలు పెట్టాలని కేసీఆర్ పార్టీ నేతలకు సూచించారు ,ప్రతి జిల్లా కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలు పెడతామనీ కేసీఆర్ తెలిపారు, అలాగే తెలంగాణ

2 లో..





## రైతులకు కేంద్రం శుభవార్త

- 24న పిఎం కిసాన్ నిధులు విడుదల




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19( వెలుతురు ):** దేశవ్యాప్తంగా ఉండే రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. అన్నదాతల

2 లో..

## మనవసేవే మాధవసేవ అన్నది మన హైందవ ధర్మం

- ప్రపంచం యావత్తూ భారత్ వైపు అందుకే చూస్తోంది
- పూజలు, పండగలు, ఆలయాలు మన సంస్కృతిలో భాగం
- తిరుపతి దేవాలయాల ఎక్స్‌పోలో మంత్రి లోకేశ్ వెల్లడి
- తిరుమలలో దర్శన ఇబ్బందులు తొలగించేలా చర్యలకు హామీ

2 లో..





# తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యోగులు అడుక్కునే దుస్థితి ఎందుకొచ్చింది?

- జీపీఎఫ్ దాచుకున్న సొమ్మును కూడా ఇవ్వకుండా ప్రభుత్వం వేధిస్తోంది
- పీఆర్సీసహా ఏ సమస్యనూ పరిష్కరించలేని అసమర్థ సర్కార్ కాంగ్రెస్
- డీఏలు, జీపీఎఫ్, మెడికల్, గ్రాట్యుటీ పేరిట రూ. 8,200 కోట్ల బకాయిలు ఇవ్వలే
- రిటైర్డ్ ఉద్యోగుల బెన్ ఫిట్స్ కోసం రూ.11 వేల కోట్లు చెల్లించలేని దుస్థితి
- 6 గ్యారంటీలుసహా ఎన్నికల హామీలను గాలికొదిలేసి మోసం చేస్తున్న కాంగ్రెస్
- ఉద్యోగ, ఉపాధ్యాయులు మీ కోసం తెగించి కొట్లాడిందెవరు? మీకోసం జైలుకు పోయిందెవరో ఆలోచించండి
- ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఇస్తేనే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీలు గెలవాల్సిన చోట ఎంఐఎం గెలిచింది
- ఇక ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అమలైతే పరిస్థితి ఏ విధంగా ఉంటదో అర్థం చేసుకోండి
- కుల గణన పేరుతో 60 లక్షల మంది బీసీలను తగ్గించే కుట్ర
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయరు?
- మాది హిందూ జాతిలో ముస్లింలను ఎట్లా కలుపుతారు?
- కాంగ్రెస్ లో హిందూ రక్తం చచ్చిపోయిందా?
- మీ కోసం పోరాడే బీజేపీకి ఓటేసి గెలిపించండి

8 లో..

## బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీసీ నేత జాజుల లింగంగౌడ్

**వెలుతురు హైదరాబాద్ ఫిబ్రవరి 19:** ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలను ఓయు లోని ఆర్ట్స్ కళాశాల వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించారు. అందులో భాగంగా శివాజీ చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ బహుజన సమాజానికి ఆయన చేసిన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు అందరు కూడా శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఆయన ఒక గొప్ప పరిపాలన దక్షుడని అన్ని మతాలను సమానంగా ఆదరించి పరిపాలన చేసినటువంటి ఒక బహుజన వీరుడని కొనియాడారు.



(మొదటి పేజీ తరువాయి..)

## సిఇసిగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్

కమిషనర్‌గా ఉన్న ఆయన సోమవారం నాడు సిఈసిగా పదోన్నతి పొందారు. మంగళవారం పదవీ విరమణ చేసిన రాజీవ్ కుమార్ స్థానంలో జ్ఞానేష్ కుమార్ పోల్ ప్యానెల్ అధిపతిగా నియమితులయ్యారు. అయితే ఆయన నియామకాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అర్ధరాత్రి సమయంలో సీఈసీ పేరు ప్రకటించడమేంటి? అని నిలదీసింది. ఇక ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. బుధవారం విచారణకు రానున్నాయి.

## ఎల్ ఆర్ ఎస్ అమలు పై సమీక్ష నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి భట్టి

నుండి రిజిస్ట్రేషన్ కాని ప్లాట్ లు కొన్న పేదలకు మార్చి 31 వరకు వెసులుబాటు కల్పిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు, ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు రాష్ట్ర రెవిన్యూ శాఖ, హెచ్ ఎం డి ఏ, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రైతులకు కేంద్రం శుభవార్త

పెట్టుబడుల సహాయార్థం ఇచ్చే పిఎం కిసాన్ పథకం 19వ విడత విడుదల తేదీని కేంద్రం ప్రకటించింది. బిహార్‌లోని భాగల్పూర్‌లో ఈ నిధులను ప్రధాని నరేంద్రమోదీ 24న విడుదల చేస్తారు. తద్వారా ఇందులో నమోదు చేసుకున్న ప్రతి రైతు ఖాతాలో రూ. 2వేలు జమా కానున్నాయి. ఈ పథకం దార్వా 9.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని అధికారులు తెలిపారు. ఈ నిధులను అందుకోవాలంటే.. ఇ-కెవైసి పూర్తి చేసి.. ఎన్‌పిసిఐ, ఆధార్‌తో అనుసంధానించిన బ్యాంకు ఖాతా ఉండటం తప్పనిసరి. పిఎం కిసాన్ వెబ్‌సైట్‌లో తమ స్టేటస్ కానీ, రైతుల పేరు ఉందో లేదో తెలుసుకోవచ్చని అన్నారు. అంతేకాక.. పిఎం కిసాన్ యాప్ కూడా అందులో ఉందని పేర్కొన్నారు..

## మనవసేవే మాధవసేవ అన్నది మన హైందవర ధర్మం

**తిరుపతి,ఫిబ్రవరి19( వెలుతురు ):**
హిందూ ధర్మం సనాతన ధర్మం.. మానవ సేవే మాధవ సేవ అన్నదే హిందూ ధర్మం సారమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. సాటి మనుషులకు, సమాజానికి సేవ చేస్తే, ఆ దేవుడికి సేవ చేసినట్టేనని హిందూ ధర్మం చెబుతోందన్నారు. తిరుపతిలో జరిగిన అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్,ఎక్స్‌పో ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్.. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని అన్నారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం మన వైపు చూస్తుందన్నారు.. మన సంస్కృతిలో ఆలయాలు, పండుగలు, పూజలు అనేది కీలకమైన భాగం అని వెల్లడించారు.. ఎంత టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వచ్చినా మానవ సమాజాన్ని నడిపించేది ఆ దేవదేవుడేనని అన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు సైతం.. వారి ప్రయోగం సక్సెస్ కావాలని చెంగాలమ్మ ఆలయంలోనో.. తిరుమల శ్రీవారి ఆలయంలోనో ముందు రోజు పూజలు చేస్తారు. నమ్మకం మాత్రమే గాక ఇదొక నిజం. అందుకే ప్రజల్లో భక్తి భావాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు, దేవాలయ వ్యవస్థలు, సంస్థలు కృషి చేయాలి.. దీని ద్వారా సమాజంలో మంచిని పెంచవచ్చన్నారు. పిల్లలకు గంటలకు గంటలు ఫోన్లు, ట్యాబ్ లు ఇచ్చే పద్ధతికి స్వస్తి చెప్పాలని సూచించారు నారా లోకేష్.. ఆ సమయంలో మన పురాణాలు, మన దేవుళ్లు, మన పండుగలు, ఆచారాల గురించి చెప్పే పుస్తకాలు ఇవ్వాలని.. సూపర్ మ్యాన్, స్పైడర్ మ్యాన్ ల కంటే మన హనుమాన్ శక్తి వంతుడు అని చెప్పాలన్నారు. హారీపోర్టర్ కథల కంటే మన పురాణాల్లో ఉన్న కథలు ఇంకా బాగుంటాయని వివరించాలి. ఎవెంజర్స్ ఎండ్ గేం, క్యాప్టెన్ అమెరికా, అవతార్ సినిమాల కంటే.. మన శ్రీకృష్ణుడి లీలలు, మన శ్రీ రాముడి గొప్పతనం గురించి చెప్పాలి. అందరం కలిసి సంస్కృతిని కాపాడుకోవాలన్నారు.. వాట్సాప్ ద్వారా ఆలయాల సేవలు, డ్రోన్ నిఘా వంటి సాంకేతిక ఆధారిత కార్యక్రమాలతో మన ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడుతూ.. ఆలయాల పాలనా వ్యవస్థను ఆధునీకరించడంలో ఏపీ ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. శ్రీవారి దర్శనానికి భక్తులు బారులు తీరకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఎక్స్‌పోలో భాగంగా నిపుణుల మధ్య ఆలయాలపై చర్చలు, వర్క్‌షాపులు నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. తిరుమలలో టికెట్ బుకింగ్, ఆలయ సర్వీసులు మరింత సరళతరం చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, భక్తులను ఆలయాలకు మరింత చేరువ చేసే దిశగా చర్యలు చేపడతామన్నారు. డ్రోన్లు, ఏఐ వినియోగంతో భక్తుల రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతి ఘటన దృష్ట్యా భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ బాటలోనే నడుస్తుంది

- **బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు : ఎంపీ ఈటల రాజేందర్**



**హైదరాబాద్,ఫిబ్రవరి19 ( వెలుతురు ):**
కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ బాటలోనే నడుస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. ఇలాగే చేస్తే కేసీఆర్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు కూడా పడుతుందని హెచ్చరించారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఈటెల రాజేందర్.. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలను కేసీఆర్ భ్రష్టు పట్టించారని విమర్శించారు. అదే తరహాలో కాంగ్రెస్ నడుస్తోందన్నారు. బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు 3 రెట్లు అధికంగా పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని.. కానీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఈటల ఆరోపించారు. జాతీయ రహదారుల కోసం సేకరించే భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని.. కేంద్రం డబ్బులు చెల్లిస్తుందని ఈటల రాజేందర్ తెలిపారు. గ్రీన్ ఫిల్డ్ భూ సేకరణలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈటల ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రీన్ ఫిల్డ్ భూ నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. గ్రీన్ ఫిల్డ్ హై వే పనులు వేగంగా జరుగుతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్రంపై బురద జల్లే ప్రయత్నం చేస్తోందని ఈటల విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇకనైనా కళ్లు తెరవాలని హితవు చెప్పారు ఎంపీ. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై పోరాటం చేస్తామని ఎంపీ ఈటల ప్రకటించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేసే పరిస్థితి లేదని ఈటల స్పష్టం చేశారు. కుల గణనకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారాయన. కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణనకు చట్టబద్ధత ఉందా? అని ఎంపీ ప్రశ్నించారు. తమిళనాడులో చేసిన విధంగా చేస్తే స్వాగతిస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీకి కట్టుబడి కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు.

# అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటికలలు కంటున్నారు

(మొదటి పేజీ తరువాయి..)
తనకు పదేళ్లు అధికారం కట్టబెట్టిన ప్రజలను మరిచి అజ్ఞాతంలోకి వెళ్లిన కేసీఆర్ , 14 నెలలుగా కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి ఏ విధంగా కనబడుతుందని మంత్రి ప్రశ్నించారు ,కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్ , ఎన్నికలప్పుడు మాత్రమే ఆయనకు ప్రజలు గుర్తుకొస్తారు. 14 నెలల నుంచి ఫాంహౌస్ దాటని ఆయన స్థానిక ఎన్నికలు వస్తున్నాయని ప్రజల్లోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గాని, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు గాని ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీవర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు, తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించలేదు. అసెంబ్లీ వైపు కన్నెత్తి చూడలేదు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షనేత అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలి. కానీ కేసీఆర్ తాను ప్రజలు జవాబుదారీగా లేనట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే ఆయన పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమనదిశలోకి తీసుకెళ్లారు, పదేళ్లలో ఆయన చేసిన నిర్వాకాలను తప్పులను ఒక్కొక్కటిగా సరిచేసుకుంటూ 14నెలల్లో తాము సాధించిన అభివృద్ధిని సవివరంగా కేసీఆర్ ముందుంచుతామనీ మంత్రి వెల్లడించారు,కాంగ్రెస్ భవిష్యత్ గురించి కాకుండా ముందుగా కేసీఆర్ తన భవిష్యత్తు, తన పార్టీ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే బాగుంటుందనీ హితవు పలికారు,కేసీఆర్ భవిష్యత్తుపై గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. పార్లమెంటు తీర్పే భవిష్యత్తులో ఉంటుంది. విపరీతమైన అప్పులు చేసి నెత్తినమీద మిత్తిల భారం పెట్టిపోయారు . పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదన్నారు,నువ్వు వద్దు, నీ పాలన వద్దూ మహాప్రభో అని తెలంగాణ ప్రజలు వదిలించుకున్నా ఇంకా వదిలేది లేదన్నట్లుగా కేసీఆర్ వ్యవహారం ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు,

# ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి..)
చేసినట్లు ప్రకటించారు. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలై 12 రోజులు పూర్తయినా.. సీఎం ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ శాసనసభపక్ష సమావేశం జరగడానికి ముందువరకు కూడా పది పేర్లు వినిపించాయి.

ముందుగానే బీజేపీ అధిష్టానం ఢిల్లీ సీఎం ఎవరనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ ఆ పేరు బయటకు రాకుండా చివరవరకు గోప్యత పాటించింది. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు ఎమ్మెల్యేల సమావేశంలో అధిష్టానం నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ హైకమాండ్ నిర్ణయానికి ఎమ్మెల్యేలంతా ఓకే చెప్పడంతో ఎలాంటి వివాదం లేకుండా ఢిల్లీ సీఎం ఎంపిక జరిగిపోయింది. ముఖ్యంగా రేఖా గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్, పవన్ శర్మ, ఆశిష్ సూద్, శిఖా రాయ్, పర్వేష్ సాహిబ్ సింగ్, రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్, కైలాష్ గంగ్వాల్, అనిల్ గోయల్, రాజ్ కుమార్ భాటియా పేర్లు వినిపించాయి. అనూహ్యంగా రేఖ గుప్తాను బీజేపీ ఢిల్లీ సీఎంగా ఎంపిక చేసింది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ సీఎంల ఎంపికలో అనూహ్యంగా కొత్తపేర్లను తెరపైకి తీసుకువచ్చింది. సామాజిక సమీకరణలతో పాటు తాజా రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని బీజేపీ ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఇదే సూత్రాన్ని ఢిల్లీ సిఎం ఎంపికలోనూ బిజెపి పాటించింది.

# తెలంగాణ లో వచ్చేది మన ప్రభుత్వమే

(మొదటి పేజీ తరువాయి..)
రాష్ట్రంలో త్వరగానే ఉప ఎన్నికలు వస్తాయని కేసీఆర్ స్పష్టం చేశారు, అందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కోరారు, అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీఅనుబంధ అభ్యర్థులు విజయం సాధించాలని అందుకు పార్టీ శ్రేణులు అన్ని విధాలా కృషి చేయాలని కోరారు, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి గ్రాఫ్ పడిపోయిందని ఇక కాంగ్రెస్ పార్టీకి నడవలేని పరిస్థితిలో ఉందని కేసీఆర్ విమర్శించారు, అయితే కొందరు పార్టీ నేతలు మాత్రం పార్టీ కార్య క్రమాలకు దూరంగా ఉన్నారని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు, పార్టీ నాయకులు అధికారం ఉండి పదవులు అనుభవించి నేడు పార్టీ కష్ట కాలంలో ఉంటే ఎదో భ్రమ లో ఉండి పార్టీ కార్య క్రమాలకు దూరంగా ఉండడాన్ని కేసీఆర్ తీవ్రంగా తప్పుబట్టారు, కాగా పార్టీ 25 ఏళ్ల పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ పిలుపునిచ్చారు, వచ్చే ఏప్రిల్ 27 న భారీ బహిరంగ సభను నిర్వహించాలని,అలాగే పార్టీ అన్ని వర్గాల కమిటీలను ఏర్పాటు చేయాలని పార్టీ నేతలకు కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారు , తెలంగాణ సమాజం సామాజిక, చారిత్రక అవసరాల దృష్ట్యా తెలంగాణ చరిత్ర ప్రసవించిన బిడ్డ, టీఆర్ఎస్/బీఆర్ఎస్ పార్టీ అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ సందర్భంగా తెలిపారు,తెలంగాణ రాజకీయ అస్తిత్వ పార్టీగా, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తన చారిత్రక బాధ్యతను నిర్వహించిన తెలంగాణ ప్రజల పార్టీ బీఆర్ఎస్ అన్నారు.తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలను చైతన్యపరుస్తూ, తెలంగాణ అస్తిత్వ పటిష్టతకు కృషి చేస్తూ, గత గాయాల నుంచి కోలుకున్న తెలంగాణను తిరిగి అవే కష్టాలపాలు కాకుండా, గత దోపిడీ, వలసవాదుల బారిన పడకుండా, తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయం అందించే దిశగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పటిష్టంగా నిర్మించి, అటు పార్టీ విజయాన్ని – ఇటు తెలంగాణ ప్రజల శాశ్వత విజయాన్ని సాధించే దిశగా సమాంతరంగా పని చేయాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.

విద్యార్థి, మహిళా సహా పార్టీ అనుబంధ విభాగాలను మరింత పటిష్టం చేయాలని సూచించారు. అందుకోసం సీనియర్ పార్టీ నేతలతో సబ్ కమిటీలు ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రారంభించాలని కేసీఆర్ తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటుగా పార్టీ మాజీ మంత్రులు, ఎ మ్మెల్యే ,మాజీ ఎమ్మెల్యే లు, మాజీ ఎంఎల్ సి లు, మాజీ ఎంపీ లు , ఎమ్మెల్సీలు ,తదితరులు పాల్గొన్నారు,

# ఎన్నికల కోడ్ నిబంధనలు బేఖాతర్

- **అధికారుల ఆదేశాలను ధిక్కరించిన జగన్**
- **గుంటూరు యార్డుకు భారీ కాన్వాయ్‌తో రాక**

**గుంటూరు,ఫిబ్రవరి19( వెలుతురు ):**
వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బుధవారం గుంటూరు పర్యటనలో భాగంగా మిర్చి యార్డ్ కు వెళ్లి రైతులను పరామర్శించారు. ఎన్నికల కోడ్ కారణంగా రాజకీయ సమావేశాలు, సభలకు అనుమతి లేదని, జగన్ గుంటూరు పర్యటనకు రావద్దని, ఈసీ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా వాటిని జగన్ భేఖాతరు చేశారు. జగన్ రాక నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు జై జగన్ అంటూ వీరంగం సృష్టించారు.రైతులను పరామర్శించి.. వారితో మాట్లాడిన అనంతరం ప్రతిపక్ష నేతకు ప్రోటోకాల్ ఇవ్వటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల కోడ్ అంటూ కనీసం పోలీస్ అధికారులు లేకుండా చేశారని అన్నారు. రాష్ట్రంలో ఏ పంటకు కనీసం మద్దతు ధర లేదని, మిర్చి రైతుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. తమ ప్రభుత్వంలో అత్యధిక మద్దతు ధర ఇచ్చి రైతుల్ని ఆదుకున్నామని చెప్పారు. ఇప్పుడు రైతు సమస్యలపై మాట్లాడటానికి వస్తుంటే అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ 'తప్పకుండా మా ప్రభుత్వం వస్తుంది.... ఆరోజు చంద్రబాబుకి కనీసం సెక్యూరిటీ లేకుండా చేయగలం.. సచివాలయానికి మిర్చి యార్డ్‌కు ఎంత దూరం ఉంది... రైతుల కష్టాలు కనీసం నీకు పట్టడం లేదు' అని జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కృష్ణా, గుంటూరు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని రాజకీయ నేతలు ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో జగన్ గుంటూరు పర్యటన కోసం మంగళవారం ఈసీకి అనుమతి కోరారు. అందుకు ఈసీ నిరాకరించింది. ఎన్నికల కోడ్ అమలులో ఉందని పర్యటించవద్దని ఆదేశించింది. ఈసీ ఆదేశాలను జగన్ ఉల్లంఘించి.. బుధవారం గుంటూరులో పర్యటించారు. యార్డ్‌లోకి వస్తే కేసులు నమోదవుతాయని గుంటూరు జిల్లా కలెక్టర్ హెచ్చరించినా వాటిని జగన్, వైఎస్సార్‌సీపీ నేతలు పట్టించుకోలేదు. అధికారుల ఆదేశాలు లెక్కచేయకుండా జగన్ గుంటూరు మిర్చి యార్డ్‌కు వెళ్లారు. ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో మిర్చి యార్డులో రాజకీయ ఫోటోలు, ప్లెక్సీలు, సమావేశాలు నిర్వహించడం నిషేధం అంటూ అధికారులు మైకులో ప్రచారం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ ఎన్సౌన్ మెంట్ చేశారు. అయితే జగన్ పర్యటన జరిపేందుకు పార్టీ నేతలు ఏర్పాట్లు చేశారు. ఎలాగైనా జగన్ గుంటూరు పర్యటనకు వస్తారని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు.



# సైబర్ నేరాల నుంచి ప్రజలను కాపాడడమే లక్ష్యం

- **సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపులో డిజిపి జితేందర్**

**హైదరాబాద్,ఫిబ్రవరి19( వెలుతురు ):**
సైబర్ మోసాల నుంచి ప్రజలను కాపాడడం తమ బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ అన్నారు. ప్రతిష్టాత్మక సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సైబర్ నేరాలు పెరిగిపోయాయని.. సైబర్ నేరగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇటీవలే రాష్ట్రంలో దేశంలో వేల సంఖ్యలో కేసులు నమోదు అవుతున్నాయని తెలిపారు. చాలామంది అమాయకులు మోస పోతున్నారన్నారు. సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ కి 14 రాష్ట్రాల నుంచి స్టూడెంట్స్, నిపుణులు రావడం సంతోషంగా ఉందని డీజీపీ జితేందర్ తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ బాధ్యతాయుతంగా కలిసి కట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడపాలంటే సైబర్ నేరాల అరికట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. డిజిటల్ భద్రత, భవిష్యత్తుపై సైబర్ సెక్యూరిటీ షెల్డ్ మరిన్ని కార్యక్రమాలు తీసుకురావాలని.. ప్రైవేట్ బ్యాంక్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కమ్యూనికేషన్ ఏజెన్సీస్ టెలికం సిస్టం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటీపీ, ఇన్వెస్ట్మెంట్, బ్యాంక్ అకౌట్స్ హ్యాకింగ్, ఆ÷-లనైన్ ట్రజెక్షన్స్ ఫ్రెండ్స్, పేరుతో చాలా మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సైబర్ నేరాల గురించి ప్రజల్లో మరింత చైతన్యం నింపాలని సూచించారు.



## పకడబ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు

- **ఎల్ఆర్ఎస్‌పై మంత్రుల సమీక్ష**



**హైదరాబాద్,ఫిబ్రవరి19( వెలుతురు ):**
అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్.ఆర్.ఎస్.ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్ఆర్ఎస్ పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ బాబు బుధవారం సమీక్ష నిర్వహించారు. గత నాలుగేళ్లుగా ఎ÷-లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. పది శాతం ఎ÷-లాట్లు రిజిస్టరైన లేఅవుట్లలో మిగిలిన ఎ÷-లాట్ల క్రమబద్ధీకరణకూ అవకాశం ఇవ్వనున్నారు. మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ ఫీజు చెల్లిస్తే 25శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. నిషేధిత జాబితాలోని భూముల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులు ఆదేశించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దే చెల్లింపులు చేసి ఎ÷-లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

# ప్రజలందరికీ మేలు జరగాలి

- సీఎం రేవంత్ రెడ్డి
- గుట్ట గర్భ గుడి పై పంచ తల పనులు




**వెలుతురు, యాదాద్రి భువనగిరి జిల్లా, ఫిబ్రవరి 19:**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం గర్భగుడిపై పంచతల దివ్య విమాన గోపురానికి స్వర్ణ తాపడ మహాకుంభాభిషేక ప్రతిష్టా మహోత్సవాలు ప్రారంభమైనవి, ఈ సందర్భంగా ప్రజలందరిపై భగవంతుడి ఆశీస్సులు ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రార్థించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, ఆలయ బంగారపు తాపరపు పనులు పూర్తి చేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.

# ప్రయాణికులకు శుభవార్త

- హైదరాబాద్ టు విజయవాడ వెళ్లే వారికి 10శాతం రాయితీ

**హైదరాబాద్,ఫిబ్రవరి19( వెలుతురు ):**
ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి ఈ గుడ్‌న్యూస్ అందించింది. హైదరాబాద్-విజయవాడ మార్గంలో ప్రత్యేక రాయితీలను ప్రకటిస్తున్నట్లు తెలంగాణ ఆర్టీసీ వెల్లడించింది. లహరి- నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో 10 శాతం రాయితీ, అదే రాజధాని ఏసీ బస్సుల్లో 8 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు టీజీఆర్టీసీ తెలిపింది. ఈ మేరకు బుధవారం ఆర్టీసీ యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ రాయితీతో కల్పించే డిస్కౌంట్ సదుపాయాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని సూచించింది. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించాలని సూచించింది. ఈ విషయాన్ని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వెల్లడించారు. విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి టికెట్లపై ఆర్టీసీ డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు.

# ప్రతీది గుర్తు పెట్టుకుంటున్నా...

- హెూటల్ మూసివేయడంపై కేటీఆర్ మండిపాటు

**హైదరాబాద్,ఫిబ్రవరి19( వెలుతురు ):**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కక్షపూరిత రాజకీయాలకు పాల్పడతుందని, మొన్న కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా స్వీట్లు పంచినందుకు టీచర్‌ను సస్పెండ్ చేశారని, ఇప్పుడు నా ఫొటో పెట్టుకున్నందుకు టీ హెూటల్‌నే మూసివేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రతీది గుర్తుపెట్టుకుంటున్నానని.. ఎవర్నీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇదే మాట మీద ఉంటానని మీకు మాట ఇస్తున్నానని స్పష్టం చేశారు. ఈ మేరకు టీ షాపు యజమాని బత్తుల శ్రీనివాస్ ఆవేదనతో మాట్లాడుతున్న ఒక వీడియోను షేర్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన బత్తుల శ్రీనివాస్ బతుకమ్మ ఘాట్ వద్ద గత నాలుగేళ్లుగా 'కేటీఆర్ టీ స్టాల్' నడిపిస్తున్నాడు. హెూటల్ బోర్డుపై కూడా కేటీఆర్ ఫొటో పెట్టుకున్నారు. ఇది గమనించిన సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆ హెూటల్‌ను మూసేయించారు. అసలు ఆ టీ స్టాల్‌కు ట్రేడ్ లైసెన్స్ ఉందా? లేకుంటే హెూటల్‌ను సీజ్ చేయండి అంటూ మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ హుకుంతో వెంటనే రంగంలోకి దిగిన మున్సిపల్ సిబ్బంది టీ స్టాల్‌ను బలవంతంగా మూసివేయించారు.

# తాళం వేసిన ఇండ్లే టార్గెట్

- రూ.11 లక్షల విలువ గల సొత్తు రికవరీ

**హైదరాబాద్,ఫిబ్రవరి19( వెలుతురు ):**
తాళం వేసిన ఇండ్లనే టార్గెట్‌గా చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా ఘరానా దొంగ మిట్టపల్లి లక్ష్మణ్‌ను మల్లాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం మెటపల్లి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ నిరంజన్ రెడ్డి వివరాలను వెల్లడించారు. నిర్మల్ జిల్లా భైంసా పట్టణానికి చెందిన మిట్టపల్లి లక్ష్మణ్ అలియాస్ రవి అలియాస్ విజయ్(28) అను అతను నిజామాబాద్, నిర్మల్, కరీంనగర్, ఆదిలాబాద్ తదితర జిల్లాలో దొంగతనాలకు పాల్పడ్డాడు. వివిధ పోలీస్ స్టేషన్స్ పరిధిలో ఇప్పటి వరకు 40 కేసులు నమోదవగా పలు కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చాడు. గత కొంతకాలంగా మెటపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో తాళం వేసిన ఇళ్లలో వరుసగా దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో మల్లాపూర్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మంగళవారం మధ్యాహ్నం ముత్యంపేట నిజాం చెక్కర ఫ్యాక్టరీ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మోటార్ సైకిల్ పై వస్తున్న అనుమానాస్పద వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తేలింది. నిందితుడిని అరెస్టు చేసి రూ.11 లక్షల విలువగల 103 గ్రాముల బంగారం 125.3 గ్రాముల వెండి ఆభరణాలు, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. దొంగను చాకచక్యంగా పట్టుకొని సొత్తును రికవరీ చేసిన మల్లాపూర్ ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ రాములు అభినందించారు.

# కేసీఆర్ అధ్యక్షతన కీలక సమావేశం

- పార్టీ రజతోత్సవాలపై చర్చ

**హైదరాబాద్,ఫిబ్రవరి19( వెలుతురు ) :**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ కీలక సమావేశం జరుగుతోంది. 2001 ఏప్రిల్ 27న ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఈ భేటీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తెలంగాణభవన్‌లో రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెలాఖరులో బహిరంగ సభ నిర్వహించాలని పార్టీ నాయకత్వం మొదట నిర్ణయించింది. అయితే బహిరంగ సభను ఈ నెలలో నిర్వహించడం కన్నా.. పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు నిర్వహిస్తే బాగుంటందాన్న అంశంపై చర్చించారు. అధ్యక్ష ఎన్నిక నాటికి పార్టీ సభ్యత్వ నమోదు, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి దాకా పార్టీ ప్రధాన కమిటీలు, అనుబంధ కమిటీల ఎన్నికల ని ర్వహణ, సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో అధ్యక్ష ఎన్నిక నిర్వహణ తదితర అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీ చేపట్టాల్సిన కార్యాచరణ, అనుసరించే వ్యూహంపై పార్టీ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు.

# వీలైనంత త్వరగా అమలు లోకి భూభారతి

- భూమిని నమ్ముకున్న కష్టజీవులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు ,హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 19:**



వీలైనంత త్వరగా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకువస్తామని రెవెన్యూ , హౌసింగ్,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. క్షుణ్ణంగా , సమగ్రంగా పరిశీలించి చిన్న చిన్న పొరపాట్లకు తావులేకుండా డ్రాఫ్ట్ భూభారతి విధివిధానాలను తయారు చేయాలని అధికారులకు సూచించారు. భూభారతి చట్టానికి సంబంధించి విధి విధానాల రూపొందించడంపై ఎం. సీ. హెచ్. ఆర్. డి. లో కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న వర్క్ షాప్ లో రెండవ రోజు బుధవారం నాడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ భూమి మనిషి జీవనాధారం. అది కేవలం ఆస్తి మాత్రమే కాదు, రైతుల ఉపాధి, జీవితానికే పునాది అని రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణలో భూమికి సంబంధించి అనేక సమస్యలు వున్నా, గత ప్రభుత్వ నిర్వాకం వల్ల వాటికి సరైన పరిష్కారం దొరకలేదు. గతంలో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల సమస్యలు మరింత తీవ్రమయ్యాయి. రైతులు తమ భూములను కోల్పోవాల్సి వచ్చింది. తొందరపాటు నిర్ణయాలతో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించింది. సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసింది.దఈ పరిస్థితికి పరిష్కారంగా, తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం రైతుల భూములకు భద్రత కల్పించడంతో పాటు, భూ రికార్డులను కచ్చితంగా పరిరక్షించడానికి రూపొందించబడింది. సామాన్యులకు రెవెన్యూ సేవలు అందుబాటులోకి తేవడం , ప్రభుత్వ ఆస్తులు, భూములను పరిరక్షించడం ప్రధాన బాధ్యతగా తమ ప్రభుత్వం పనిచేస్తుంది. వీటిని దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు మంత్రిసూచించారు. భూమిని నమ్ముకుని బతికే కష్టజీవులను ఈ ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు రైతుకు భూమికి సంబంధించి ఏ కష్టం వచ్చినా రెవిన్యూ కార్యాలయాలలో పరిష్కారం లభించేలా విధి విధానాలను తయారు చేస్తామన్నారు, సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, భూ చట్టాల నిపుణుడు సునీల్, సిసిఎల్ఏ పీడీ , సిఎం ఆర్ వో మకరంద్. సిసిఎల్ఏ సహాయ కార్యదర్శి లచ్చిరెడ్డి, పలు జిల్లాల కలెక్టర్లు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం నేతలతో సమావేశమైన మంత్రి దామోదర్ రాజనర్సింహ

- ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు అందించే వైద్య సేవలు బలోపేతంపై చర్చించారు.
- జీవో ఎంఎస్ నెంబర్ 142 లోని లోపాలను వెంటనే సరిదిద్దాలని వైద్యుల సంఘం నేతలు మంత్రికి విజ్ఞప్తి.
- ప్రజారోగ్య వైద్యులు ప్రమోషన్స్ ను ఇవ్వాలని మంత్రి నీ కోరిన ప్రభుత్వ వైద్యుల సంఘం.
- తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం నేతలు చేసిన విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ .





**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 19:**
రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులతో హైదరాబాదులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయంలో సమావేశమయ్యారు. దఈ సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు అందించే సేవల బలోపేతంపై చర్చించారు. ప్రభుత్వ వైద్యుల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యుల సంఘం ప్రతినిధులు జీవో ఎంఎస్ నెంబర్ 142 లోని లోపాలను వెంటనే సరిదిద్దాలని వైద్యుల సంఘం నేతలు మంత్రికి విజ్ఞప్తి చేశారు. వీటితోపాటు ప్రతి జిల్లాకు DMHO పోస్టులను మంజూరు చేయాలని ఈ సమావేశంలో కోరారు. 33 జిల్లాలలో 66 సివిల్ సర్జన్ జనరల్ లైవ్ పోస్టులు ( 33 - DMHO : 33 - అడిషనల్ DMHO) మంజూరు చేయాలని మంత్రికి వివరించారు. ప్రజారోగ్య వైద్యులకు ప్రమోషన్స్ ను ఇవ్వాలని లేక మంత్రిని కలసి విజ్ఞప్తి చేశారు. క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం పోస్టుల సంఖ్యను పెంచాలన్నారు. క్యాడర్ స్ట్రెంత్ ద్వారా సివిల్ సర్జన్ ప్రమోషన్స్ వర్టికల్ సీనియార్టీ ప్రకారం (జనరల్ లైన్) ఇవ్వాలని కోరారు. డెంటల్ డాక్టర్స్ ను ప్రజారోగ్య విభాగంలో కొనసాగించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ను సెకండరీ గ్రేడ్ సర్వీసెస్ గా మార్చాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ గారిని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతినిధులు కోరారు. తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులు చేసిన పలు విజ్ఞప్తులపై రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ డాక్టర్ల సమస్యల పరిష్కారం పై నివేదిక సమర్పించాలని మంత్రి ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా ను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రజా ఆరోగ్య ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా, డైరెక్టర్ హెల్త్ డాక్టర్ రవీందర్, టీవీవిపి కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ వాణి లతో పాటు తెలంగాణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరహరి, సెక్రటరీ జనరల్ డాక్టర్ లాలు ప్రసాద్ రాథోడ్ , కోశాధికారి డాక్టర్ రవూఫ్, డాక్టర్ దీనదయాళ్, డాక్టర్ కృష్ణా రావు, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎప్రిల్ 27 బిఆర్ఎస్ భారీ బహిరంగ సభ

- ప్రజా ఉత్సవంగా బిఆర్ఎస్ రజతోత్సవం
- ఏడాది పొడవునా కార్యక్రమాల నిర్వహణ: కెటిఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి19( వెలుతురు ):**
భారాస రజతోత్సవం.. ప్రజా ఉత్సవంగా జరపాలని నిర్ణయించినట్టు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఏడాది పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను తిప్పికొడతామని అన్నారు. తెలంగాణ భవన్‌లో అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సమావేశం వివరాలు వెల్లడించారు. 'ప్రజా ఉద్యమాలు, విప్లవ పోరాటాలకు పురిటిగడ్డ తెలంగాణ. తెలంగాణ పోరాటంలో ప్రాణత్యాగాల గురించి సమావేశంలో గుర్తు చేసుకున్నాం. రాబోయే కాలంలో పార్టీ కార్యక్రమాలపై కేసీఆర్ దిశానిర్దేశంచేశారు. అధికారమే పరమావధిగా పనిచేసే ఆలోచన లేదు. తెలంగాణ అస్తిత్వం, ప్రజల ప్రయోజనాలే ముఖ్యం. భారాస



రజతోత్సవాలు ఏడాది పాటు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించాం. ఉత్సవాల నిర్వహణకు సీనియర్ నేతల ఆధ్వర్యంలో త్వరలో కమిటీలను ఏర్పాటు చేయబోతున్నామని కేటీఆర్ తెలిపారు. ఇదిలావుంటే ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు.

తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశమైంది. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, సిల్వర్ జూబ్లీ వేడుకలు, పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు. పార్టీ సిల్వర్‌జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏడాది పొడవునా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. అలాగే, పార్టీ కమిటీలు వేయాలని నిర్ణయించిన కేసీఆర్.. కమిటీలకు ఇన్‌చార్జ్‌గా హరీశ్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏప్రిల్ పదో తేదీ నుంచి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని.. ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. అనుబంధ సంఘాల పటిష్టత కోసం సీనియర్ నేతలతో సబ్ కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. అదే నెల 10న పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందని చెప్పారు.

## భర్తకు సేవ చేయాల్సి వస్తుందని...

- అల్లుడితో కలిసి హత్య చేసిన భార్య
- సహజ మరణంగా చిత్రీకరణ.. మృతదేహంపై గుర్తులతో అనుమానం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**హైదరాబాద్,ఫిబ్రవరి19( వెలుతురు ):**
కొందరు చిన్నచిన్న కారణాలు తమకు ఇబ్బందులు కలుగుతాయనే భావనతో హత్యలకు పాల్పడి కటకటాలపాలవుతున్నారు... భర్త కష్ట కాలంలో ఉన్నప్పుడు అతనికి తోడుగా ఉండాల్సిన భార్య అతనికి సేవ చేయాల్సి వస్తుంది అని.. అల్లునితో కలసి హత్య చేసింది. వివరాల్లోకి వెళ్తే.. పైగా దీనిని సహజ మరణంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించింది. కానీ అతని మెడపై కమిలిపోయిన గాయాలు ఉండటంతో.. మృతుడి సోదరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది. కాగా ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా పాపన్నపేట (మం) బాచారం గ్రామానికి చెందిన కర్రెల ఆశయ్య (45), శివ్వమ్మలకు కూతురు లావణ్య, కొడుకు శివకుమార్ ఉన్నారు. కాగా వీరికి ఉన్న ఎకరన్నర అసైన్డ్ భూమిలో పంటలు పండకపోవడంతో, హైదరాబాద్ నగరానికి కూలీలుగా వలస వెళ్లారు.

కాగా రోడ్డు ప్రమాదంలో కొడుకు చనిపోవడంతో తిరిగి మళ్లీ వారి స్వగ్రామానికి వచ్చారు. కూతురు లావణ్యను జూకల్‌కు చెందిన రమేశ్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేసి ఇల్లరికం తెచ్చారు. కాగా ఆశయ్య గ్రామంలోనే పశువులు కాస్తు ఉండేవాడు.. కాగా ఇటీవల వారికి ఉన్న పోలంలో బోరు వేసి, ఆ భూమిని వ్యవసాయనికి ఉపయోగంగా మార్చారు.. అయితే శని వారం పొలం పనులకు వెళ్లిన ఆశయ్య.. పొలం గట్టు పై నుంచి జారిపడగా, అతనికి తుంటి ఎముక విరిగింది..దీనితో ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆశయ్యకు శస్త్ర చికిత్సకు లక్షల్లో ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. ఇంటికెళ్లిన తర్వాత వైద్య ఖర్చులు ఎలా భరించాలి అనుకున్నారో, అవిటితనంతో కుటుంబానికి భారమవుతాడని భావించారో, లేక రైతు బీమా కోసం ఆశ పడ్డారో తెలియదు కానీ అల్లుడు రమేష్‌తో కలిసి, శివ్వమ్మ నిద్రలో ఉన్న భర్త ఆశయ్య మెడకు తువ్వాలతో ఉరేసి హత్య చేసింది. పొద్దున లేవగానే ఆశయ్యది సహజ మరణంగా చిత్రీకరించారు. అయితే సోమవారం సాయంత్రం అంతిమయాత్ర జరుగుతుండగా ఆశయ్య మృతదేహాన్ని దింపుడు కల్లం వద్ద ఆపారు. ఆ సమయంలో మెడపై ఉన్న గుర్తులు చూసి మృతుడి సోదరికి అనుమానం వచ్చింది. దీంతో పోలీసులకు సమాచార మిచ్చారు. అక్కడకు చేరుకున్న పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ శవాన్ని స్వాధీనం చేసుకొని మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి సోదరి గంగమణి ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## సంపాదకీయం..


# సమర్థ నాయకత్వమే కాంగ్రెస్ సమస్య !

గుర్రం ఎంత వడిగలదైనా..రౌతు సరిగా లేకపోతే అది కుంటుతూ నడుస్తుందని సామెత. ఇప్పుడు కాంగ్రెస్ పరిస్థితి అదే. కాంగ్రెస్ పార్టీకి సమర్థ నాయకత్వమే ఇప్పుడు లోపం. దానిని అందిపుచ్చుకునే ప్రయత్నం చేయడంలో రాహుల్ పెద్దగా పని చేయడం లేదు. ఆయన ఛరిష్మా పనిచేయడం లేదు. గత పార్లమెంట్‌లో ప్రతిపక్షహోదా కూడా దక్కని పార్టీకి ప్రజలు ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష మోదా కల్పించారు. లోక్‌సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రతిపక్షనేతగా ఉన్నారు. అయితే ఆయనక ఈ దేశంపైనా, సమస్యలపైనా పెద్దగా అవగాహన లేకపోవడం ప్రజలు చేసుకున్న దురదృష్టంగా చెప్పుకోవాలి. సమర్థత లేకపోవడం వల్లనే లోక్‌సభలో ప్రజల సమస్యలపై గట్టిగా నిలదీయలేక చతికిల పడుతున్నారు. విపక్షనేత ఎంత సమర్థుడ యితే అంతగా అధికార పక్షం ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేస్తుంది. కాంగ్రెస్‌లో ఆ లక్షణాలు కనిపించడం లేదు. అలాంటి లక్ష్యం కూడా కానరావడం లేదు. కేవలం సొంత ఎజెండాతో పోవడం వల్లనే మోడీ మరింత బలోపేతం అవుతున్నాడు. కూటమిగా ఏర్పడ్డ ఇండియా కూటమి ఓ రకంగా చెప్పాలంటే విచ్ఛిన్నం అయ్యిందనే చెప్పాలి. ఆప్ అంటే కాంగ్రెస్‌కు పడదు. కాంగ్రెస్ అంటే మమతా బెనర్జీకి పడదు. నాయకుడు అన్నవాడు విపక్షంలో ఉంటే విపక్ష పార్టీలను కలుపుకుని పోవాలి. కానీ ర ఆహుల్‌లో అలాంటి నాయకత్వ లక్షనాలు మచ్చుకైనా కానరావడం లేదు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు అధికారం వెలగబెట్టడం, అప్పులు చేయడం, రాష్ట్రాలను దివాళా తీయించడం అలవాటుగా చేసుకున్నాయి. కెసిఆర్, జగన్ పాలనతో ఉభయ తెలుగు రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీసాయి. క్రమక్రమంగా ఆయా ప్రాంతీయ పార్టీలను, వాటి నాయకులు రాష్ట్రాలను తమ సొంత ఆస్తులుగా,జాగీర్లుగా మార్చి ఏలుతున్నారు. అయితే వాటిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. దానికి స్పష్టమైన సంకేతంగా మన ఉమ్మడి ఎపి అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ రెండు రాష్ట్రాల్లో కుటుంబ పెత్తనం, నేతల అహంకారం పెరిగిపోవడంతో ప్రజలు వారిని అధికారం నుంచి దూరం పెట్టారు. కర్నాటకలో ఓ వెలుగు వెలిగిన దేవెగౌడ, కుమారస్వామిల జేడీఎస్ ఇప్పుడు బిజెపికి తోకపార్టీగా మిగిలిపోయింది. ఇక మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌ను కూడా ప్రజలు ఊడ్చిపడేశారు. ఈ పరిస్థితులు చూస్తుంటే భవిష్యత్తులో పశ్చిమబెంగాల్లో మమత సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్, బిహార్‌లో నితీష్ సారథ్యంలోని జేడీయూలకు ఇదే గతిపట్టినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. **2014**కు ముందు దేశంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ స్థానాన్ని ఒక దశాబ్దం నుంచి ఆయా ప్రాంతీయ పార్టీలు ఆక్రమించు కున్నాయి. యూపిఎ కూటమిలోని పార్టీల అవినీతిని భూతద్దంలో చూపెట్టి రాజకీయాల్లోకి గోబెల్స్ ప్రచారంతో వచ్చిన అర్వింద్ కేజీవ్రాల్ సైతం నేడు అదే అవినీతి కేసులతో ప్రజల చేతిలో దెబ్బతిన్నాడు. ఇప్పుడు అవినీతి వ్యతిరేకత నినాదాన్ని తుడిచిపెట్టేశాడు. దేశానికి దిశా నిర్దేశం చేయగల సమర్థుడని నమ్మిన ప్రజలను కేజ్రీవాల్ మోసం చేశాడు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అనే నినాదాన్ని నిజం చేయాలనే మోడీ కలలు ఏమాత్రం నెరవేరడం లేదు. ఎందుకంటే ప్రజలు మోడీ విధానాల పైనా గుర్రుగా ఉన్నారు. నిత్యావసర ధరల పెరుగుదల,నిరుద్యోగం, జిఎస్టీ వంటి సమస్యలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మరోమారు కాంగ్రెస్‌కు ఊపిరి పోశారు. మోడీ సరిగా వ్యవహరించివుంటే కాంగ్రెస్‌కు ఈ అవకాశం కూడా వచ్చివుండేది కాదు. ఉత్తరాది హిందీ రాష్ట్రాల్లో బీజేపీకి కొంత అనుకూలించి అధికారంలోకి రాగలిగి నప్పటికీ బిజెపిలో భయాందోళనలను కలిగిస్తోంది. ఎందుకంటే దాదాపు పదేళ్ల తర్వాత పార్లమెంట్లో ప్రతిపక్ష హోదాను కాంగ్రెస్ దక్కించుకుంది. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ను బలీయ శక్తిగా నిలిపి జాతీయ రాజకీయాల్లో తన పూర్వవైభవానికి తీసుకొని రాకున్నా బిజెపికి డేంజర్ బెల్స్ కనిపించేలా చేశాయి. అయితే ఈ పరిణామాలతో బిజెపి మేల్కోవడం లేదు. అలాగే కాంగ్రెస్ కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అవినీతి వ్యతిరేక ప్రచారంతో దూసుకువచ్చిన కేజ్రీవాల్ సైతం కొట్టుకు పోవడంతో భారత రాజకీయాల్లో ఇప్పుడు పెద్ద అగాథం ఏర్పడింది. దేశంలో కాంగ్రెస్, బీజేపీలను ఎదుర్కొనే సత్తా ప్రాంతీయ పార్టీలకు లేదు. ఉమ్మడిగా పోరాడలన్న ధైర్యం కాంగ్రెస్‌లో లేదు. సామర్థ్యం ఉన్న నాయకుడు గా రాహుల్ గాంధీ రాణించడం లేదు. పెద్ద రాష్ట్రమైన యూపీలో బీఎస్పీ పూర్తిగా చతికిలపడిపోయింది, దీంతో అక్కడి దళిత, మైనార్టీలంతా కాంగ్రెస్,సమాజ్‌వాది లను అక్కున చేర్చుకున్నారు. అయితే యోగి ఆదిత్యనాథ్ పాలన బాగున్నా జాతీయస్థాయి సమస్యలు ఆయనకు కూడా మింగుడు పడడం లేదు. విపక్ష నేతగా రాహుల్ గట్టిగా నిలబడాలంటే ఆయన చుట్టూ ఉన్న కోటరీ మారాలి. మంచి విపక్షనేతగా ఎదగాలి. సమసయలపై అధ్యయనం చేయాలి. కేవలం మోడీని తిడుతూ కూర్చోకుండా ఆయా సమస్యలను ముందుకేసుకుని పోరాడాలి. ప్రజల్లో అప్పుడే రాహుల్ పట్ల నమ్మకం ఏర్పడగలదు. ప్రతిపక్ష నేత పాత్రను పోషిస్తున్న రాహుల్ గాంధీకి ఆదరణ పెరగాలంటే పోరాటాలు చేయాలి. ఎక్కడ సమస్యలు ఉన్నా పరుగెత్తాలి. సమస్యల మూలాలను పసిగట్టాలి. ప్రజలకు అండగా పోరాడాలి. పెరిగిపోతున్న అసమానత లను, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వం దాసోహం అవుతున్న తీరును మరింత సమర్థవంతంగా ప్రజలకు తెలియజేస్తూ పోరాట పంథాను మార్చుకోగలగాలి. రాహుల్ ఈ సమర్థ పోరాటమే కాంగ్రెస్ పార్టీ పునాదుల్ని మరింత సుస్థిరం చేస్తుంది. కర్నాటక, తెలంగాణల్లో అధికారం దక్కినా కాంగ్రెస్ పాలనా తీరులో మాత్రం మార్పు రాలేదు. రాబోయే రోజుల్లో ఉత్తరాదిలోనూ ప్రాంతీయ పార్టీల స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవ డానికి అన్ని అవకాశాలు అధికంగా ఉన్నాయి. కావాల్సిందల్లా కార్యాచరణ. ధృఢసంకల్పం మాత్రమే.ఇది తక్షణం బీజేపీకి నష్టం కలిగించకున్నా.. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తన సామర్థ్యాన్ని, బలాన్ని పెంచుకో వడానికి ఉపయోగపడుతుంది. దీన్ని అందిపుచ్చుకునే సమర్థ నాయకత్వం రాహుల్ గాంధీకి ఉందా లేదా అన్నది ఆయన చేసే పోరాటంతో మాత్రమే తెలుస్తుంది.

# యమునా నదికి మహర్దశ పట్టనుంది

- **కాలుష్యం నుంచి బయటపడేసే ప్రయత్నం**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19( వెలుతురు ):**





నదులను దేవతలుగా కొలిచే మన దేశంలో జీవనదులు మురికి కూపాలుగా మారుతున్నాయి. ఇలాంటి సెంటిమెంట్లు ఏవీ లేని యూరప్, అమెరికా వంటి పశ్చిమ దేశాల్లో నదులను అత్యంత శుభ్రంగా కాపాడుకుంటున్నారు. ఆ దేశాల్లో అనుసరిస్తున్న విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మన దేశంలోనూ అందిపుచ్చుకుని నదులను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. నదీమతల్లులకు ప్రతిరోజూ హారతి ఇస్తున్న దేశంలో.. నదీ జన్మస్థానం నుంచి సముద్రంలో కలిసే వరకు అడుగడుగునా దేవతగానే భావించాలి. అప్పుడే నదిని కలుషితం చేయకూడదన్న భావన ప్రతి ఒక్కరిలోనూ కలుగుతుంది. ఒకసారి నదిని శుభ్రంగా కాపాడుకోగల్గితే.. ఆ తర్వాత సుందరీకరణ పనులు కూడా చేపట్టేందుకు ఆస్కారం ఉంటుంది. యమునా నదిలో కాలుష్యం స్థాయిలు నానాటికీ పెరిగిపోయింది. చట్ పూజ, మౌని అమావాస్య వంటి పర్వదినాల్లో నదీ స్నానాలు చేసే ఉత్తరాదివాసులకు మురికి కాలువను తలపించేలా మారిన యమునా నది ఒక శాపంగా మారింది. దీన్ని దృష్టిలో పెట్టుకున్న కమలదళం, ఎన్నికల్లో ఈ అంశాన్ని విస్తృతంగా ప్రస్తావించి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే యమునా నది శుద్ధి పనులు చేపడతామని ప్రకటించింది. ఈ నెల 16 నుంచే యమునా నది శుద్ధి పనులను ప్రారంభించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రచారాంశంగా మారిన యమునా నది శుద్ధి పనులు ప్రభుత్వం ఏర్పాటు కంటే ముందు నుంచే ప్రారంభమయ్యాయి. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ యమునా నది శుద్ధి చేస్తామంటూ హామీ ఇచ్చింది. 2020లో ఆమ్ ఆద్మీ పార్టీఈ హామీ ఇచ్చినప్పటికీ.. ఐదేళ్లలో అమలు చేయలేకపోయింది. ఈ నెల 20న కొత్త ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. ఈలోగా ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కీలక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నారు. యమునా నది ఉత్తరాఖండ్‌లో హిమాలయాలను వీడిన తర్వాత హర్యానా, యూపీ సరిహద్దుల మీదుగా ప్రవహించి ఢిల్లీ నగరాన్ని చేరుకుంటుంది. ఇక్కడి వరకు సాగించే ప్రయాణంలో నది పెద్దగా ఎక్కడా కలుషితం కావడం లేదు. కానీ ఎప్పుడైతే ఢిల్లీలోకి ప్రవేశిస్తుందో.. అక్కణ్ణుంచే నదికి కష్టాలన్నీ మొదలవుతున్నాయి. 3 కోట్లకు పైగా జనాభా నివసిస్తున్న ఢిల్లీ-నేషనల్ క్యాపిటల్ రీజియన్ నుంచి అనునిత్యం మురుగు, పారిశ్రామిక వ్యర్థాలు వచ్చి నదిలో కలుస్తున్నాయి. ఢిల్లీని దాటిన తర్వాత మథుర, ఆగ్రా నగరాల నుంచి కూడా పెద్ద మొత్తంలో మురుగు, పారిశ్రామిక వ్యర్థాలు వచ్చి చేరుతున్నాయి. ఢిల్లీలో 57 కి.మీ మేర ఈ నది ప్రవహిస్తోంది. ప్రభుత్వం ఢిల్లీలో ప్రవహించినంత మేర శుభ్రం చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం 4 అంచెల ప్రణాళికతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. వాటిలో ఇప్పటికే కలగలిసిపోయిన కాలుష్యం చెత్తను తొలగించడం ఒకెత్తయితే, ఇకపై నదిలో కలుషిత జలాలు, మురుగు చేరకుండా నిరోధించడం మరో ఎత్తు. ఇప్పటికే టన్నుల కొద్దీ చెత్త యమునా నదిలో ఉంది. దాన్ని శుభ్రం చేయడం కోసం ఫిబ్రవరి 16న యంత్రాలతో క్లీనింగ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. ట్రాష్ స్కిమ్మర్లు, వీడ్ హార్వెస్టర్లు, డ్రెడ్జి యుటిలిటీ యూనిట్లతో నదిని శుభ్రం చేయడం ప్రారంభించారు. ఈ యంత్రాలు నదిలో అడ్డదిడ్డంగా పెరిగిన కలుపు మొక్కలను తొలగించడంతో పాటు నదిలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తాయి. అలాగే మురుగునీటితో పేరుకుపోయిన మేటలను కూడా డ్రెడ్జింగ్ యంత్రాలు తొలగిస్తాయి. సాధారణంగా నగరాల్లో మురుగు నీరు నేరుగా నదిలో కలపకుండా శుద్ధి చేసిన తర్వాతనే విడుదల చేయాలి. నగరంలోని వివిధ కాలనీల నుంచి వచ్చిన ఆ మురుగునీటిని శుద్ధి చేయడం కోసం 'సీవరేజి ట్రీట్మెంట్ ఎ÷-లాంట్లు' (÷ుఖ)లు అవసరమవుతాయి. కానీ ఢిల్లీలో ఇప్పటికే ఉన్న ఎస్టీపీల సామర్థ్యం సరిపోవడం లేదు. పైపెచ్చు అవి సరిగా పనిచేయడం లేదు. దీంతో ఉన్నవాటిని పూర్తి సామర్థ్యంతో పనిచేయించడంతో పాటు కొత్తగా మరో 6 ఎస్టీపీలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు గ్రహించారు. యుద్ధ ప్రాతిపదికన కొత్త ఎ÷-లాంట్లను ఏర్పాటు చేసే చర్యలకు శ్రీకారం చుట్టినట్టు అదనపు ప్రధాన కార్యదర్శి నవీన్ చౌదరి వెల్లడించారు.

# కాశ్మీర్‌పై మరోమారు పాక్ అక్కసు

## ధీటుగా తిప్పికొట్టిన భారత్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19( వెలుతురు ):**




అంతర్జాతీయ వేదికలపై ప్రతిసారీ భారత్‌పై తమ అక్కసు వెళ్లగక్కడం పాకిస్థాన్‌కు ఓ దురలవాటుగా మారింది. దాయాది దేశం తోకముడిచేలా చెంపచెళ్లుమనిపించే సమాధానం మనం ఇస్తున్నా దానికి బుద్ధి మారడం లేదు. తాజాగా మరోసారి పాక్ చేసిన ఆరోపణలను భారత్ ఖండించింది. ఆ దేశం ఎగదోస్తున్న ఉగ్రవాదానికి తాము బాధితులమని వెల్లడించింది. జైషే మహమ్మద్ వంటి సంస్థలను ప్రోత్సహించే పాక్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పడం అత్యంత హాస్యాస్పదమని ఆగ్రహం వ్యక్తంచేసింది. చైనా అధ్యక్షతన జరిగిన భద్రతా మండలి సమావేశంలో జమ్మూకశ్మీర్‌ను ఉద్దేశించి పాక్ విదేశాంగ మంత్రి మహమ్మద్ ఇషక్ దార్ వ్యాఖ్యలు చేశారు. ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీస్ వాటికి దీటుగా బదులిచ్చారు. 'ఐరాస ఉగ్రవాద సంస్థల జాబితాలో ఉన్న 20 సంస్థలను పాక్ పెంచి పోషిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. అలాంటి దేశం ఉగ్రవాద వ్యతిరేక పోరులో ముందువరుసలో ఉందని చెప్పుకోవడం హాస్యాస్పదం. ఈ దేశ ఉగ్ర కార్యకలాపాలకు మేం బాధితులం. అమాయక పౌరులపై జరిగే ఉగ్రవాద చర్యలకు ఎలాంటి సమర్థన ఉండదు. ఉగ్రవాదుల్లో మంచి, చెడు అని తేడా ఉండదు. ఇక ఇలాంటి మాటలతో మండలి సమయాన్ని వృథా చేయొద్దు' అని పాక్ మంత్రికి హితవు పలికారు. జమ్మూకశ్మీర్ ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగమేనని తేల్చిచెప్పారు. కొన్నినెలల క్రితం జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన ఎన్నికలు, కొత్త ప్రభుత్వం ఏర్పడటం గురించి ప్రస్తావించారు. 'కశ్మీర్ ప్రజల ఎంపిక చాలా స్పష్టంగా ఉంది. పాకిస్థాన్ మాదిరిగా కాకుండా అక్కడ ప్రజాస్వామ్యం బలంగా ఉంది' అని సోదాహరణంగా పాక్‌కు మొట్టికాయలు వేశారు. కశ్మీర్ అంశానికి సంబంధించి పాకిస్థాన్ తన మొండి వాదనను వినిపిస్తూనే ఉంది. కశ్మీరీలు తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించుకునేందుకు వీలుగా ఐరాస భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలుచేయాలని కోరింది. కశ్మీర్‌లో ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతించాలని కోరుతూ చేసిన ఓ తీర్మానాన్ని పాక్ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది. అయితే, కశ్మీర్‌కు మద్దతుగా పాకిస్థాన్ తీర్మానం చేయడం ఇదే మొదటిసారి కాదు. ఈ తీర్మానం సందర్భంగా కశ్మీర్ వ్యవహారాల మంత్రి ఇంజనీర్ అమీర్ ముకమ్ మాట్లాడుతూ.. కశ్మీరీ ప్రజల హక్కుల కోసం పాకిస్థాన్ నైతిక, రాజకీయ, దౌత్యపరమైన మద్దతు ఇస్తుందన్నారు. మానవ హక్కుల పరిస్థితులను మెరుగుపరచాలని, నిర్బంధించిన నేతలను విడుదల చేయడంతో పాటు అణచివేత ధోరణిని విడనాడాలని భారత్‌ను కోరుతున్నట్లు తీర్మానంలో పేర్కొన్నారు.

# శ్రీశైలంలో శివరాత్రి శోభ

- **యాగశాల ప్రవేశంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం**
- **భారీగా ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు**

**శ్రీశైలం,ఫిబ్రవరి19( వెలుతురు ):**



ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు, అర్చకులు, వేద పండితులు యాగశాల ప్రవేశం చేసి ఈ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భారీగా భక్తులు తరలిరానున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. భక్తులకు అదనపు క్యూలైన్ల నిర్మాణం, తాత్కాలిక వసతి, పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఆలయ పరిధిలో స్వాగత తోరణాలను ఏర్పాటు చేయడంతో కొత్త కళను సంతరించుకుంది. బుధవారం రాత్రి 7 గంటలకు బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ ఆలయ ప్రధాన ధ్వజస్తంభంపై ధ్వజపటాన్ని ఆవిష్కరించనున్నారు. ఉత్సవాలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు.. అంటే మొత్తం 11 రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ వేడుకల కోసం ఆలయ యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. శ్రీశైలం ఆలయం రంగురంగుల విద్యుత్ దీపాలతో పెయింటింగ్‌లతో సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సైతం లక్షలాదిగా పాదయాత్ర చేస్తూ నల్లమల కొండలు దాటుకుని శ్రీశైలం తరలివస్తారు. శ్రీశైలం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీరు, వసతి, వైద్యం, శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు.. మినరల్ వాటర్ ఎ÷-లాంట్లు, ప్రసాదం తదితర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేశారు.ముఖ్యంగా శ్రీస్వామివారి దర్శనానికి భక్తులు ఐదురోజుల ముందు నుంచే పాదయాత్రతో శ్రీశైలం తరలివస్తారు. వారికోసం శ్రీశైలానికి 10 కిలోమీటర్లు దూరంలోని కైలాశద్వారం, భీమునికొలను, హటకేశ్వరం మెట్ల మార్గంలో వచ్చే భక్తులు సేద తీరేందుకు భారీ షెడ్లు నిర్మించారు. తాగేందుకు మంచినీటి ట్యాంకర్లను సిద్ధం చేశారు. పాదయాత్రతో వచ్చే భక్తుల కోసం మట్టి రోడ్లను మరమ్మత్తులు చేసి రోడ్డుపొడువున గ్రావల్ పోసి ట్రాక్టర్లతో చదును చేయించారు. పలుసార్లు భక్తులు పాదయాత్రగా నడిచి వచ్చే బైర్లుటి, నాగులుటి వెంకటాపురం కైలాసద్వారం, భీముని కొలనను ఈవో శ్రీనివాసరావు అధికారులతో స్వయంగా వెళ్లి పర్యవేక్షించారు. శ్రీశైలం వచ్చిన భక్తులకు శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు.. అలాగే చంటి బిడ్డ తల్లులకు, వయవృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. అలానే క్యూ లైన్ లో దర్శనానికి వెళ్లే భక్తులకు దేవస్థానం ఈ సంవత్సరం 300 ప వాటర్ బాటిల్ ని కూడా అందజేయనుంది. వాటితో పాటు అల్పాహారం పాలు బిస్కెట్లు అందించనున్నారు. దీంతోపాటు ఈ సంవత్సరం భక్తులకు 24 తేదీ నుంచి 27వ తేదీ వరకు ఉచితంగా లడ్డును ఇవ్వనున్నట్లు యువ శ్రీనివాసరావు తెలిపారు ఉత్సవాలలో రోజుకు కోటి 35 లక్షల లీటర్ల నీటిని భక్తులు కు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. టూరిస్ట్ బస్టాండు, శివదీక్ష శిబిరాలు, ఆలయ ముందు భాగంలో భక్తులు విశ్రాంతి కోసం భారీ షేడ్లు, షామియానలు ఏర్పాటు చేసారు. పలు చోట్ల వైద్య శిబిరాలు, ఆలయ పరిసరాలలో అంబులెన్స్ లు కూడా అందుబాటులో ఉంచుతామని ఆలయ ఈవో శ్రీనివాసరావు అన్నారు. ఇందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం చేపట్టవలసిన పనులపై ఇప్పటికే రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి అనగాని సత్యప్రసాద్ అనిత బీసీ జనార్దన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బృందం పర్యటించి దేవస్థానం జిల్లా అధికారులకు సలహాలు సూచనలు చేశారు. అలానే జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ ఆది రాజ్ సింగ్ రాణా, ఆలయ ఈవో శ్రీనివాసరావు సంయుక్తంగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు. శ్రీశైలంలో నేటినుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండడంతో ఈ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సుమారు 8 లక్షల పైన 11 రోజులపాటు భక్తులు వస్తారని ఈవో శ్రీనివాసరావు అంచనా వేశారు. అందులో భాగంగా ఆర్జిత సేవలు నిలుపుదల చేసి భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనానికి అనుమతిస్తున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. జ్యోతిర్ముడి కలిగిన శివస్వాములకు మాత్రమే రేపటి నుండి మార్చి 23 వరకు ఉచిత స్పర్శదర్శనం కల్పిస్తున్నామని అలానే మలధారణ కలిగిన శివస్వాములకు చంద్రావతీ కల్యాణ మండపం ద్వారా ప్రత్యేక దర్శన క్యూలైన్ ఏర్పాటు చేశామననారు. ముఖ్యంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా క్షేత్ర పరిధిలో పలు చోట్ల 39 ఎకరాలలో వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేశారు. శివరాత్రికి విచ్చేసే భక్తులకు 35 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచడంతోపాటు పలుచోట్ల లడ్డు కౌంటర్లను ఏర్పాటు చేశారు.. పాతాళగంగలో గంగ మెట్ల వద్ద అలానే రాజుల సత్రం వద్ద భక్తుల స్నానానికి షవర్లను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. పార్కింగ్ ప్రదేశాల నుంచి ఆలయానికి వసతి గృహాలకు భక్తులు వెళ్ళడానికి ఇబ్బందులు లేకుండా 10 ఉచిత బస్సులను ఏర్పాటు చేశారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టం చేశామని భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకున్నామని ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ జీవితం స్ఫూర్తిదాయకం..

- యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్...



**కూకట్ పల్లి ఫిబ్రవరి 19 వెలుతురు:**
మరాఠా చక్రవర్తి ధర్మ స్థాపన కోసం సామ్రాజ్యం స్థాపించిన యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ కొనియాడారు. బుధవారం చత్రపతి మహారాజ్ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో నిర్వహించిన జయంతి వేడుకలకు రామకృష్ణ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శివాజీ మహారాజ్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ మరాఠాల స్వరాజ్యం కోసం పోరాడి ప్రాణాలు సైతం అర్పించిన గొప్ప యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. ఎంతో మందికి స్ఫూర్తిదాయకమైన వ్యక్తి అని అన్నారు. మంచితనం ధర్మస్థాపనకై అతను చేసిన పోరాటం అందరికి ఆదర్శం అని తెలిపారు. కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, మజర్, రాజుగౌడ్, సాయి, రాజు, సందీప్, ఖాజా, వెంకట్ రెడ్డి, మహేష్, నాగేష్, రాంబాబు, లడ్డు, గణేష్, నరేంద్రప్రభాస్, శ్రావణ్, నాని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు..



**కూకట్ పల్లి ఫిబ్రవరి 19 వెలుతురు :**
మరాఠా యోధుడు చత్రపతి శివాజీ జయంతి వేడుకలను శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం దీనబందు కాలనీ చౌరస్తాలో ఘనంగా జరుపుకున్నారు. బీజేపీ సీనియర్ నాయకులు దుర్గాప్రసాద్, నరేందర్ రెడ్డి, రేపన్ రాజు, ఎత్తరి రమేష్, రాజు ముదిరాజ్, బాలు, నర్సింగరావు, దేవుని గారి లక్ష్మణ్, అభిషేక్, నరసింహచారి, మురళి, భాస్కర్ రెడ్డి తదితరులతో కలసి కాలనీ అధ్యక్షులు ఎం.మహేందర్ నాయక్ శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సనాతన ధర్మ పరిరక్షణకు, హిందూ సామ్రాజ్య విస్తరణకు ఛత్రపతి శివాజీ ఎనలేని పోరాటం చేశారన్నారు. చత్రపతి శివాజీ ధైర్య సాహసాలు, తెగువతో వీరోచిత పోరాటం చేసి మొగల్ సామ్రాజ్యాన్ని గజగజ వణికించారని పేర్కొన్నారు. హిందూ ధర్మాన్ని పరిరక్షించేందుకు శివాజీ చేసిన పోరాటం చిరస్మరణీయమని వారు కొనియాడారు. ప్రతిఒక్కరూ శివాజీ ఆశయ సాధనకు పాటుపడాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, చత్రపతి శివాజీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు..

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, కేక్ కటింగ్ లు, నోట్ బుక్స్ పంపిణీ...

**కూకట్ పల్లి ఫిబ్రవరి 19 వెలుతురు:**
శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ కట్ట మైసమ్మ దేవాలయం లో కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు జన్మదిన సందర్భంగా సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక నాయకులతో కలిసి కార్పోరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వెంకటేశ్వర్ నగర్ 33 బ్లాక్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకి నోట్ బుక్స్ పంపిణీ చేశారు.






# చత్రపతి శివాజీ అందరి వాడు.. ఆదర్శ పరిపాలకుడు..

- బిజెపి నేతలు ఛత్రపతి శివాజీని తమ నేత అనుకోవడం పొరపాటు..
- యుద్ధ రంగంలో నిస్వార్థ పోరాట యోధుడు..
- యుద్ధంలో ఓడిన శత్రు సైన్యాలకు సహకరించే నేత..
- కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి ఫిబ్రవరి 19 వెలుతురు:**
చత్రపతి శివాజీ అందరి నాయకుడని బిజెపి నేతలు మాత్రం శివాజీ తమ నేత అని ప్రచారం చేసుకోవడం వారి స్వార్థానికి నిలువెత్తు సాక్ష్యం అని చత్రపతి శివాజీ ప్రజలకు ఎనలేని సేవలందించి ఆదర్శ పరిపాలకుడిగా సత్ప్రవర్తనతో పరిపాలన అందించారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీలోని రమ్య గ్రౌండ్ నుండి 1వ రోడ్ లో జరిగిన ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమానులు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడం, తాను చేస్తున్న పనిపట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయన అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచాయి అన్నారు. భారతదేశాన్ని ఎందరో రాజులో ఏలినప్పటికీ ఈ లక్షణాలే శివాజీని గొప్పరాజుగా చేసాయని అన్నారు. సుధీర్యుద్ధ కాలంలో లెక్కలేనన్ని యుద్ధాలు చేసినా ఎన్నడూ పవిత్రస్థలాలను ధ్వంసం చేయలేద న్నారు. సుదీర్ఘ కాలం యుద్ధంలో ఓడిపోయి న శత్రువుల రాజ్యంలో ఉన్న యుద్ధం చేయలేనివారికి, స్త్రీలకు, పసివారికి సహాయం చేసిన గొప్ప నాయకుడు అన్నారు. లౌకిక పాలకుడు శివాజీ అన్ని మతాలకు అనుకూలంగా ఉండి అన్ని మతాల ప్రజలను బాగా చూసుకునేవారు అని అన్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా అనేక తిరుగుబాట్లు చేసినప్పటికీ ఆయన పాలనలో ముస్లింలు తగిన విదంగా గౌరవించబడ్డారు. అనేక మసీద్ లు నిర్మించిన హిందూ పాలకుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల మైకల్, రాజేష్ గౌడ్, లక్ష్మి, అశోక్ ముదిరాజ్, కిట్టు, రాజు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, బాబురావు, రామ కృష్ణారెడ్డి, సుభాష్, శివాజీ స్టాచ్ సభ్యులు రాజ్ కుమార్ జాదవ్, సురేష్ జాదవ్, భారీ సంఖ్యలో యువకులు, అభిమానులు, ఎన్ సి సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డిని ఆశీర్వదించండి...

- కోఆర్డినేటర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

**కూకట్ పల్లి ఫిబ్రవరి 19 వెలుతురు:**
ఈ నెల 27 న జరగనున్న మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ అధినేత డా. వూట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటును వేసి భారీ మెజారిటీతో నరేందర్ రెడ్డిని గెలిపించాలని పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా లోని స్థానిక సత్య కన్వెన్షన్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లతో ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిధులుగా ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర బీసీ, ఎస్సి, ఎస్టి, మైనార్టీ శాఖ ప్రభుత్వ ప్రధాన సహదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కారు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మి కాంతారావు, ఎమ్మెల్సీ అభ్యర్థి



అల్ఫోర్స్ అధినేత డా. వి. నరేందర్ రెడ్డి, కోఆర్డినేటర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 50 వేలకు పైగా ఉద్యోగాలను యువతకు ఇప్పించిందని, అన్ని వర్గాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ లోనే సముచిత న్యాయం జరుగుతుందని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుటుందని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రాష్టం ఎంతో అభివృద్ధి చెందబోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టభద్రులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామన్నపేట పట్టణంలో శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 19**
పట్టణ కేంద్రంలో మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూ హృదయ సామ్రాట్ అత్యంత పరాక్రమవంతుడు ధైర్యం మరియు వీరత్వానికి ప్రతీక ధర్మ రక్షణ కై అంకితమైన శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నకిరేకల్ ఇంచార్జ్ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య . స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య .బిజెపి మండల నాయకులు మల్లికార్జున చారి, సంతోష్ కుమార్, దావనూరి అజయ్, బొడిగె వెంకట్, రేపాక లింగస్వామి, బోయపల్లి ప్రవీణ్ కుమార్, గన్నెబోయిన మధు, కంభంపాటి శివరంజన్, బందెల సంజీవ, పొట్టబత్తుల వెంకటేష్ ,ఆకిటి వేణు, వీరమల్ల గణేష్



తదితరులు పాల్గొన్నారు.

# కోమ్మాయిగూడెం గ్రామంలో ఘనంగా శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 19**
కోమ్మాయిగూడెం గ్రామంలో శ్రీ ,శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆరే కులస్తులు సంఘం అధ్యక్షుడు గడ్డే ప్రభాకర్ మాట్లాడుతూ, శివాజీ యొక్క గొప్పతనాన్ని కొనియాడాడు. శివాజీ 375 యుద్ధాలు చేసి విజయ డంక మోగించిన చరిత్ర ఛత్రపతి శివాజీ . ఓటమి ఎరుగని వీరుడు, మహాయోధుడు . తన జీవితాంతం ప్రజా శ్రేయస్సై ఎన్నో గొప్ప నిర్ణయాలు తీసుకున్నాడు. మరాఠీ సామ్రాజస్థాపకులు లో చత్రపతి శివాజీ అగ్రగస్యకుడు. శత్రువు శేషం భార్యల కూడా తన కన్న తల్లిలా చత్రపతి శివాజీ చూసుకునేవాడు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. గౌరవ అధ్యక్షులు మోటే మారయ్య, మోటే రవీందర్, ఉపాధ్యక్షులు కోణాల మల్లేష్ ,కోశాధికారి మోటే రాజు, ప్రధాన కార్యదర్శి మోటే నరేష్. ఆరె కులస్తులు మోటే శీను, కోణాల మధు,మోటే సందీప్, మోటి శేఖర్, మహిళలు పద్మ, మమత, కృష్ణవేణి, లావణ్య, లక్ష్మి, గ్రామ పెద్దలు తదిపర్లు పాల్గొనడం జరిగింది. జయంతిని దిగ్విజయంగా జరుపుకున్నారు.

# మల్లన్న కళ్యాణ మహోత్సవ పత్రిక ను ఆవిష్కరించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 19**
మండలంలోని నిదానపల్లి గ్రామంలో వెలిసి ఉన్నటువంటి (చిన్న శ్రీశైలం ) శ్రీ స్వయంభు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక ను బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్ క్యాంపు కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు బేతోజి సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి ఉత్సవ కమిటీ చైర్మన్ సల్ల భిక్షం యాదవ్,కమిటీ సభ్యులు కొనతం నాగభూషణం వల్లమల మల్లేశం, పోతగోని భాగ్యమ్మ, వర్కాల నరేష్, నారపాక రాజ్ కుమార్, సల్ల నరసింహ, వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కొండ బుచ్చిబాబు గౌడ్, వర్కాల మొగులయ్య, కొండ నడిపి శేఖర్, దయ్యాల బిక్షమయ్య, నారపాక లక్ష్మణ్, బోడిగే రంగయ్య, కొండ నడిపి మల్లయ్య, చల్ల శ్రీశైలం, బొడ్డుపల్లి లింగస్వామి, కొండ సాయినాథ్, చల్ల నరసింహ, భాష మల్ల బాలరాజు, చల్ల వినయ్, బి వెంకటేశం చల్ల సైదులు, నారపాక బిక్షపతి,వెలకుర్తి బ్రహ్మచారి, కడారి మల్లేశం, కడారి వెంకటయ్య,వర్కాల రవి,భాష మల్ల ఆంజనేయులు, సల్ల మల్లేశం, భీమన బోయిన మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.



# కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన పబ్బు దయాకర్ షెడ్ దాత

- దేవతామూర్తుల విగ్రహాల షెడ్డు నిర్మాణానికి భూమిపూజ

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 19**



ఇంద్రపాలనగరం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన దేవతామూర్తుల విగ్రహాల షెడ్డు నిర్మాణానికి వలిగొండకు చెందిన పబ్బు దయాకర్ షెడ్డు ధాత బుధవారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి చల్లని దీవెనలు, ఎల్లవేళలా ఉండాలని స్వాములు, దేవాలయ కమిటీ సభ్యులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యలకు నిలయంగా రామన్నపేట ఏరియా ఆసుపత్రి పట్టించుకునే నాథుడే లేడు

- మరుగుదొడ్లలో దర్శనమిస్తున్న మద్యం సీసాలు,నిండిన మరుగుదొడ్లను శుభ్రపరిచే నాథుడే కరువు
- మురికి కూపంగా మారిన డ్రైనేజీ పందుల స్వైర విహారం
- గర్భిణీ స్త్రీలకు డెలివరి చేయకుండా, ఇతర ప్రాంతాలకు పంపిస్తున్న వైనం
- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రామన్నపేట ఏరియా ఆసుపత్రి పరిశీలన

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 19**

సమస్యలకు నిలయంగా ఏరియా ఆసుపత్రి మారిందని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్,డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మెట్టు శ్రవణ్ కుమార్ లు అన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రామన్నపేట ఏరియా ఆసుపత్రిలో సర్వే నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ, ఏరియా హాస్పిటల్ లో 24 మంది డాక్టర్లకు గాను కేవలం ఎనిమిది మంది డాక్టర్లు మాత్రమే ఉన్నారని,కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం కూడా లేదని,గర్భిణీ స్త్రీలు డెలివరీ కోసం వస్తే సరైన సదుపాయాలు లేవని వేరే హాస్పటల్ కి వెళ్లాలని పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిని పరిశీలిస్తున్న క్రమంలో మరుగుదొడ్లలో, తాగిపడేసిన మద్యం





సీసాలు మరుగుదొడ్లు నిండిపోయి మురికి నీరు బయటికి వస్తున్న కనీసం పట్టించుకోవడం లేదని,ఆసుపత్రి డ్రైనేజీ మొత్తం బయటికి వెళ్లకుండా ఆసుపత్రిలోనే ఉండటం వల్ల, పందులు,కుక్కలు, స్వైర విహారం చేస్తూ ఆసుపత్రి లోపలికి




వస్తున్నాయని, దీనివలన ప్రజల రోగాలు తగ్గేది పోయి కొత్త రోగాలు వచ్చే పరిస్థితి దాపురించిందని వారు అన్నారు. ఆసుపత్రి కి వచ్చే రోగుల సౌకర్యార్థం ఓ.పి రెండు కౌంటర్లు ఏర్పాటు చేయగా అందులో, ఒక కౌంటర్ మాత్రమే ఓ.పి ఇస్తున్నారని అన్నారు. వెంటనే హాస్పిటల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, ఆసుపత్రి సూపరిండెంట్ ఈశ్వర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పోగుల ఉపేందర్, బొడిగే వెంకటేష్ డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు శానగొండ రాము, నాయకులు ఆ కిటి శ్రీను,రాసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ల సమావేశం

## - రంగారెడ్డి జిల్లా డి ఎం హెచ్ ఓ వెంకటేశ్వర రావు





**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 19:**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు డిస్టిక్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ ఐ వి ఎయిడ్స్ (దిశ) రంగారెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ల యొక్క రివ్యూ తీసుకోవడం జరిగింది. అలాగే హెచ్ ఐ వి, రిజిష్టర్ ఫర్ మ్లెహ్ప్(హెచ్ఐవి స్క్రీనింగ్ డేటా రిజిస్టర్ ఫర్ ఎంఎల్ హెచ్ పీస్) రిజిస్టర్లను పంపిణీ చేయడం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో విధిగా హెచ్ఐవి స్క్రీనింగ్ నిర్వహించా లని, ప్రతి ఒక్కరూ ప్రతినెల హ్మెస్ రిపోర్టింగ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా విద్యా ఆరోగ్య శాఖ అధికారి –డాక్టర్ వెంకటేశ్వరరావు, డి ఐ ఓ లు, అలాగే అన్ని శాఖల ప్రోగ్రాం ఆఫీసర్స్, దిశా ప్రోగ్రాం మేనేజర్ మరియు సిబ్బంది, అన్ని ఆరోగ్య ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మ్లెహ్ప్ లు తదితరులు పాల్గొన్నారు,

# బీసీలకు అట్రాసిటీ రక్షణ చట్టం తీసుకురావాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లేఖ రాసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 19:**
ఎస్సీ,ఎస్టీల మాదిరిగా బీసీలకు కూడా అట్రాసిటీ రక్షణ చట్టం తీసుకురావాలని బుధవారం రోజున ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లేఖ రాసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న బీసీ కులాలను ఓర్వలేక కొన్ని ఉన్నత వర్గాలు కులం పేరుతో తిడుతూ దాడులు చేస్తున్నారని కొన్ని గ్రామాలలో కుల వృత్తులు చేయని వారిని గ్రామ అభివృద్ధి



కమిటీ పేరుతో గ్రామ బహిష్కరణ చేస్తున్నారని అన్నారు. రజకులు (చాకలి వారు) ఖచ్చితంగా బట్టలు ఉతకాల్సిందేనని అలా చేయని వారికి గ్రామ ప్రజలు ఎవరు సహకరించొద్దని,ఊరు విడిచి హుకుం జారీ చేస్తున్నారని అన్నారు. అగ్రవర్ణాల అమ్మాయిని మంగలి (నాయి బ్రాహ్మణ) అబ్బాయి ప్రేమ వివాహం చేసుకుంటే వారి ఇంటిని తగలబెట్టి అతన్ని గ్రామం నుంచి వెలివేసేరని ఇంకా మనకు తెలియని సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయని అందువల్ల బీసీలకు రక్షణ చట్టం తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోద రవీందర్ పాల్గొన్నారు.

# మొఘలుల బారి నుండి భారతదేశాన్ని రక్షించడంలో బహుజన చక్రవర్తి శివాజీ పాత్ర ఎనలేనిది

## - జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 19:**
మరాఠా సామ్రాజ్య వీరుడు బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహరాజ్ 395 జయంతి సందర్భంగా ఓయూ లోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ మొఘలుల బారి నుంచి మరాఠా సామ్రాజ్యాన్ని కాపాడటంలో శివాజీ మహరాజ్ విజయాన్ని సాధించారు. ఔరంగజేబ్ ను ముప్పు తిప్పలు పెట్టి.. తన చివరి శ్వాసవరకూ మొఘల్ సైన్యాలను తరిమికొట్టారు. ఆయన ధైర్యసాహసాలకు చిరునామాగా నిలిచారు. ఒక చిన్న లక్ష్యం దిశగా వేసే ప్రతి అడుగు.. ఆ తరువాత పెద్ద లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుంది. దీని అర్థం పెద్ద లక్ష్యాలను సాధించే ముందు చిన్న లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ ఓయు జెఏసి చైర్మన్ బండి నరేష్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోదా రవీందర్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు చంద్రమోహన్ రాయ్ పాల్గొన్నారు



## చత్రపతి శివాజీ మహారాజ్ 396 జయంతి శోభాయాత్రలో పాల్గొన్న కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 19:**
బుధవారం రోజున చత్రపతి శివాజీ మహారాజ్ 396 జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్లోని ఈఎంఐటి ఏబీవీపీ విద్యార్థులు శోభయాత్ర నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ విచ్చేసి వారితో శోభాయాత్రలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, ఏబీవీపీ విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు మహేష్, సందీప్, అభిషేక్, శేఖర్, శివా, జగదీష్ హితేష్ తదితరులు పాల్గొన్నారు



## మూసాపేటలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు..



**కూకట్ పల్లి ఫిబ్రవరి 19 వెలుతురు:**
మూసాపేటలో శ్రీ చత్రపతి శివాజీ నవయువక మండల్ మూసాపేట ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట కార్పొరేటర్ మహేందర్, మాజీ కార్పొరేటర్లు బాబురావు, శ్రావణ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హిందూ సమాజ స్థాపన కోసం కృషి చేసిన మహనీయుడు అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ చత్రపతి శివాజీ మరాఠా నవ యువక మండల్ సిటీ ఉపాధ్యక్షులు ఉమాకాంత్, విశ్వనాథ్ రావు, విఠల్, సతీష్, అంబధాస్, లక్ష్మణ్, దుర్గేశ్, భగవత్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ గూర్చి నేటి తరానికి తెలియజేయాలి

### - ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**వెలుతురు,ఎల్ బి నగర్, ఫిబ్రవరి 19:**
ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవలను నేటి తరం వారికి తెలియజేయాలని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు,ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మాన్సూరాబాద్ డివిజన్ జడ్జెస్ కాలనీలోని విగ్రహానికి మరియు ఎల్.బి.నగర్ వార్డు ఆఫీస్ పక్కన ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత, మహిళలు ,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పులూరు లో శివాజీ విగ్రహానికి పూలమాల వేసిన కార్పొరేటర్



**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 19:**
ఉమ్మడి కరీంనగర్ ,అదిలాబాద్ , నిజామాబాద్ ,మెదక్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం లో ప్రచారానికి వెళ్లిన హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా అక్కడి స్థానిక నేతలతో కలిసి కమ్మర్పల్లి మండల్ ఉప్పులూరు గ్రామంలో ఉన్న చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ యొక్క కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , రంగా రెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ , జిల్లా నాయకులు జంజ్య నాయక్ , అఖిల్,అరుణ్ మరియు అక్కడి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా పాత కోర్టు బిల్డింగ్ ను కూల్చివేత వేసిన హెచ్ ఎం డి ఏ



**(రాపర్తి భాస్కర్ గౌడ్)**
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 19:**
రంగారెడ్డి జిల్లా పాత కోర్టు భవనాల సముదాయం ను బుధ వారం నాడు హెచ్ ఎం డి ఏ అధికారులు కూల్చివేశారు, కొత్త పేట్ సర్కిల్ వద్ద గల సరూర్ నగర్ గ్రామ రెవిన్యూ శాఖ పరిధి లోని ప్రధాన కూడలిలో ఉన్న పాత రంగారెడ్డి జిల్లా కోర్టు భవనాన్ని కూల్చి వేశారు, ఇక్కడ ప్రభుత్వం కమర్షియల్ బిల్డింగ్ నిర్మాణం ను అత్యంత ఆధునిక హంగులతో నిర్మించనున్నారు, అయితే ఈ పాత భవనాలల్లో ఉన్న షాప్ లను ప్రభుత్వం పబ్లిక్ ప్రొవిజన్స్ యాక్ట్ 197 ప్రకారం ఖాళీ చేయాలని ఆదేశాలు జారీచేసింది, దీంతో కాంప్లెక్స్ లోని అన్ని షాప్ లు ఖాళీ అయ్యాయి, దీంతో ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా పాత కోర్టు భవన సముదాయంను కూల్చివేత పనులను హెచ్ ఎం డి ఏ అధికారులు పూర్తి చేశారు, అయితే ఈ కూల్చివేత పనులు పూర్తి అయిన తర్వాత ప్రభుత్వం ఇక్కడ నూతన భవనాలను నిర్మించాలని నిర్ణయించింది,



**వరంగల్ భద్ర కాళీ ఆలయంలో అమ్మగారిని దర్శనం చేసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్, గుర్రం చెన్న కేశవ రెడ్డి, గోపాల్ గౌడ్ మరియు పోలేపాక మారటీన్ లూథెర్ పాల్గొన్నారు**

వరంగల్ వెలుతురు ఫిబ్రవరి 19:

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన అంబర్ పేట్ కాంగ్రెస్ నాయకులు, ప్రజలు

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 19:**
హైదరాబాద్ నగరం నడిబొడ్డున అంబర్ పేట్ బతుకమ్మ కుంటలో గంగమ్మ పూజ చేసిన కాంగ్రెస్ శ్రేణులు, శాస్త్రోక్తంగా పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత హనుమంతరావు. హైడ్రా ఆధ్వర్యంలో చేపట్టిన బతుకమ్మ కుంట పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తి చేసి, రాబోయే బతుకమ్మ పండుగకు మహిళా సోదరీమణులు తమ బతుకమ్మలను బతుకమ్మ కుంటలో నిమజ్జనం చేస్తారని ఇది అంబర్ పేట్ ప్రాంత ప్రజలకు మంచి వరం అన్నారు, బతుకమ్మ కుంటలో మాజీ రాజ్యసభ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు, ఖైరతాబాద్ డి.సి.సి అధ్యక్షుడు అంబర్పేట్ నియోజకవర్గం ఇంచార్జ్ రోహిన్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా వి. హనుమంతరావు మాట్లాడుతూ, కబ్జా కి గురి అయిన బతుకమ్మ కుంట చెరువు పునరుద్ధరణ జరగడం, ఎంతో ఆనందదాయకం. ఇన్నేళ్ల



పోరాటానికి ఈరోజు సరియైన ఫలితం దక్కిందని ఆయన అన్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథన్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ రోహిన్ రెడ్డి మాట్లాడుతూ గత కొద్ది కాలంగా కబ్జాకి గురి అయిన, ఈ బతుకమ్మ కుంట విషయాన్ని హనుమంతరావు సీ.ఎం. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు, దానితో సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, పరిష్కారాన్ని చేకూర్చారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంగనాథన్ హనుమంతరావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

- ఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 19 :**
నారాయణఖేడ్ పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు సందర్భంగా బుధవారం నారాయణఖేడ్‌లోని శివాజీ చౌక్‌లో చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ . ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు మజహర్, అబ్దుల్ జబార్, అమీర్ ఖాన్, షేక్ అంజద్, ఇమ్రాన్, అమీర్ ఖాన్, అహద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ జయంతి వేడుకలు

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 19 :**



నారాయణఖేడ్ మండలంలో తుర్కపల్లి గ్రామం లో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు జరిగాయి భూ లక్ష్మి మత మందిరం నుండి శివాజీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేశ్వర్ వారితో పాటు బిఆర్ ఎస్ వి డివిజన్ నాయకులు చింటూ నరేష్ గౌడ్ .తుకారాం జీవన్ సాగర్ జ్ఞానేశ్వర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొని శోభా యాత్ర ని విజయవంతం చేశారు.

# యువసైన్యం ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 19 :**
కంగ్టి మండలములోని చౌకన్ పల్లి గ్రామం లో ఘనంగా శివాజీ వేడుకలు జరుపుకున్నారు,ఈ సందర్భంగా గ్రామ యువకులు శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో యువసైన్యం సభ్యులు, బి.బస్వారాజ్, కురుమరాజు, మల్లేష్ ధనరాజ్ నిఖిల్ దేశముఖ్, మల్లేష్ దేవేందర్, గుండప్ప, పండరి, చెన్నప్ప, శివ, పరమేశ్వర్, శివ ఆనంద్, నాగప్ప, తుకారం,రాములు గ్రామస్థులు పాల్గొన్నారు.

# వెలుతురు క్యాలెండర్ ఆవిష్కరణ



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 19 :**
నారాయణఖేడ్ పట్టణంలో వెలుతురు క్యాలెండర్ ఆవిష్కరణ ప్రారంభించారు పాల్గొన్నవారు కురుమ సంఘం ఉపాధ్యక్షులు మల్గొండ మాజీ ఉపసర్పంచ్ పుర సాయులు మారుతి పుల్లిక్ సయ్యద్ మంగ నాయక్ ఇస్రా నాయక్ కంజపూర్ పండరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి రూ. 4.20 లక్షల కోట్లు జరిమానా వేసిన తప్పులేదు : కేటీఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి19( వెలుతురు ):**
సింగపూర్ పార్లమెంట్‌లో రెండు అబద్ధాలు చెప్పిన ఎంపీకి 14వేల డాలర్ల జరిమానా విధించిన విషయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావించారు. మరి కాళేశ్వరం గురించి, రాష్ట్ర అప్పుల గురించి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి, రైతు రుణమాఫీ గురించి, రైతు బంధు గురించి, నాలుగు వేల పింఛన్లు అని, మహిళలకు రూ.2500 అని.. ఇలా 420 అబద్ధాలు చెప్పిన ముసలి నక్క కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి 4.20 లక్ష కోట్ల జరిమానా వేసిన తప్పులేదని విమర్శించారు. పార్లమెంటరీ కమిటీ ముందు అబద్ధాలు చెప్పినందుకు భారత సంతతికి చెందిన సింగపూర్ ఎంపీ ప్రీతమ్ సింగ్ (48)కి అక్కడి కోర్టు జరిమానా విధించింది. ఒక్కో అబద్ధానికి రూ.7వేల సింగపూర్ డాలర్ల చొప్పున.. రెండు అబద్ధాలకు 14వేల సింగపూర్ డాలర్లను కట్టాలని ఆదేశించింది.

# బహుజన బిసి బిడ్డలను ప్రసన్న హరికృష్ణ, సాయన్నలను గెలిపించండి

**నవీపేట్ మండలం వెలుతురు ఫిబ్రవరి 19:**
బుధవారం రోజున బోధన్ నియోజకవర్గం నవీపేట్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార భాగంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ BSP అభ్యర్థిగా మన బహుజన బిసి ముద్దు బిడ్డ, అసిస్టెంట్ ప్రొఫెసర్ కు రాజీనామా చేసిన ప్రసన్న హరి కృష్ణ అన్న గారికి, మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి యస్ పి అభ్యర్థి బహుజన బిసి బిడ్డ టీచర్ కు రాజీనామా చేసిన సాయన్న లకు పట్టభద్రులు, ఉపాధ్యాయులు అందరు కలిసి వీరికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపిచాలని కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో బి యస్ పి రాష్ట్ర కార్యదర్శి గైని గంగాధర్, బి యస్ పి రాష్ట్ర కార్యనిర్వాహక మెంబర్ నీరడి ఈశ్వర్ న్యాయవాది, బి యస్ పి నిజామాబాదు జిల్లా అధ్యక్షులు సింగడే పాండు,ఎన్ రవి, పట్టభద్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు








**నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం లో ప్రసన్న హరికృష్ణ గారికి విశేష స్పందన లభించింది.**

నిర్మల్ వెలుతురు ఫిబ్రవరి 19:

# యోగాలో పట్టు సాధించి నిరంతరం సాధన చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందండి

- గురూజీ శ్రీకోటి కళింగ రాజు
- శ్రీకృష్ణ అష్టాంగ యోగ మొదటి బ్యాచ్ కోర్స్ సంపూర్ణం
- 23 ఆదివారం సాయంత్రం 2వ బ్యాచ్ ప్రారంభం
- యోగ సాధకులకు సువర్ణావకాశం

**తూప్రాన్, ఫిబ్రవరి, 19:**
యోగా లో పట్టు సాధించి నిరంతరం సాధన చేసి సంపూర్ణ ఆరోగ్యం పొంధాలని గురూజీ శ్రీకోటి కళింగ రాజు పిలుపునిచ్చారు. శ్రీకృష్ణ అష్టాంగ యోగ మొదటి బ్యాచ్ కోర్స్ బుధవారం తో ముగిసిందని వారు పొందిన ఫలితం అనుభూతి వర్ణనాతీతం అని అన్నారు. యోగ, ప్రాణాయామం, అక్యు ప్రెజర్, ధ్యాన స్థితి, శంఖ ప్రక్షాళన, అమృత ఆహారం తోపాటు సమాజ హితం కోరే అనేక అంశాలను తీరి క్లాస్ ద్వార కళ్ళకు కట్టి నట్టు శ శాస్త్రీయంగా విశ్లేషించి యధార్ధ విషయాలను అరటి పండు వలిచి పెట్టినట్లు నిరూపనలతో అద్భుత ప్రవచనం ను అందించిన గురువు శ్రీకోటి కళింగరాజు గురూజీ సేవలను యోగ సాధకులు కొనియాడారు. దేశ సమగ్రతను కాపాడే దిశగా మన ఆలోచన దృక్పథాన్ని అలవర్చుకోవాలని, ప్రతి ఒక్కరూ భాధ్యతగా వ్యవహరించి దైవ భక్తి తోపాటు దేశ భక్తి కలిగి ఉండాలని సూచించారు. శ్రీకోటి



శ్రీ కృష్ణా అష్టాంగ యోగ మొదటి బ్యాచ్ ముగింపు సందర్భంగా శ్రీకోటి కళింగరాజు గురువును సన్మానిస్తున్న యోగ సాధకులు

కళింగరాజు ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా కేవలం సమాజం లో మంచి మార్పు రావాలని సత్ సంకల్పం తో ఆరోగ్యము సంతోషం దేహసౌందర్యం, దేహ సౌష్టం, మానసిక ప్రశాంతత, ఆలోచన విధానం, ఆచరణ పద్ధతులలో అసాధ్యాలను సుసాధ్యం చేసి ప్రాక్టికల్ గా శోధించి, నిరూపించిన గురువు కళింగరాజు అని వివరించారు. అలాంటి ఒక ఉన్నత భావాలు కలిగిన కలియుగ అపర చాణక్యుడి మార్గంలో నడిచి, యోగా శిక్షణ తరగతులకు హాజరై మన తూప్రాన్ పట్టణంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 23 ఆదివారం సాయంత్రం 2వ బ్యాచ్ ప్రారంభం అయితున్నందున తూప్రాన్ పట్టణ పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్త యోగ సాధకులకు ఇది మంచి తరుణం మించిన దొరకనీ సువర్ణావకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ అధ్యక్షులు జగదీశ్వర్ కుమార్, స్వామి సార్, శ్రీనివాస్ రావు, రావినాథ్, మన్నె రమేష్, కొక్కొండ విజయ లక్ష్మిరెడ్డి, పి.విజయ, సాయి ప్రియ, నవీన, ఎస్.మోహన్ రావు, తాటి గోపాల్, గడ్డం ప్రశాంత్ కుమార్, శ్రీనివాస్, కృష్ణ స్వామి పంతులు, డాక్టర్ నగేష్, జలంధర్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, శ్రీనివాస్, చంద్రమౌళి, లింగం నాయక్, బాలదారి శ్రీనివాస్ రావు, మధు, అయ్యప్ప గారి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నికల్లో నరేందర్ రెడ్డి ని గెలిపించండి

- కొయ్యడ సృజన్ కుమార్

**రామడుగు మండలం వెలుతురు ఫిబ్రవరి 19:**
ఈ నెలలో జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నికల్లో ఉట్కూరి నరేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. రామడుగు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సృజన్ కుమార్ మాట్లాడుతూ ఈ నేల 27 న కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల ఎన్నికల్లో పోటీచేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గారికి సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దత్తు తెలుపుతుందని, వారి గెలువు కోసం పార్టీ, ప్రజా సంఘాల కార్యకర్తలు పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించాలని అన్నారు. లక్షలాది మంది విద్యార్థులకు నరేందర్ రెడ్డి కార్పొరేట్ స్థాయి విద్యను అందించారని, అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యాసంస్థలను నెలకొల్పారని కొనియాడారు. రాజకీయ నిరుద్యోగులను కాకుండా విద్యా రంగం పై పూర్తి స్థాయి అవగాహన కలిగి, నిరుద్యోగుల భాదలు తెలిసిన స్థానికంగా ఉండే అభ్యర్థులను పట్టభద్రులు ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించుకోవాలని సృజన్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి గోడిశాల తిరుపతి గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మచ్చ రమేష్ నాయకులు ఎగుర్ల మల్లేశం, నరేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై హైకోర్టు ఆగ్రహం

- పరిమితికి మించి టిక్కెట్లు ఎందుకు అమ్మారని ప్రశ్న
- వివరణ ఇవ్వాలని కేంద్రానికి, రైల్వేశాఖకు ఆదేశం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19( వెలుతురు ):**
ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందిపరిమితికి మించి టిక్కెట్లు ఎందుకు అమ్మారని ప్రశ్నించింది. ఇందుకు వివరణ ఇవ్వాలని కేంద్రానికి, రైల్వేశాఖకు ఆదేశం ఇచ్చింది. ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో గతవారం తొక్కిసలాట జరిగి 18 మంది మృతి చెందిన ఘటనపై కేంద్రం, భారత రైల్వేలపై ఢిల్లీ హైకోర్టు బుధవారంనాడు తీవ్ర స్థాయిలో స్పందించింది. పరిమితికి మించి ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారని చీఫ్ జస్టిస్ డీకే ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్ గేదెలతో కూడిన ధర్మానసం ప్రశ్నించింది. దీనిపై సమాధానం ఇవ్వాల్సిందిగా కేంద్రంతో పాటు, రైల్వేశాఖను ఆదేశించింది. రైలు బోగీల్లో సంఖ్యను పరిమితం చేయడం, దానిని ఉల్లంఘించిన వారికి 6 నెలల జైలు విధించే రైల్వే యాక్ట్‌లోని సెక్షన్‌ను అమలు చేసేలా చూడాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై కోర్టు విచారణ జరిపింది. 'ప్రయాణికుల సంఖ్యను పరిమితం చేసేలా ఉన్న నిబంధనలు అమలు చేయడం, జరిమానాలు విధించడంపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఇంత చిన్న విషయాన్ని మీరు తూ.చ. తప్పకుండా అమలు చేసి ఉంటే పరిస్థితి ఇంతవరకూ వచ్చేది కాదు. రద్దీ సమయాల్లో కనీసం సంఖ్యకు తగ్గట్టుగా సీటింగ్ కెపాసిటీ పెంచి ఉండాలి. దాన్ని కూడా నిర్లక్ష్యం చేసినట్టు కనిపిస్తోంది. బెర్తుల సంఖ్య కంటే ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారు?' అని ధర్మాసనం ఈ సందర్భంగా ప్రశ్నించింది. ల్గ÷కోర్టు తీవ్ర స్థాయిలో నిలదీయడంలో రైల్వేల తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ, కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటామని, పరిస్థితికి సంబంధించిన అన్ని అంశాలను రైల్వే బోర్డు పరిశీలిస్తుందని తెలిపారు. దీంతో తదుపరి విచారణను మార్చి 26వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

# తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యోగులు అడుక్కునే దుస్థితి ఎందుకొచ్చింది?

(మొదటి పేజీ తరువాయి..)

- కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే
- కాంగ్రెస్ ప్రభుత్వంపై సొంత పార్టీ ఎమ్మెల్యేల్లోనే అసంతృప్తి
- ఆ పార్టీ ఎమ్మెల్యేల్లో అసమ్మతి సమావేశాలు రహస్యంగా జరుగుతున్నయ్
- ప్రభుత్వానికి నూకలు చెల్లబోతున్నయ్... ఎప్పుడు ఊడుతుందో తెల్వదు
- 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటుతో ఉప ఎన్నికలు తథ్యం
- ఉప ఎన్నికలొస్తే 7 సీట్లు బీజేపీ గెలవడం ఖాయం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు.... తెలంగాణ మలుపు
- రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్...
- కరీంనగర్ లో అధ్యాపక, ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనంలో బండి సంజయ్ భావోద్వేగ ప్రసంగం

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 19:**

తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇయాళ జీతభత్యాలు, సమస్యల పరిష్కారం కోసం అడుక్కునే దుస్థితి ఎందుకొచ్చిందో ఆలోచించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. డీఏలు, పెండింగ్ బిల్లులతోపాటు జీపీఎఫ్ దాచుకున్న సొమ్మును కూడా ఇవ్వకుండా ప్రభుత్వం వేధిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ఉద్యోగులుసహా ఏ ఒక్కవర్గమూ సంతోషంగా లేదన్నారు. ప్రభుత్వంలోనూ లుకలుకలు మొదలయ్యాయని, సొంత పార్టీ ఎమ్మెల్యేలు అసమ్మతి పేరుతో రహస్య సమావేశాలు నిర్వహించుకుంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నూకలు చెల్లే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై త్వరలోనే అనర్హత వేటు పడటం తథ్యమన్నారు. ఎప్పుడు ఉప ఎన్నికలు వచ్చినా 7 సీట్లు బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయమన్నారు.

బుధవారం రోజున రాత్రి ఉపాధ్యాయ సంఘం తపస్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని సీతారాంపూర్ లో నిర్వహించిన అధ్యాపక, ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏమన్నారంటే...

మీరంతా తప్పకుండా 'చావా' సినిమాను చూడాలి. కుహానా లౌకిక వాదుల నుండి సమాజాన్ని కాపాడటంతోపాటు నిజమైన చరిత్రను ప్రజలకు తెలియజేయాలంటే ఇట్లాంటి సినిమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మోదీ ప్రభుత్వం ఛత్రపతి శివాజీ, అంబేద్కర్, పూలె, సావర్కర్ వంటి యోధులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని భావిస్తుంటే.... కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తుపాకీలు పట్టుకుని నక్సల్స్ గా తయారు చేసేలా విద్యా వ్యవస్థను తయారు చేయాలని చూస్తోంది. దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది.



తెలంగాణలోని ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఒక రికార్డు చరిత్ర పుటల్లో నమోదై ఉంది. అదేంటో తెలుసా....? ప్రపంచంలో ఏ ఉద్యోగి, ఏ టీచర్, ఏ ఉద్యోగ సంఘమైనా వాళ్లకు రావాల్సిన హక్కుల గురించే కొట్లాడుతుంటయ్.... కానీ మీరు మాత్రం ఉద్యోగాలను, జీతాలను, జీవితాలను ఫణంగా పెట్టి 'స్వరాష్ట్ర సాధన' కోసం కొట్లాడిర్రు. 42 రోజులపాటు సకల జనుల సమ్మె చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నరు. తెలంగాణ సాధనలో రాజకీయ పార్టీల పాత్ర ఎంత ఉందో... ఉద్యోగ, ఉపాధ్యాయుల పాత్ర అంతకంటే ఎక్కువే ఉంది....

మరి మీరు ఇంత త్యాగం చేసి...తెగించి కొట్లాడి తెలంగాణ సాధించుకుంటే మీకేం ఒరిగిందే?... కష్టాలు, కన్నీళ్లు, బాధలు తప్ప.. తెలంగాణ సాధించుకున్నందుకు సంబురపడాలో... ఇంకా జీతభత్యాలు, మెడికల్ బిల్లులు, జీపీఎఫ్, గ్రాట్యూటీ బిల్స్ కోసం అడుక్కునే పరిస్థితి వచ్చిందని బాధపడాలో తెలియడం లేదు. మీ పరిస్థితి ఎట్లుందంటే... సముద్రాన్ని ఈది వచ్చినోడు... మురికి గుంటల పడి చచ్చినట్లుంది. రాష్ట్రం కోసం తెగించి కొట్లాడినోళ్లు... ఇయాళ జీతభత్యాలు, బదిలీలు, ప్రమోషన్లు, జీపీఎఫ్ పైసల కోసం అడుక్కోవాల్సిన దుస్థితి వచ్చే.... కేసీఆర్ పాలనలో ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదు. చివరకు జీతాలు కూడా ఇయ్యకుండా నానా గోస పెట్టిండు. జీతాలడిగేందుకు వెళ్లిన సంఘాలను బెదిరించిండు. సమ్మె చేస్తే సస్పెండ్ చేస్తానని, 3 నెలలకోసారి జీతాలిస్తానని చెప్పిండు. నేను వార్నింగ్ ఇస్తే... జీతాలిచ్చిండు. మీ సమస్యల కోసం కొట్లాడింది మేము. కానీ కాంగ్రెస్ కు ఓటేస్తే మీ సమస్యలేమైనా తీరినయా?

పీఆర్సీ లేదు. 317 జీవోతో చెట్టుకొకరు పుట్టకొకరు అయ్యిర్రు. కేంద్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా ఉద్యోగులకు డీఏలిస్తుంటే.... రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆ ఊసే ఎత్తకపాయే. 4 డీఏలు పెండింగ్ లో పెట్టింది. ఆఖరికి మీ జీతం పైసల్లోంచి దాచుకున్న జీపీఎఫ్, గ్రాట్యుటీ పైసలు కూడా ఇయ్యకుండా సతాయిస్తున్నరు. ఇయాళ పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్ బకాయిలు మొత్తం కలిపితే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం 8 వేల 200 కోట్లు బాకీ పడ్డది. ఈ పైసల కోసం నెలల తరబడి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆర్థిక మంత్రి పేషీ చుట్టూ.. ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా కనికరం చూపకపాయే...

కేసీఆర్ ప్రభుత్వం ఇట్లనే పైసల్లేవని ఉద్యోగుల వయో పరిమితిని 58 నుండి 61కి పెంచిండు. అయినా 61 ఏళ్లు నిండినోళ్లు గత ఏడాది(2024లో) 8 వేల మంది ఉద్యోగులు రిటైర్డ్ అయ్యారు. ఈ ఏడాది మరో 10 వేల మంది రిటైర్డ్ కాబోతున్నరు. వీళ్ల రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ చెల్లించాలంటే 11 వేల కోట్ల రూపాయలు కావాలే... ఇప్పటి వరకు ఒక్కరికి కూడా బెన్ ఫిట్స్ ఇయ్యలే...

ఇదేందని అడిగితే పైసల్లేవంటున్నరు. కేబినెట్ లోని నలుగురు మంత్రులకు సంబంధించిన బిల్లులన్నీ క్లియర్ అవుతున్నయ్. 15 శాతం కమీషన్ ఇస్తే కాంట్రాక్టర్ల బిల్లులు కూడా చెల్లిస్తున్నరు. కానీ ఉద్యోగులు దాచుకున్న సొమ్మును కూడా ఇవ్వకుండా సతాయిస్తున్నరు. మీరు రిటైర్డ్ అయితే బెన్ ఫిట్స్ ఇయ్యక మిమ్ముల్ని మీ కుటుంబాలను నడిబజార్ల పడేసిండు.

ఆ పైసలొస్తే పిల్లల పెళ్లిళ్లు చేయొచ్చని ఆశపడ్డ ఉద్యోగులు ఆ పైసలు రాక బిడ్డల పెళ్లిళ్లను వాయిదా వేసుకుంటున్నరు. కుటుంబాలు గడవక, చేయిచాచి అప్పులు అడగలేక లోలోన కుమిలి కుమిలిపోయి గుండె ఆగి చనిపోతున్నా పట్టించుకోవడం లేదు.

మీకోసం పోరాటాలు చేసింది బీజేపీ. మీ హక్కుల కోసం తపస్ తప్ప ఇప్పుడున్న ఏ సంఘమూ ముందుకు రాకుంటే... మీ కోసం తెగించి కొట్లాడింది బీజేపీ. మీ జీతాల కోసం కొట్లాడి ఫస్ట్ నాడు జీతమొచ్చేలా చేసింది బీజేపీ. మీ బదిలీలు, ప్రమోషన్ల కోసం లాఠీదెబ్బలు తిని సాధించింది బీజేపీ.

317 జీవోతో చెట్టుకొకరు పుట్టకొకరై ఆత్మహత్యలకు పాల్పడుతుంటే... మేమున్నాం భయపడకండి. కాషాయ జెండా మీకు అండగా ఉందని భరోసా ఇచ్చి తెగించి కొట్లాడి రక్తం చిందించింది బీజేపీ. లాఠీదెబ్బలు పడుతున్నా... మా ఆఫీస్ పై గ్యాస్ కట్టర్లతో దాడి చేసి అద్దాలు పగలగొట్టినా, రంపంతో కోసినా... పగిలిన అద్దాలు కుచ్చుకుని జలజల రక్తం ఏరులై పారుతున్నా, కాళ్లు చేతులు విరిగినా, బరబరా గుంజుకుపోయి జైల్లో వేసినా అదరక బెదరక మీ కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి కొట్లాడింది బీజేపీ కార్యకర్తలే. మీ పిల్లల ఉద్యోగాల కోసం అలుపెరగని పోరాటాలు చేసింది బీజేపీ. ప్రతి జిల్లాలో నిరుద్యోగ మార్చ్ చేసింది బీజేపీ. గ్రూప్1 పేపర్ లీకేజీపై కొట్లాడింది బీజేపీ. మాపై దొంగ



కేసులు పెట్టి జైలుకు పంపినా, మా కార్యకర్తలపై లాఠీలు విరిగేలా కొట్టినా భయపడకుండా మీ పిల్లలకు అండగా ఉంటూ పోరాడింది బీజేపీ. కేంద్ర మంత్రిగా ఉన్నా... మీ పిల్లలు గ్రూప్ 1 కోసం కష్టపడుతుంటే... వాళ్ల కోసం మంత్రి పదవిని లెక్క చేయకుండా అశోక్ నగర్ చౌరస్తాకు వెళ్లి అండగా నిలిచి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చింది ఈ బీజేపీ. మరి ఇంత చేస్తే అసెంబ్లీ ఎన్నికల్లో మీరు ఎవరికి ఓటేసిర్రు.

మీకోసం కొట్లాడినోళ్లను కాదని, ఏనాడూ మిమ్ముల్ని పట్టించుకోని కాంగ్రెస్ కు ఓటేసి గెలిపిస్తారా? ఆ పార్టీని గెలిపిస్తే ఏం జరిగింది? మీకేం న్యాయం జరిగింది? మీకోసం కొట్లాడిందెవరు? పదవుల కోసం పెదవులు మూసుకుని మీ జీవితాలను గాలికొదిలేసిందెవరు? ఆలోచించండి..

బీసీ కులగణన పేరుతో ముస్లింలను బీసీజాబితాలో చేర్చి బీసీలకు నష్టం చేస్తోంది. బీసీ జనాభాను తగ్గించే కుట్ర చేస్తోంది. రాష్ట్ర జనాభా 4 కోట్ల 30 లక్షలని అందరికీ తెలుసు... 3 కోట్ల 95 లక్షల మందికి తెలంగాణలో ఆధార్ కార్డులున్నయ్. మరి 3 కోట్ల 70 లక్షల మంది అని ప్రభుత్వం ఎట్లా చెబుతుంది? మిగిలిన 60 లక్షల మందిని ఏమైనట్లు?

మాది హిందూ జాతి... గోత్రం ఉంటది. మొల దారం కట్టుకుంటాం. పూజలు చేస్తాం. మంగళహారతి పడతాం.. అట్లాంటి మా జాతిలో ముస్లింలను ఎట్లా కలుపుతారు? పైగా నిన్న సర్క్యులర్ చూసిన. రంజాన్ భక్తులు సాయంత్రం 4 గంటలలోపు డ్యూటీ వదిలేసి వెళ్లిపోవచ్చుట. మరి అయ్యప్ప, హనుమాన్, భవానీ భక్తులు ఏం పాపం చేశారు? వాళ్లకు ఎందుకు మినహాయింపు ఇవ్వరు.

కాంగ్రెస్ లోని హిందువులు ఏం చేస్తున్నరు. వాళ్లలో హిందూ రక్తం చచ్చిపోయిందా? చేవలేని చేతగాని దద్దమ్మల్లా మారారా? ఇదేందని అడిగితే మాపై మతతత్వ ముద్ర వేస్తారా? అయినా సరే.. బరాబర్ హిందువుల పక్షాన మేం మాట్లాడుతూనే ఉంటాం. ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటాం. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన కొట్లాడింది.

కాంగ్రెస్ మోస పూరిత విధానాలకు గుణ పాఠం చెప్పే టైం ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో ఇప్పుడు మీకొచ్చింది. మీకోసం పోరాడుతూ హిందూ భావజాలమున్న బీజేపీకి మద్దతివ్వండి. మీ నిర్ణయం కోసం తెలంగాణ సమాజం ఎదురు చూస్తోంది. మీకోసం కొట్లాడిన బీజేపీ కార్యకర్తలంతా మీ తీర్పు కోసం ఎదురు చూస్తున్నరు. తెలంగాణలో ఏ వర్గమూ సంతోషంగా లేదు.

ఎమ్మెల్సీ ఓట్ల కోసం మీ దగ్గరకు వచ్చే కాంగ్రెస్ నేతలను గల్లా పట్ట నిలదీయండి. 4 వేల నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, 5 లక్షల భరోసా కార్డు, మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలకు 2500లు. ఉద్యోగులకు 5 డీఏలు, రెండో పీఆర్సీ, ఓల్డ్ పెన్షన్ స్కీం, జీపీఎఫ్ లో దాచుకున్న పైసలు...రిటైర్డ్ ఉద్యోగుల బెన్ ఫిట్స్ ఏమైనయని నిలదీయండి.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విజయగౌరిని గెలిపించడి

- ప్రజల పక్షాన గొంతుకగా ఉండి పోరాడుతారు
- పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం వినతి

**విశాఖపట్టణం,ఫిబ్రవరి19( వెలుతురు ):**



ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజాపక్షంగా ఉండే అభ్యర్థిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలని పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం విజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పదవికి పోటీ చేస్తున్న పిడిఎఫ్ బలపరిచిన కోరెడ్ల విజయ గౌరి ప్రజాపక్షంగా ఉంటారని ఆయన చెప్పారు. బుధవారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ? 2007లో శాసనమండలి పునరుద్ధరించిన తర్వాత గెలుపొందిన ఎమ్మెల్సీలు ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) గా ఏర్పడి ఉపాధ్యాయులు, అధ్యాపకులు, లెక్చరర్ల సమస్యలు, వారి ఉద్యోగ భద్రతపై ఎంతగానో కృషి చేశారన్నారు. పిడిఎఫ్ తరపున పోటీ చేసే ఏ ఒక్క అభ్యర్థి కూడా ఎన్నికల్లో డబ్బు ఖర్చు చేయబోరని, విరాళాలు వసూలు చేయరన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయాలతో ఎటువంటి సంబంధం లేదన్నారు. పిడిఎఫ్ తరపున గెలుపొందే అభ్యర్థి భిన్నమైన వాణిని మండలిలో వినిపిస్తారని, ఇది తమ విధానం అన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీగా పనిచేసిన తాను, అలాగే మిగిలిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఇదే విధానాన్ని అమలు చేసి నిరూపించడం జరిగిందన్నారు. ఎన్నికలలో విలువలను ప్రచారం చేస్తామన్నారు. ప్రస్తుతం పిడిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న విజయ గౌరి 30 సంవత్సరాల పాటు ఉద్యమాలలో ఉన్నారని, ఆమె కుటుంబం కూడా ఉద్యమాలతో ముడిపడి పనిచేస్తున్నారని తెలిపారు. మొదటిసారిగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పదవికి పిడిఎఫ్ తరపున మహిళా అభ్యర్థిని పోటీలో నిలపడం జరిగిందన్నారు. గత ఆరున్నర సంవత్సరాలుగా ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు కారణంగా ఆరు లక్షల 50 వేల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు దూరం అయ్యారని చెప్పారు. 32 వేల ప్రాథమిక పాఠశాలలో మూతపడ్డాయన్నారు. ఇందువల్ల 12 వేల టీచర్ పోస్టులు రద్దు కాబడ్డాయని, ఇప్పటి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా మరికొన్ని ప్రాథమిక పాఠశాలలో మూతపడే పరిస్థితి ఉందని, 24 వేల టీచర్ పోస్టులు రద్దు అయ్యే వీలుందన్నారు. ఇష్టం వచ్చిన విధంగా పాఠశాలల విలీనం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు, లెక్చరర్లు 1,24,000 మంది ప్రైవేటు టీచర్ల సమస్యలు దారుణంగా ఉన్నాయన్నారు. వీరికి పిఎఫ్, ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు వంటి సౌకర్యాలు లేవన్నారు. వీరిని కనీసం ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. గతంలో తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు 2018లో ప్రైవేటు టీచర్ల సమస్యలపై తీవ్ర స్థాయిలో పోరాటం చేయడం జరిగిందన్నారు. వీరికి సంక్షేమ బోర్డు, వేతన బోర్డు, ప్రత్యేక పెన్షన్, హెల్త్ కార్డులు ఇవ్వాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పోరాటం చేయడం జరిగింది అన్నారు. వీటిలో కొన్ని అమలు చేసేందుకు ఇస్తామని అంగీకరించిన ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వలేదు అన్నారు. ఇటువంటి సమస్యలను పరిశీలించి, పరిష్కారం కోసం కృషి చేసే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయ గౌరీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఃడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ? ప్రస్తుతం పోటీ చేస్తున్న కోరెడ్ల విజయ గౌరి, జిల్లా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డులు పొందారని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పైన, ప్రజా సమస్యల పైన ధర్నాలు, పికెటింగులు వంటి కార్యక్రమాల్లో పాల్గొని అరెస్టు అయిన సందర్భాలు ఉన్నాయన్నారు. మరో ఆరు సంవత్సరాల పాటు ఉపాధ్యాయురాలిగా కొనసాగే అవకాశం ఉన్నప్పటికీ, ఉపాధ్యాయ రంగానికి ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందుకోవాలని ఉద్దేశంతో ఆమె తన ఉద్యోగానికి రాజీనామా చేసి పోటీలో ఉన్నారని చెప్పారు. ఆమెకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మురళీధర్ పాల్గొన్నారు.

# మిర్చి రైతులను పట్టించుకోని బాబు

- కూటమి ప్రభుత్వంలో రైతుల బతుకు ఆగం
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో కష్టాలు పడుతున్న రైతులు
- మా హయాంలో గిట్టుబాటు ధరలతో రైతులను ఆదుకున్నాం
- పెట్టుబడి సాయం లేదు..సున్నా వడ్డీ రావడం లేదు
- గుంటూరు మిర్చియార్డును సందర్శించిన జగన్
- ప్రభుత్వ తీరుపై ఘాటు విమర్శలు చేసిన మాజీ సిఎం

**గుంటూరు,ఫిబ్రవరి19( వెలుతురు ):**

ఏపీలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదని, ఈ దీనస్థితికి కూటమి ప్రభుత్వమే కారణమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు చాలా కష్టాలు పడుతున్నారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడు. ఏ పంటకూ గిట్టుబాటు లేకుండా పోయింది. దీంతో రైతులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం గుంటూరు మిర్చి రైతులకు సంఘీభావం తెలిపిన ఆయన.. అనంతరం మీడియాతో మాట్లాడారు. గతంతో వైఎస్సార్‌సీపీ పాలనలో రైతులకు చేసిన మేలును వివరించిన ఆయన.. ఈ కూటమి ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు.మా హయాంలో.. రైతులు నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించాం. రూ.21 వేల నుంచి రూ. 27 వేల దాకా వచ్చేది. పెట్టుబడి సాయం చేసి రైతులకు అండగా నిలిచాం. వైఎస్సార్‌సీపీ హయాంలో రైతే రాజు. కానీ, కూటమి ప్రభుత్వం రైతును దగా చేసింది. ఈ ప్రభుత్వం పెట్టుబడి




సాయం సాయం ఇవ్వలేదు. రైతులకు సున్నా వడ్డీ రాని పరిస్థితి నెలకొంది. గతంలో కల్తీ విత్తనాలు అమ్మితే భయపడేవారు. ఇప్పుడు సర్కారే దగ్గరుండి కల్తీ విత్తనాలు అమ్మిస్తోంది. ప్రైవేటు డీలర్లు 500 ఎక్కువ ధరకు ఎరువులు అమ్ముతున్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు లభించడం లేదని అన్నారు. మిర్చి రైతుల అవస్థలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రైతులు పండించిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి ఉందన్నారు. మిర్చి పంటకు కనీసం రూ.11 వేలు కూడా గిట్టుబాటు ధర లేదు. ఆర్బీకే వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఈ ఏడాది దిగుబడి కూడా బాగా తగ్గిపోయింది. రైతులను దళారీలకు అమ్మేసే పరిస్థితి కనిపిస్తోంది. ఎరువులను బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. జగన్ గుంటూరు పర్యటన నేపథ్యంలో భారీగా జనం తరలి వచ్చారు. మిర్చి యార్డ్ బయటకు వచ్చిన వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతుండగా .. సీఎం అంటూ నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగిపోయింది. దీంతో ఆయన ఏం మాట్లాడుతున్నారో వినిపించకుండా పోయింది. ఆపై పక్కకు వచ్చిన ప్రజల నినాదాల నడుమే మీడియాతో బిగ్గరగా మాట్లాడాల్సి వచ్చింది. ఈ క్రమంలో 'కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదు ' అని వైసిపి అధినేత జగన్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు చాలా కష్టాలు పడుతున్నారని అన్నారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదని చెప్పారు. ఏ పంటకూ గిట్టుబాటు లేకుండా పోయిందని, దీంతో రైతులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం పెట్టుబడి సాయం ఇవ్వలేదనీ, రైతులకు సున్నా వడ్డీ రాని పరిస్థితి నెలకొందని అన్నారు. మిర్చి రైతుల అవస్థలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదని జగన్ ధ్వజమెత్తారు. రైతులు పండించిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ఏడాది దిగుబడి కూడా బాగా తగ్గిపోయిందన్నారు. రైతులను దళారీలకు అమ్మేసే పరిస్థితి కనిపిస్తోందని, ఎరువులను బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరవాలని జగన్ అన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు అండగా వైసిపి ఉద్యమిస్తుందని వైఎస్ జగన్ తెలిపారు.

## మరోమారు ఢిల్లీకి సిఎం చంద్రబాబు

- నేటి ఢిల్లీ సిఎం ప్రమాణానాఇకి హాజరు
- పనిలోపనిగా పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై చర్చ

**అమరావతి,ఫిబ్రవరి19( వెలుతురు ):**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు ఢిల్లీ వెళుతున్నారు. గురువారం ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో రాత్రికిఢిల్లీ చేరుకోనున్న ముఖ్యమంత్రి.. అక్కడ కేంద్ర మంత్రులతో కీలక భేటీలు నిర్వహించనున్నారు. ఈ భేటీలలో హోంమంత్రి అమిత్ షా, కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్, కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో చంద్రబాబు భేటీ అయ్యే ఛాన్సుంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హోంమంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులపై, అలాగే ఇతర సాయంపై చర్చించనున్నారు. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కేంద్ర సహాయం పొందేందుకు ఈ భేటీ ఎంతో కీలకంగా మారనుంది. రాష్ట్రంలో జరుగుతున్న పలు ప్రాజెక్టులను వేగవంతంగా అమలు చేసేందుకు నిధుల విడుదల చేయాలని అమిత్ షాతో ముఖ్యమంత్రి సమాలోచనలు చేయనున్నారు. దీంతోపాటు ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ కానున్నారు. ఈ భేటీలో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి నిధుల విడుదల అంశంపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలను 17,500 క్యూసెక్కుల నీటి తరలింపు సామర్థ్యంతో నిర్మించేందుకు అవసరమైన ఆర్థిక సాయంపై అభ్యర్థన చేయనున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కూడా భేటీ కానున్నారు. ఈ



భేటీలో ముఖ్యంగా మిర్చి రైతుల సమస్యలపై చర్చ జరగనుంది. ఇటీవల మిర్చి ధర పతనం కారణంగా ఆ రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి ఈ సమస్యపై కేంద్రం నుంచి సాయం కోరనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఇప్పటికే పలు మార్లు కేంద్రానికి లేఖలు రాసి, రైతులకు సరైన ధరలు, ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. ఈ సమావేశాలు ముగించుకున్న తర్వాత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 20వ తేదీ రాత్రి తిరిగి అమరావతికి చేరుకోనున్నారు. ఈ సమావేశాలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ఎంతో కీలకం కానున్నాయి. ముఖ్యమంత్రి ఢిల్లీ కార్యక్రమం తర్వాత అమరావతికి చేరుకుని, అక్కడి ప్రభుత్వ కార్యాలయాల పనులు, తదితర కార్యక్రమాలకు సంబందించిన ఆదేశాలు ఇవ్వనున్నారు. దీంతో ఈ ఢిల్లీ పర్యటన రాష్ట్ర ప్రజలకు చాలా ఉపయోగకరంగా మారే అవకాశం ఉందని ఆయా వర్గాలు అంటున్నాయి.

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

- కాళ్లకు సంకెళ్లు..చేతులకు బేడీలు
- వీడియోను విడుదల చేసిన ఎలన్ మస్క్



**వాషింగ్టన్,ఫిబ్రవరి19( వెలుతురు ):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చిన తరవాత భారతీయులను అక్రమ వలసదారులుగా ముద్రవేసి తిరిగి పంపిన దారుణానికి సంబంధించిన వీడియోని వైట్ హౌస్ విడుదల చేసింది. విమానం ఎక్కే ముందు వలసదారులకు సంకెళ్లు వేయడాన్ని వీడియోలో చూడవచ్చు. 41 సెకన్ల వీడియోను ఎక్స్ సిఈఓ ఎలెన్ మస్క్ తన ఖాతాలో షేర్ చేస్తూ.. 'హహా వావ్' అనే వ్యాఖ్య చేశారు. చేతులు, కాళ్ళు కట్టి వలసదారులను బందీలుగా ఉన్నట్లుగా, కఠినంగా తనిఖీ చేస్తున్నట్లు వీడియోలో ఉంది. మానవ హక్కులను పూర్తిగా ఉల్లంఘించే షాకింగ్ దృశ్యాలు బయటకు వచ్చాయి. ట్రంప్ వలసదారులను బహిష్కరించే విధానానికి వ్యతిరేకంగా అనేకచోట్ల నిరసనల జరుగుతున్న నేపథ్యంలో ఈ వీడియోను విడుదల చేశారు. అదే సమయంలో ట్రంప్ ప్రభుత్వం 300 మందికి పైగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించింది. బహిష్కరించబడిన వారిలో ఎక్కువ మంది ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, చైనా వంటి దేశాల నుండి వచ్చారు. వారి మొబైల్ ఫోన్లు, పాస్‌పోర్ట్‌లు జప్తు చేయబడ్డాయి. వారిని పనామాలో నిర్బంధంలో ఉంచారు. నివేదికల ప్రకారం, పనామాను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ ఒత్తిడి వ్యూహంలో భాగంగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించారు. భారతదేశంతో సహా ఆసియా దేశాల నుండి వలస వచ్చిన వారిని అమెరికా బహిష్కరిస్తున్నందున, తాత్కాలిక ఆశ్రయాన్ని సిద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కోస్టారికా మంగళవారం అధికారికంగా ప్రకటించింది. మొదటి దశలో 200 మంది ప్రయాణికులతో కూడిన విమానం బుధవారం దేశంలోని జువాన్ శాంటామారియా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటుంది.

# కుంభమేళాతో అయోధ్య, వారణాసిలకు తాకిడి

- భారీగా తరలివస్తున్న భక్తులతో జనసంద్రం
- అయోధ్య రామాలయ పనులకు తీవ్ర అంతరాయం



**అయోధ్య, ఫిబ్రవరి19( వెలుతురు):**
మహాకుంభమేళా సందర్భంగా వారణాసి, అయోధ్య రామమందిరానికి భక్తుల తాకిడి భారీగా పెరిగింది. దీంతో ఈ రెండు నరగాల్లో వాహన రాకపోకలు కూడా ఇబ్బందిగా మారాయి. కుంభమేళా తిరుగు ప్రయాణంలో భక్తులు అయోధ్య, వారణాసిలను దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలో అయోధ్య రామమందిరం నిర్మాణ పనులు ఆగిపోయాయని కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. రామాలయ నిర్మాణ పనులు 25 రోజులుగా ఆగిపోయినట్లు ఆయన తెలిపారు. మార్చి నెలలో పూర్తి కావాల్సిన పనులు జూన్ నాటికి అవుతాయని నృపేంద్ర వెల్లడించారు. అయోధ్యలోని రామ జన్మభూమి సముదాయంలో జరుగుతున్న ఆలయ నిర్మాణ పనులపై నృపేంద్ర మిశ్రా నేతృత్వంలో రెండు రోజులుగా సమావేశాలు జరుగుతున్నాయి. నిన్న(మంగళవారం) మె?దటి రోజు జరిగిన సమావేశంలో ఆలయానికి సంబంధించి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు నృపేంద్ర తెలిపారు. ఆయన నిర్మాణాలు పరిశీలించామని, అలాగే కొన్ని కొత్త ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. మహాకుంభమేళా సందర్భంగా అయోధ్య బాల రాముడి దర్శనార్థం వస్తున్న భక్తుల సౌకర్యార్థం ఆలయ దర్శన, నిష్క్రమణ ద్వారాలను విస్తరించాలని ప్రణాళికలు రూపొందించినట్లు నృపేంద్ర తెలిపారు. దీనికి సంబంధించి నిర్మాణ కమిటీలోని ముఖ్య సభ్యులందరూ నేడు ఆలయాన్ని పరిశీలించి చర్యలు చేపడతారని చెప్పారు. అలాగే ఎంపిక చేసిన ప్రాంతాల్లో భక్తుల బూట్లు, చెప్పులు ఉంచేందుకు ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. రామ జన్మభూమి సముదాయంలోని 11వ నంబర్ గేట్ నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభ మయ్యాయని, అయితే భక్తుల తాకిడి వల్ల గేట్ నంబర్ 3 పనుల పూర్తి ప్రస్తుతం సాధ్యం కాదని చెప్పారు. అయితే ప్రస్తుతం మహాకుంభమేళాకు భక్తుల తాకిడి కొంతమేర తగ్గినందున ఇప్పటికే సిద్ధం చేసిన తులసీదాస్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని నిర్ణయించినట్లు నృపేంద్ర తెలిపారు. మరోవైపు జూన్ నాటికి ఆలయ నిర్మాణ పనులు పూర్తవుతాయని, సెప్టెంబర్ నాటికి ప్రాకార నిర్మాణం పూర్తవుతుందని నిపేంద్ర వెల్లడించారు. కాగా, నేడు జరిగే సమావేశంలో మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# సికింద్రాబాద్ పాస్‌పోర్టు ఆఫీస్‌కు మాజీ సీఎం

- పాస్‌పోర్టు రెన్యువల్ కోసం వెళ్లిన కేసీఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి19( వెలుతురు):**



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయానికి వెళ్లారు. బుధవారం ఉదయం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి తన సతీమణితో కలిసి కేసీఆర్ పాస్‌పోర్టు ఆఫీసు వచ్చారు. తన పాస్‌పోర్టును రెన్యూవల్ చేసుకోనున్నట్లు తెలుస్తోంది. డిప్లమాటిక్ పాస్‌పోర్టును సబ్‌మిట్ చేసి సాధారణ పాస్‌పోర్టును తీసుకునేందుకు కేసీఆర్ పాస్‌పోర్టు కార్యాలయానికి వచ్చారని అధికార వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్‌తో పాటు సతీమణి, జోగినపల్లి సంతోష్ ఆఫీస్‌లోకి వెళ్లారు. దాదాపు అరగంట పాటు రెన్యూవల్ ప్రాసెస్ జరిగింది. పాస్‌పోర్టు రెన్యూవల్ అనంతరం కేసీఆర్ పాస్‌పోర్టు ఆఫీసు నుంచి నందినగర్‌లోని నివాసానికి బయలుదేరి వెళ్లారు. కాగా.. త్వరలో మాజీ సీఎం అమెరికాకు వెళ్తారనే ప్రచారం జోరుగా జరుగుతున్న వేళ కేసీఆర్ పాస్‌పోర్టు రెన్యూవల్ చేసుకోవడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. పాస్ట్‌పోర్టు తీసుకున్న తర్వాత నెలా, రెండు నెలల్లో అమెరికా ప్రయాణం ఉంటుందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే పది సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు కానీ, సీఎం అవకముందు కూడా కేసీఆర్ అమెరికా గడప దొక్కిన దాఖలాలు లేవు. మనవడు హిమాన్షు అమెరికాలో ఉన్నతవిద్యాభ్యాసం అభ్యసిస్తున్న నేపథ్యంలో అక్కడకు వెళ్తారని, రెండు నెలల పాటు అక్కడే కేసీఆర్ ఉంటారనే ప్రచారం జరుగుతోంది.

# గ్రేటర్ లో వస్తే... తిష్ట వేస్తున్నారంతే....

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ( వెలుతురు)**
గ్రేటర్ అధికారుల తీరు ఎప్పుడూ చర్చనీయాంశమే. ఏదో ఒక ఫ్రాండ్ బయటికి వస్తూనే ఉంటుంది. దీనికి ఏ స్థాయి అధికారి అయినా అతీతం కాదన్న టాక్ వినిపిస్తోంది. బల్దియా ఆఫీసర్లు నగరవాసులకు వసతులు కల్పించడం, సేవలు అందించడం ఏమో గానీ..ఫుల్ జల్సా చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గ్రేటర్కి వచ్చారంటే చాలు ఏసీ క్యాబిన్..కాస్ట్ లీ ఫోన్లు..ఏసీ కార్లు కావాలంటూ డిమాండ్ చేస్తున్నారట. ప్రభుత్వ కార్లను సొంతకార్లలాగా వాడుకుంటున్నారన్నట. గ్రేటర్ లిమిట్స్‌లోనే కాదు సిటీ పరిధి దాటి వెళ్లినప్పుడు కూడా ప్రభుత్వ కార్లనే వాడుతున్నారు. ప్రతిరోజు 50 కిలోమీటర్లు తిరగకపోయినా 100 కిలోమీటర్లకుపైగా తిరిగినట్లు డీజిల్ కూపన్లు యూజ్ చేస్తున్నట్లు అలిగేషన్స్ వస్తున్నాయి.గడపదాటకపోయిన మేయర్, డిప్యూటీ మేయర్ల వాహనాలకు కూడా వందల లీటర్ల డీజిల్ వాడుతున్నట్లు లెక్కలు చూపుతున్నారట. ప్రతి రోజు 15 లక్షల రూపాయలకుపైగా డీజిల్ ఖర్చు చూపెడుతున్నారని బల్దియా కిందిస్థాయి సిబ్బందే చెప్తున్నారు. హాలీడే రోజు కూడా డీజిల్ ఖర్చు అవుతున్నట్లు లెక్కలు చూపుతున్నారట బల్దియా ఆఫీసర్లు.ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్న డబ్బులను బల్దియా అధికారులు నీరులా ఖర్చు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అవసరం ఉన్నా లేకపోయినా డిపార్ట్మెంట్ కాకపోయినా గ్రేటర్ లో తిష్ట వేస్తున్న కొంతమంది ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారట.ఒకసారి బల్దియాకు వచ్చారంటే చాలు ఏసీ క్యాబిన్లు, వేల రూపాయల ఫోన్లు, లక్షల రూపాయల విలువ చేసే కార్లు కావాల్సిందే అంటూ తమ కోరికల చిట్టా విప్పుతున్నారట. బల్దియాలో కార్లతో పాటు ప్రైవేటు కార్లు దాదాపు 750 వరకు ఉన్నాయి. వీటి కోసం ప్రతి నెల కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఉన్నతాధికారులకు ఇన్నోవాలు..స్కార్పియోలు..బొలెరోలు ఉన్నాయి. వీటికి ఆయా




విభాగాల అధికారులకు 200 నుంచి 280 లీటర్ల డీజిల్ ప్రతి నెల సమకూరుస్తుందిగ్రేటర్ ఇందులో చాలామంది ఇంటికి ఆఫీసుకు మాత్రమే కార్లను వాడుతుంటారు. అందుకోసం వారు ప్రతి రోజు 30 నుంచి 50 కిలోమీటర్లలోపు మాత్రమే తిరుగుతారు.కానీ 100 కిలోమీటర్ల దూరం తిరిగినట్లుగా డీజిల్ కూపన్స్ వాడుతున్నారట. అయితే తిరిగిన కిలోమీటర్ల రీడింగ్ బట్టి కాకుండా..అధికారులు చెప్పే కిలోమీటర్ల లెక్కకే డీజిల్ ఇవ్వడంతో అక్రమాలు జరుగుతున్నాయట. ఎన్ని కిలోమీటర్లు తిరిగారు అని క్యాలిక్యులేటెడ్‌గా ఇష్టం వచ్చినట్లు డీజిల్ కూపన్లు జారీ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. బల్దియా సమకూర్చిన ఈ కార్ల సౌకర్యాన్ని కొంతమంది అధికారులు తమ టూర్లకు వెళ్లేందుకు కూడా వాడుకుంటున్నారట.ఇక గ్రేటర్ మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్‌కు కూడా ప్రతినెలా 1000 లీటర్ల డీజిల్ వరకు వాడుకునే అవకాశం ఉంది. అయితే ఇందులో ఐఏఎస్ అధికారులు సరైన పద్ధతుల్లో వాహనాలను వాడుతున్నప్పటికీ.. మేయర్ డిప్యూటీ మేయర్లు ఎక్కడికి తిరగకపోయినా ఫుల్ డీజిల్ కూపన్లను యూజ్ చేస్తున్నట్లుగ్రేటర్ లో టాక్ వినిపిస్తోంది.ఎన్నికల సమయంలో మోడల్ కూడా కండక్ట్ అమల్లో ఉన్న రోజుల్లో కూడా ..ఈ ప్రజాప్రతినిధులు 800 నుంచి 900 లీటర్ల డీజిల్ యూజ్ చేసినట్లుగా లెక్కలు చెబుతున్నాయి. మేయర్, కమిషనర్ పేషీల్లో పనిచేస్తున్న కిందిస్థాయి అధికారులకు కూడా కారు సౌకర్యం కల్పించడం చర్చనీయాంశం అవుతోంది.ఇక నగర పౌరుల సేవల కోసం కేటాయించిన కార్లను కొంతమంది అధికారులు తమ కుటుంబ అవసరాల కోసం వాడుకుంటున్నారన్నట. ఆ కార్లతో ఔటర్ రింగ్ రోడ్డు దాటి జిల్లాల్లో కూడా తిరిగిన అధికారులు ఉన్నారట. సెలవు రోజుల్లోనే కాదు వర్కింగ్ డేస్‌లో కూడా సిటీ లిమిట్ దాటి తిరుగుతున్నారట. గ్రేటర్ కార్లకు వేరే జిల్లాల్లో ఓవర్ స్పీడ్, రాంగ్ పార్కింగ్, సిగ్నల్ జంపింగ్ చలాన్లు క్రియేట్ అవుతున్నాయంటే..అధికారులు ఏ రేంజ్‌లో కార్లను మిస్ యూస్ చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.ఇంతటితో మాత్రమే ఆగకుండా కొంతమంది అధికారులు బల్దియాకు రాగానే తమ సొంత కారును అద్దె కారుగా మార్చుకుంటున్నారు. గ్రేటర్లో పనిచేసినన్నీ రోజులు ఆ కారుకు ఎంచక్కాగా అద్దె రూపంలో డబ్బుల్ని తమ జేబులో వేసుకుంటున్నారు. వీటిన్నింటిని గుర్తించిన కమిషనర్ ఇలంభరితి పూర్తి డిటేయిల్స్ ఇవ్వాలని అధికారులకు నోటీసులు ఇచ్చారు. అయితే ఆఫీసర్లు ఇచ్చే వివరాలు ఆధారంగా బల్దియా కమిషనర్ ఎలా స్పందించబోతున్నారన్నది ఉత్కంఠ రేపుతోంది.

# జిల్లాలో వైద్య సేవలు అంకిత భావంతో అందించాలి

- జాతరలు, పుష్కరాల్లో భక్తులకు విస్తృతంగా సేవలు అందించాలి.
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్

**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి19( వెలుతురు):**
వెనుకబడిన అటవీ జిల్లాలోని దళిత గిరిజనులు పేద ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని, మహాశివరాత్రి, సరస్వతి నది పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం వచ్చే భక్తులకు విస్తృతంగా అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్ అదేశించారు. బుధవారం ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని, గూగుల్ టైం పాండ్ ఫోటోలను అందరూ గ్రూపులోపెట్టాలని సూచించారు, ప్రతిరోజు వాటిని పరిశీలించడం జరుగుతుందని తెలియజేశారు ఆసుపత్రులకు వచ్చి రోగులకు సరియైన చికిత్స అందించి నమ్మకాన్ని పెంపొందించాలని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలను ఫస్ట్ టైమ్ మినిస్టర్ లో నమోదు చేసుకోవాలని వారికి అన్ని విధములైనటువంటి సేవలను అందించి ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీ కి వచ్చినట్లు చూడాలని తెలియజేశారు, వారికి సాధారణ కానుపు జరుగునట్లు చూడాలన్నారు ఐఎమ్ఆర్,ఎంఎంఆర్ రేటును తగ్గించాలన్నారు చిన్నపిల్లలకు ఇచ్చినటువంటి వ్యాధి నిరోధక టీకాలు 100% ఉండాలని తెలియజేశారు క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించాలని క్షయ వ్యాధిని నమోదు చేయడంలో వెనకబడి ఉన్నామన్నారు, ఇది పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశించినారు ఎన్ సి డి,డయాబెటిక్ హైపర్టెన్షన్ కేసులను గుర్తించి వారికి క్రమం తప్పకుండా మందులు అందించాలని తెలియజేసినారు పాలిటివ్ కేర్ పేషెంట్ వద్దకు వెళ్లి ఏ విధముగా సర్వీస్ ఇస్తున్నారు అడిగి తెలుసుకున్నారు 104,108, సేవలు ప్రజలకు అందుబాటులో తెలియజేశారు త్వరలో రాబోతున్నటువంటి మహాశివరాత్రి జాతర మరియు మే లో12 రోజులపాటు జరగనున్న సరస్వతి పుష్కరాలు విజయవంతగా మెడికల్ క్యాంపులుప్లాన్ చేయాలని ఆదేశించారు. కావలసిన యాక్షన్ ప్లాన్ ప్రిపేర్ చేయాలని ఆదేశించారు, టీబి , ఎన్ సి డి, దయాబెటిక్ హైపర్ టెన్షన్, తక్కువగా ఉన్నటువంటి పీహెచ్సీల వారీగా ఎంఓ లను రివ్యూ చేసి పర్ఫామెన్స్ఇంప్రూవ్ చేయాలని ఆదేశించినారు, ప్రతి పీహెచ్సీలలో సబ్ సెంటర్లలో అంగన్వాడి సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలియజేశారు పీహెచ్సీ ల్యాండ్స్, సబ్ సెంటర్ లాండ్స్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూచించినారు. ప్రతి పి హెచ్ సి బయో మెడికల్ వేస్ట్ కు అనుసంధానమై ఉండాలని తెలియజేశారు ఎప్పటికప్పుడు డేటు అయిపోయినటువంటి మందులను డిస్పోస్ చేయాలని ఆదేశించినారు ఆశాల యొక్క జాబ్ చార్ట్ ను ఆశలకు తెలియచేయాలిఅని సూచించినారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ క్రింద ప్రతి యొక్క పి హెచ్ సి, సి హెచ్ సిలు నమోదు చేసుకోవాలని తెలియజేసినారు 24 లి 7 ఆస్పత్రులలో ఇద్దరూ డాక్టర్లు ఉండాలని అందుకు కావలసిన ఏర్పాట్లను చూడాలని ఆదేశించినారు, కన్స్ట్రక్షన్స్ ఇష్యూస్ జాస్ మీటింగ్లో రేస్ చేయాలి అన్నారు, ప్రతి పిహెచ్సిలో సబ్ సెంటర్లలో జాయింట్ అకౌంట్ మెయింటెన్ చేయాలి అన్నారు, ప్రతి పీహెచ్సీల ఉన్నటువంటి ఆర్ ఎం పి లు ప్రథమ చికిత్స కేంద్రము అని బోర్డు పెట్టాలని తెలిపారు, ఆర్ ఎం పి ల యొక్క వివరాలు నిర్దేశించిన నటువంటి ఫార్మేట్లో ఆఫీసుకు అందించాలని ఆదేశించినారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్, పి ఓ లు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్ , ఎం ఓ లు,డెమో శ్రీదేవి, డి పి హెచ్ ఎన్ ఓ శౌరిల్లమ్మ, సపోర్టింగ్ స్టాఫ్ మొదలగు వారు పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యం శాఖ అధికారుల రివ్యూ మీటింగ్ 17-.02- 25 డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ నందు నిర్వహించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని, గూగుల్ టైం పాండ్ ఫోటోలను అందరూ గ్రూపులోపెట్టాలని సూచించారు, ప్రతిరోజు వాటిని పరిశీలించడం జరుగుతుందని తెలియజేశారు ఆసుపత్రులకు వచ్చి రోగులకు సరియైన చికిత్స అందించి నమ్మకాన్ని పెంపొందించాలని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలను ఫస్ట్ టైమ్ మినిస్టర్ లో నమోదు చేసుకోవాలని వారికి అన్ని విధములైనటువంటి సేవలను అందించి ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీ కి వచ్చినట్లు చూడాలని తెలియజేశారు, వారికి సాధారణ కానుపు జరుగునట్లు చూడాలన్నారు ఐఎమ్ఆర్,ఎంఎంఆర్ రేటును తగ్గించాలన్నారు చిన్నపిల్లలకు ఇచ్చినటువంటి వ్యాధి నిరోధక టీకాలు 100% ఉండాలని తెలియజేశారు క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించాలని క్షయ వ్యాధిని నమోదు చేయడంలో వెనకబడి ఉన్నామన్నారు, ఇది పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశించినారు ఎన్ సి డి,డయాబెటిక్ హైపర్టెన్షన్ కేసులను గుర్తించి వారికి క్రమం తప్పకుండా మందులు అందించాలని తెలియజేసినారు పాలిటివ్ కేర్ పేషెంట్ వద్దకు వెళ్లి ఏ విధముగా సర్వీస్ ఇస్తున్నారు అడిగి తెలుసుకున్నారు 104,108, సేవలు ప్రజలకు అందుబాటులో తెలియజేశారు త్వరలో రాబోతున్నటువంటి మహాశివరాత్రి జాతర మరియు మే లో12 రోజులపాటు జరగనున్న సరస్వతి పుష్కరాలు విజయవంతగా మెడికల్ క్యాంపులుప్లాన్ చేయాలని ఆదేశించారు కావలసిన యాక్షన్ ప్లాన్ ప్రిపేర్ చేయాలని ఆదేశించారు, టీబి , ఎన్ సి డి, దయాబెటిక్ హైపర్ టెన్షన్, తక్కువగా ఉన్నటువంటి పీహెచ్సీల వారీగా ఎంఓ లను రివ్యూ చేసి పర్ఫామెన్స్ఇంప్రూవ్ చేయాలని ఆదేశించినారు, ప్రతి పీహెచ్సీలలో సబ్ సెంటర్లలో అంగన్వాడి సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలియజేశారు పీహెచ్సీ ల్యాండ్స్, సబ్ సెంటర్ లాండ్స్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూచించినారు. ప్రతి పి హెచ్ సి బయో మెడికల్ వేస్ట్ కు అనుసంధానమై ఉండాలని తెలియజేశారు ఎప్పటికప్పుడు డేటు అయిపోయినటువంటి మందులను డిస్పోస్ చేయాలని ఆదేశించినారు ఆశాల యొక్క జాబ్ చార్ట్ ను ఆశలకు తెలియచేయాలిఅని సూచించినారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ క్రింద ప్రతి యొక్క పి హెచ్ సి, సి హెచ్ సిలు నమోదు చేసుకోవాలని తెలియజేసినారు 24 * 7 ఆస్పత్రులలో ఇద్దరూ డాక్టర్లు ఉండాలని అందుకు కావలసిన ఏర్పాట్లను చూడాలని ఆదేశించినారు, కన్స్ట్రక్షన్స్ ఇష్యూస్ జాస్ మీటింగ్లో రేస్ చేయాలి అన్నారు, ప్రతి పిహెచ్సిలో సబ్ సెంటర్లలో జాయింట్ అకౌంట్ మెయింటెన్ చేయాలి అన్నారు, ప్రతి పీహెచ్సీల ఉన్నటువంటి ఆర్ ఎం పి లు ప్రథమ చికిత్స కేంద్రము అని బోర్డు పెట్టాలని తెలిపారు, ఆర్ ఎం పి ల యొక్క వివరాలు నిర్దేశించిన నటువంటి ఫార్మేట్లో ఆఫీసుకు అందించాలని ఆదేశించినారుం ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్, పి ఓ లు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్ , ఎం ఓ లు,డెమో శ్రీదేవి, డి పి హెచ్ ఎన్ ఓ శౌరిల్లమ్మ, సపోర్టింగ్ స్టాఫ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..

- 4వేలకుగా పైగా చనిపోయిన కోళ్లు
- సమాచారం ఇచ్చినా పట్టించుకోని అధికారులు

**వనపర్తి,ఫిబ్రవరి19( వెలుతురు):**
జిల్లాలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివకేశవరెడ్డి అనే రైతుకు చెందిన కోళ్ల ఫామ్‌లో 4000 కోళ్లు మృత్యువాతపడ్డాయి. బర్డ్ ఫ్లూ వ్యాధితో ఇంత పెద్ద సంఖ్యలో కోళ్లలో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఎప్పటి లాగే బుధవారం ఉదయం రైతు శివకేశవరెడ్డి కోళ్లఫామ్‌కు వచ్చి చూడగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోయి కనిపించాయి. దీంతో వాటిని గుంతలో పోద్చేశారు. అయితే నాలు గువేళ్ల కోళ్ల మృతిపై వెటర్నరీ అధికారులకు రైతు సమాచారం ఇచ్చాడు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో రైతు ఆగ్రహం వ్యక్తం చేశాడు. కోళ్లు చనిపోవడంపై రైతు మాట్లాడుతూ.. ఇన్ని కోళ్లు చనిపోవడానికి కారణం ఏంటో చెప్పాలని.. తనకు న్యాయం చేయాలని కోరారు. బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని అనుకుంటు న్నానని.. దానిపై అధికారులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రతీసారి తనకు కోళ్లపై లాభం వచ్చేదని.. కానీ ఈసారి మాత్రం పూర్తి నష్టపోయాయనని న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు. కాగా.. 5500 కోళ్ల కెపాసిటీతో నిర్మించిన శివకేశవరెడ్డికి చెందిన కోళ్లఫామ్‌లో నాలుగువేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఈ కోళ్లను ప్రీమియర్ కంపెనీ నుంచి సాకుతున్నాడు రైతు. అయితే నిన్నటి నుంచి కోళ్లు చనిపోవడాన్ని గుర్తించిన శివకేశవ రెడ్డి కంపెనీ యాజ మాన్యానికి ఫోన్‌లో సమాచారం అందించారు. అయితే దీన్ని తేలిగ్గా తీసుకున్న కంపెనీ యాజమన్యం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రైతుకు చెప్పింది. అయితే బర్డ్ ఫ్లూగా అనుమానించిన శివకేశవరెడ్డి నిన్న చనిపోయిన 500 కోళ్లను గొయ్యి తీసి పాతిపెట్టాడు. దాదాపు 4000 కోళ్లు మృత్యువాత పడటంతో వాటిని కూడా గోతి తీసి పాతిపెట్టాడు రైతు. ఇలా వరుసగా కోళ్లు చనిపోవడంపై పశుసంవర్ధక శాఖ అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామంలో పౌల్ట్రీ రైతులు ఆందోళనకు దిగారు.



# కమాండ్ కంట్రోల్‌లోకి గుర్తు తెలియని వ్యక్తి

- సీరియస్‌గా తీసుకున్న పోలీసు అధికారులు

**వనపర్తి,ఫిబ్రవరి19( వెలుతురు):**
కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోకి (సీసీసీ) గుర్తుతెలియని వ్యక్తి ప్రవేశించడం తీవ్ర కలకలం రేపుతోంది. ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షలు నిర్వహిస్తున్న సమయంలోనే మూడుసార్లు గుర్తుతెలియని వ్యక్తి వచ్చి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. అయితే సీసీసీ సెంటర్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని గుర్తించిన పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు. టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ అంటూ ప్రచారం చేసుకుంటూ సదరు వ్యక్తి సీసీసీ సెంటర్‌లో సంచరిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు.. ఆ ఫేక్ ఉద్యోగి జ్ఞాన సాయి ప్రసాద్‌గా విచారణలో బయటపడింది. జ్ఞాన సాయి ప్రసాద్ సీసీసీ సెంటర్ ఎదురుగా ఉన్న హెూటల్లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. వ్యాపార లావాదేవీల పేరుతో గోవర్ధన్ అనే వ్యక్తి నుంచి డబ్బులు వసూలు చేసినట్లు విచారణలో తేలింది. గోవర్ధన్ నుంచి జ్ఞాన స్థాయి ప్రసాద్ మూడు లక్షలు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ముఖ్యమంత్రి ఉన్న సమయంలోనే గుర్తు తెలియని వ్యక్తి వచ్చి వెళ్లడాన్ని పోలీసు ఉన్నతాధికారులు సీరియస్‌గా తీసుకున్నారు.

# మొదటి ప్రాధాన్యత గెలుపు సాధ్యమా




**కరీంనగర్, ఫిబ్రవరి 19, ( వెలుతురు)**

పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలోని కరీంనగర్, మెదక్, నిజామాబా ద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలు ఉన్నాయి. వీటి పరిధిలో 3,41,313 మంది ఓటర్లు ఉన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గం పరి ధిలో 25,921 మంది ఓటర్లు ఉన్నారు. పట్ట భద్రుల నుంచి మొదటి ప్రాధాన్యతతో అభ్యర్థి గెలవాలంటే ఒక లక్షా 71 వేల ఓట్లు అభ్యర్థికి రావాల్సి ఉంటుంది. పట్టభద్రుల బరిలో 56 మంది అభ్యర్థులు పోటీలో ఉ న్నారు. జాతీయ, రాష్ట్ర పార్టీల నుంచి 10 మంది బరిలో ఉన్నారు. ప్రతి అభ్యర్థి తమకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓట ర్లను అభ్యర్థిస్తున్నారు. గతంలో కంటే ఈసా రి ఓట్ల సంఖ్య పెరగడంతో మొదటి ప్రాధా న్యతపై గెలవడం కత్తిమీద సామే.ఎందు కంటే కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పార్టీ అభ్య ర్థులతోపాటు పలువురు స్వతంత్ర అభ్యర్థు లు ఈ ఎన్నికలను సవాల్ గా తీసుకుని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితు లను చూస్తే అభ్యర్థుల విజయావకాశాలు రెండవ ప్రాధాన్యత ఓట్ల మీదే ఆధారపడ నుంది. మొదటి ప్రాధాన్యతలో 51 శాతం ఓట్లు రాకుంటే రెండవ ప్రాధాన్యత ఓట్లు, కింది అభ్యర్థి నుంచి లెక్కిస్తూ ఎలిమినేట్ చేస్తుంటారు. ఇలా లెక్కింపు చేస్తున్న సమ యంలో 51 శాతం దాటినవారు గెలుపొంది నట్లు ప్రకటిస్తారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో కూడా మొదటి ప్రాధాన్య తతో గెలవడం ప్రస్తుతం ఉన్న పోటీని బట్టి చూస్తే అసాధ్యమనే చెప్పవచ్చు. ఈ రెండు నియోజకవర్గాల్లో సైలెంట్ ఓటింగ్ జరిగితే మాత్రం అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత తోనే గెలుపొందే అవకాశాలు ఉన్నాయి. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు తమ అభ్యర్థుల గెలుపును సవాల్ తీసుకుని విస్తృత ప్రచారం చేస్తుండడంతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సాధారణ ఎన్నికల ప్రచారాన్ని మరిపిస్తున్నది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగ ర్ ఉమ్మడి జిల్లా ఓటర్ల పాత్ర కీలకం కానుం ది. దాదాపు సగం ఓట్లు ఉమ్మడి జిల్లా పరిధిలోనే ఉన్నాయి. ఇందులో జగిత్యాల జి ల్లాలో 35,281 ఓట్లు, పెద్దపల్లి జిల్లాలో 31,037 ఓట్లు, కరీంనగర్ జిల్లాలో 71,545 ఓట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 22,397 ఓ ట్లు ఉన్నాయి. ఇక్కడి ఓట్లే కీలకం కానుండ దంతో అభ్యర్థులు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ను కలియ తిరుగుతూ ఆత్మీయ సమ్మేళనా లు నిర్వహిస్తూ విస్తృత ప్రచారం చేస్తు న్నారు.

# ఖమ్మంలో చర్చి ఫాదర్ 100 కోట్ల స్కామ్




**ఖమ్మం, ఫిబ్రవరి 19, ( వెలుతురు)**

ఖమ్మంలోని ఓ చర్చి పాస్టర్ బాబు జంగాల ప్రకాష్ సాయంతో ప్రజలకు దగ్గర అయ్యారు. ఆయన సాయంతో పలు ప్రాంతాలకు చెందిన క్రిస్టియన్‌లను మెటా ప్లస్‌లో భాగస్వాములు చేశారు. కంపెనీ నిర్వాహకుడిగా చెప్పుకున్న నవీన్‌కు పాస్టర్ బాబు జంగాల ప్రకాష్ సమీప బంధువు కావడంతో వాళ్ల పని సులువు అయింది. ఇన్వెస్ట్ మెంట్ చేస్తే రోజూ 1 పర్సంట్ ప్రాఫిట్ వస్తుందని ప్రచారం చేశారు. నెలలో 20 రోజులు అమౌంట్ వస్తుందని నమ్మించారు. 1లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే 10 నెలల్లో డబుల్ అమౌంట్ వస్తుందని చెప్పారు.కంటిన్యూగా పెట్టుబడి పెట్టిన వారికి దుబాయ్, గోవా ట్రిప్పులకు తీసుకెళ్తామని ఆఫర్లు చేశారు. దీంతో స్థానికులు భారీగా పెట్టుబడులు పెట్టారు. ఇన్వెస్ట్ చేయడమే తప్పా.. ఇన్ కమ్ రావడంలో లేదని గ్రహించారు. దీనిపై మెటాప్లస్ నిర్వాహకులను ప్రశ్నించారు. క్వశ్చన్ చేస్తే రౌడీలతో బెదిరించారని చెబుతున్నారు బాధితులు. దీంతో సైబర్ క్రైమ్ పోలీసులను బాధితులు ఆశ్రయించగా మెటాప్లస్ నిర్వాహకుల మోసం బయటపడింది. ఏకంగా 100 కోట్ల రూపాయలు దోచేశారని తేలింది. ఇదిలా ఉంటే.. కడప జిల్లా డ్వాక్రా గ్రూపులో ఆర్ పీ చేతివాటం చూపించారు. బినామీ పేర్లతో 10 లక్షల రూపాయలు దోపిడీ చేసినట్లు సమాచారం. న్యాయం కోసం ఎమ్మెల్యేని కలిశారు బాధితులు. తమ పొదుపు డబ్బులు తమకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారుల ముందే డ్వాక్రా సభ్యులను దుర్భాషలాడుతూ దాడికి దిగాడు ఆర్.పీ. వన్ టౌన్ పీఎస్ లో ఆర్ పీ పై ఫిర్యాదు చేశారు డ్వాక్రా మహిళలు.

# పాక్ బలూసచిస్తాన్‌లో కిరాతకం

- ఏడుగురిని వరుసగా నిలబెట్టి కాల్చిన దుండగుడు

**లాహోర్,ఫిబ్రవరి19( వెలుతురు ):**



పాకిస్థాన్ లో దారుణం చోటుచేసుకుంది. ఓ దుండగుడు పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన ఏడుగురిని వరుసగా నిలబెట్టి కాల్చి చంపాడు. బలూచిస్థాన్‌లోని రక్నీలో ఈ ఘటన చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన 45 మంది బస్సులో ప్రయాణిస్తున్నారు. ఆ సమయంలో ఓ దుండగుడు బస్సు ఆపి టైర్లలోని గాలి తీసేశాడు. వాహనంలోకి ప్రవేశించి.. అందరినీ గుర్తింపుకార్డులు చూపించాలని డిమాండ్ చేశాడు. అనంతరం ఏడుగురుని బస్సు నుంచి కిందికి దింపి.. వరుసగా నిలబెట్టి కాల్చి చంపేశాడు. ఈ దాడిని తామే చేసినట్లు ఇప్పటివరకు ఏ సంస్థ ప్రకటించలేదని అక్కడి సీనియర్ ప్రభుత్వాధికారి తెలిపారు. ఇటీవల పాక్ సైన్యంపై బలోచ్ లిబరేషన్ ఆర్మీ భారీ ఆత్మహుతి దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఆరుగురు సైనికులు మరణించారని ఇస్లామాబాద్ పేర్కొనగా.. 47 మందిని మట్టుబెట్టామని బలోచిస్థాన్ తెలిపింది.

# దళపతి సింహగర్జనేనా

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ( వెలుతురు)**



రెండు దశాబ్దాలకు పైగా ఉమ్మడి రాష్ట్రంలోనూ.. ఇప్పుడు తెలంగాణలోనూ ఆయన సెంట్రిక్‌గానే పాలిటిక్స్ నడుస్తూ వచ్చాయి. కేసీఆర్ పేరు తలవని రోజంటూ లేకుండా రాజకీయాలు నడిచాయి. అయితే ఏడాది క్రితం జరిగిన ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ మౌనంగా ఉండటం కొన్నాళ్లుగా హాట్ టాపిక్‌గా మారింది. మధ్య మధ్యలో అప్పుడప్పుడు..తనను కలిసిన నేతలు, కార్యకర్తలతో కేసీఆర్ మాట్లాడిన మాటలు ట్రెండింగ్ అవుతూనే ఉన్నాయి.అయితే సార్ మౌ నం ఇక వీడినట్లేనన్న టాక్ గులాబీదళంలో విన్పిస్తోంది.. పొలిటికల్‌గా ఫుల్ యాక్టీవ్ కాబోతున్నారన్న చర్చ గత కొంతకాలం కొనసాగుతూ ఉంది. సరిగ్గా ఇదే టైమ్‌లో కేసీఆర్ బర్త్ డే చాలా గ్రాండ్‌గా నిర్వహించారు గులాబీసైనికులు. గతంలో ఎప్పుడూ లేనట్లుగా తెలంగాణ భవన్‌లో సంబరాలు హోరెత్తాయి. ఎర్రవెల్లిలోని గులాబీ బాస్ వ్యవసాయ క్షేత్రానికి అభిమానులు, కార్యకర్తలు పోటెత్తారు. బర్త్ డే తర్వాత సరిగ్గా వన్ డే గ్యాప్‌లోనే బీఆర్ఎస్ కార్యవర్గ సమావేశానికి ప్లాన్ చేశారు కేసీఆర్.. తెలంగాణ భవన్‌లో నిర్వహించే మీటింగ్‌కు రాష్ట్ర కార్యవర్గం, జిల్లాల అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో పాటు మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇంచార్జులు హాజరుకానున్నారు. లోక్‌సభ పోల్స్‌లో ఘోర ఓటమి తర్వాత.. గులాబీ బాస్ నిర్వహిస్తున్న పార్టీ కార్యవర్గం సమావేశం ఇదే.ఈ భేటీలో భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు వెల్లడిస్తారని టాక్. పార్టీకి జోష్‌నిచ్చేలా కేసీఆర్ భారీ ప్రణాళికతో రంగంలోకి దిగబోతున్నారని చర్చించుకుంటున్నారు గులాబీ నేతలు. ఈ నెలాఖరులో సభ పెట్టాలనుకుంటున్నామని ఇప్పటికే జహీరాబాద్ కార్యకర్తల సమావేశంలో చెప్పారు కేసీఆర్. అయితే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 27తో ముగియన్నాయి. ఫిబ్రవరి 28న లేకపోతే మార్చి ఫస్ట్ వీక్‌లో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారట గులాబీ బాస్. అంతే కాదు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుల నియామకంతో పాటు పార్టీ మారిన పది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఇంచార్జుల నియామకం కూడా చేయనున్నారట. రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా రీషఫ్లింగ్ చేయాలని భావిస్తున్నారట. పొలిట్ బ్యూరోలో కొత్తవారికి అవకాశం కల్పించే ఆలోచన కూడా చేస్తున్నారట. యంగ్ లీడర్లకు పార్టీ పదవులు ఇస్తే రాబోయే నాలుగేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం మీద గట్టిగా పోరాడుతారని ప్లాన్ చేస్తున్నారట కేసీఆర్.మార్చి ఫస్ట్ వీక్‌లో నిర్వహించే సభలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ప్లాన్ చేస్తున్నారట కేసీఆర్. జనగామ, గజ్వేల్, కామారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎక్కడో ఓ చోట సభ పెట్టాలని అనుకుంటున్నారట. కామారెడ్డిలో బీసీ సింహగర్జన పెట్టాలనుకున్నప్పటికీ కాంగ్రెస్ సర్కార్ రీసర్వే అంటూ స్టేట్‌మెంట్ ఇవ్వడంతో బీఆర్ఎస్ కాస్త ఆలోచనలో పడ్డట్లు టాక్ వినిపిస్తోంది.అయితే రైతుల సమస్యలపై ప్రత్యేకంగా ఓ సభ నిర్వహించి రేవంత్ ప్రభుత్వ వైఫల్యాలను ఎక్స్‌పోజ్ చేయాలని డిసైడ్ అయ్యారట. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి వచ్చే ఏప్రిల్ 27కు 25ఏళ్లు పూర్తి చేసుకోనుంది. ఈ నేపథ్యంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను గ్రాండ్‌గా నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారట. దాంతో క్యాడర్‌లో ఫుల్ జోష్ నింపి..ఇకపై జిల్లాల పర్యటనలు, సమస్యలపై ఎప్పటికప్పుడూ స్పందిస్తూ జనంలోనే ఉండాలని భావిస్తున్నారట గులాబీ బాస్.అయితే అధికారం కోల్పోయిన జరుగుతున్న పార్టీ విస్తృత స్థాయి సమావేశంపై ఆసక్తి కొనసాగుతోంది. కేసీఆర్ మళ్లీ రాజకీయంగా యాక్టీవ్ కానున్నారని..కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడేందుకు బీఆర్ఎస్ క్యాడర్‌ను సిద్ధం చేస్తారని అంటున్నారు. ఎన్నికల్లో ఓటమి చెందినా క్షేత్రస్థాయిలో బలంగా ఉండటం.. స్థానిక సంస్థల ఎన్నికలు రానుండడంతో పార్టీని బలోపేతం చేసే యోచనలో గులాబీ అధినేత ఉన్నారట. కార్యవర్గ భేటీ తర్వాత ప్రెస్‌మీట్ పెట్టి కేసీఆర్ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తారని అంటున్నారు గులాబీ పార్టీ నేతలు.మార్చిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సెషన్ కంటే ముందే ఓ భారీ బహిరంగ సభ ద్వారా పబ్లిక్‌లోకి వెళ్లాలని భావిస్తున్నారట కేసీఆర్. ఇక బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజు శాసనసభకు వెళ్లి ఆ తర్వాత నిత్యం ప్రజల్లోనే ఉండాలని..ముఖ్యంగా రైతుల సమస్యల మీద ఫోకస్ పెట్టాలని అనుకుంటున్నారట. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనకు..ఇప్పుడున్న పరిస్థితులను వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను క్యాష్ చేసుకోవాలని చూస్తున్నారట. గులాబీ దళపతి వ్యూహమేంటి..భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుందనేది చూడాలి మరి.

# భయమా - వ్యూహమా..కారణాలేంటి

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ( వెలుతురు)**




రెండు దశాబ్దాలుగా తెలంగాణలో రాజకీయాలను శాసించిన పార్టీ బీఆర్ఎస్. ఆ పార్టీ అధినేత కేసీఆర్. గత ఎన్నికల ఫలితాల నుంచి మౌన వ్రతంలో ఉన్నారు కేసీఆర్. ఫిబ్రవరి, మార్చి నెలలో పెద్ద ఎత్తన కార్యక్రమాలు, బహిరంగ సభలతో కేసీఆర్ తన పాత రాజకీయాలను గుర్తు చేస్తారని గులాబీ నేతలు చెబుతున్నారు. అయితే సాధారణ ఎన్నికల తర్వాత తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గం, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు ఎన్నికైన ఎమ్మెల్సీల పదవీ కాలం ఈ ఏడాది మార్చి 29తో ముగియనుంది. ఈ మూడు స్థానాలకు ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 27వ తేదీన జరగనున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకువెళ్తున్నారు. నల్గొండ-ఖమ్మం- వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నరోత్తం రెడ్డి, కరీంనగర్ - మెదక్ - నిజామాబాద్- ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మల్కా కొమరయ్య, పట్టభద్రుల నియోజకవర్గానికి సి. అంజిరెడ్డిని బీజేపీ నిలబెట్టింది. కాంగ్రెస్ నుంచి కరీంనగర్- మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వి. నరేందర్ రెడ్డిని నిలబెట్టింది. వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఎవర్నీ కాంగ్రెస్ బలపరచలేదు. బీఆర్ఎస్ మాత్రం మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించలేదు. దీంతో రెండు జాతీయ పార్టీల నాయకులు-కార్యకర్తలు కోలహలంగా ప్రచారం చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నిరుత్సాహంలో ఉన్నారు.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటిస్తే ఓడిపోతామన్న భయంతో ప్రకటించ లేదా లేక ఇప్పుడు ఓడిపోతే ఆ ఓటమి ప్రభావం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందన్న అనే ఆలోచన అనే చర్చ జరుగుతోంది. అయితే రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ మాత్రం పోటీ చేయకపోవడం పట్ల గులాబీ పార్టీని ఎద్దేవా చేస్తున్నాయి. దీంతో గులాబీ కార్యకర్తలు డీలా పడుతున్నారు.

మొదటి కారణం - ఓటర్లైన నిరుద్యోగులు - పట్టభద్రుల నియోజకవర్గంలో కీలమైన ఓటర్లు నిరుద్యోగులు. చదువుకుని నిరుద్యోగంతో ఉన్న వారు ఇంకా తమపై కోపంతో ఉన్నారా అన్న ఆలోచనలో బీఆర్ఎస్ అధినేత ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో తాము నిరుద్యోగుల విషయంలో ఏం చేయలేదన్న ఆలోచనతో తమకు వారు ఓటు వేయలేదన్న విశ్లేషణలో కారు పార్టీ ఉంది. ఇప్పటికిప్పుడే వారికి తమపై కోపం పోయే అవకాశం లేదని ఆ పార్టీ అధినాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక వేళ అభ్యర్థిని ప్రకటించి ఓడిపోతే ఆ ప్రభావం పార్టీపై మరోసారి పడే అవకాశం ఉంటుంది. దీన్ని కాంగ్రెస్, బీజేపీ ఉపయోగించుకొని బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారన్న ప్రచారం చేసే అవకాశం ఉంది. అలాంటి ఛాన్స్ రెండు పార్టీలకు ఇచ్చినట్లు అవుతుందన్న భావన ఆ పార్టీలో వ్యక్తం అవుతుంది. ఇది క్యాడర్‌ను నిరుత్సాహానికి గురి చేయడమే కాకుండా, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపైన ప్రభావం చూపెడుతుందేమో అన్న ఆలోచనతోనే కేసీఆర్ ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది.

రెండో కారణం. ఉపాధ్యాయులు - తమ హయాంలో ప్రమోషన్లు, బదిలీలు, ఇంక్రిమెంట్ల విషయంలో ఉపాధ్యాయులు కొంత ఆగ్రహంతో ఉన్నట్లు బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ఉపాధ్యాయ ఎన్నికలు పార్టీ జెండా, ఎజెండా మీద జరగేవి కావు కాబట్టి ఈ ఎన్నికల్లో పాల్గొనకపోవడం, ఏ ఉపాధ్యాయ అభ్యర్థికి మద్దతు ప్రకటించకపోవడం మేలన్న ఆలోచనలో బీఆర్ఎస్ అధినాయకుడు కేసీఆర్ ఉన్నట్లు పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు. మూడో కారణం - ఈ ఎన్నికల్లో పాల్గొనే ఓటర్ల సంఖ్య- ఈ ఎన్నికల్లో కేవలం పట్టభద్రులు, ఉపాధ్యాయులు మాత్రమే పాల్గొంటారు. వీరి ఎన్నిక ప్రభావం పరిమితం. గెలిచినా, ఓడినా అది ప్రజాభిప్రాయంగా స్వీకరించలేని పరిస్థితి రాజకీయ పార్టీలది. సాధారణ ఎన్నికల్లోను, స్థానిక ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓటర్లు పాల్గొంటారు. ఆ అభిప్రాయమే ప్రజాభిప్రాయంగా కేసీఆర్ భావిస్తున్నారని, గ్రౌండ్ లెవల్‌లో ప్రభుత్వంపై ప్రజలు ఏ ఆలోచనతో ఉన్నారో స్పష్టంగా తెలిసేది స్థానిక సంస్థల ఎన్నికల్లోనే. ఆ దిశగా క్యాడర్ ముందుకు సాగాలని అంతర్గతంగా సూచించినట్లు గులాబీ నేతలు చెబుతున్నారు. మూడు కారణాల వల్లే ఈ ఎన్నికలకు బీఆర్ఎస్ ప్రాధాన్యం ఇవ్వడం లేదని తెలుస్తోంది. అయితే పార్టీలో ఆశావాహుల్లోను, క్యాడర్‌లోను కొంత నిస్తేజం అలుముకుంది. పార్టీలో రాజకీయంగా ఎదిగే అవకాశం కోల్పోతున్నామని ఎన్నికల్లో నిలబడాలన్న కోరికతో ఉన్న నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 25 ఏళ్ల పాటు పలు ఎన్నికల్లో పాల్గొని, పదేళ్లు అధికారంలో ఉండి ఇప్పుడుఈ ఎన్నికల్లో ఓటమి భయంతో ఉండటం ఏంటని నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ క్యాడర్ జోష్‌తో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంటే, తాము రోడ్లపైకి వచ్చి ఓ గులాబీ జెండా పట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందని క్యాడర్ నిరాశ వ్యక్తం చేస్తోంది. కారణాలు ఏవైనా, వ్యూహం ఏదైనా రాజకీయ పార్టీ పరీక్ష ఎదుర్కొనేది ఎన్నికల్లోనే. అలాంటి ఎన్నికలకు దూరంగా ఉండటం మాత్రం ఆసక్తికరం.

# బతుకమ్మ కుంటకు ఊపిరి

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ( వెలుతురు)**



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చెరువులు, కుంటల సంరక్షణ, పునరుద్ధరణకు హైడ్రా పలు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా బఫర్ జోన్లలో, నాళాలపై అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంతో పాటు.. చెరువులను పునరుద్ధరించే పనులు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో అంబర్‌పేటలో బతుకమ్మకుంటలో తవ్వకాలు చేపట్టింది హైడ్రా. మోకాళ్లోతు తవ్వగానే బతుకమ్మకుంటలో నీళ్లు వచ్చాయంటూ సోషల్ మీడియాలో కొంత మంది వీడియోలను షేర్ చేస్తున్నారు. బతుకమ్మకుంట బతికే ఉందంటూ స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాస్తున్నారు. అది పైప్ లైన్ పగలడం వల్ల వచ్చిన నీరని మరి కొంత మంది పోస్టు చేస్తున్నారు. దీంతో ఇది చర్చనీయాంశంగా మారింది. ఇది నిజమేనా..? బతుకమ్మకుంటలో 5 అడుగుల లోతు తవ్వగానే గంగమ్మ ఉబికి వచ్చిందా? వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..హైడ్రా పుణ్యమాని మళ్లీ జీవం పోసుకున్న 'బతుకమ్మ కుంట'. కబ్జా కోరల్లో చిక్కుకున్న బతుకమ్మ కుంటను పునరుద్ధరిస్తున్న హైడ్రా. మోకాలు లోతు మట్టి తీయగానే బయటపడ్డ చెరువు ఆనవాళ్లు - ఎక్స్ (ట్విట్టర్)లో హైడ్రా పోస్టర్‌ను షేర్ చేస్తూ ఈ వ్యాఖ్యలు రాశారు. 'పూడిక తీత పూర్తయితే, పూర్వపు జలకళ సంతరించుకోనున్న చెరువు. “హైడ్రా” హైదరాబాద్ జలవనరులకు రక్ష. ఆ జలవనరులను భవిష్యత్ తరాలకు అందించడమే రేవంతన్న ఆకాంక్ష' అని రాసుకొచ్చారు. మార్పు మెదలైంది అనే పేరుతో ఉన్న ఎక్స్ హ్యాండిల్ నుంచి కూడా ఇదేవిధంగా పోస్టు చేశారు.బతుకమ్మ కుంటలో హైడ్రా తవ్వకాలకు సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ.. 'శభాష్ హైడ్రా.. బతుకమ్మ కుంటకు ప్రాణం పోసిన హైడ్రా. హైడ్రా తవ్వకాల్లో బయటపడిన బతుకమ్మకుంట. మోకాళ్ల లోతుకే ఉప్పొంగిన గంగ. స్థానికుల ఆనందం. బతుకమ్మ కుంట కాదు.. ఇది మా స్థలమంటూ ఇప్పటివరకూ నమ్మబలికిన వారు ఇప్పుడేమంటారు అని అక్కడి స్థానికులు ప్రశ్నిస్తున్నారు' అని రాశారు.ఇదిలాఉండగా.. 'హైడ్రా మరోసారి అత్యుత్సాహం. బతుకమ్మ కుంటలో మోకాలి లోతులోనే నీళ్లు వచ్చాయంటూ గొప్పలు. తవ్విన చోట పైప్ పలగడంతో బయటికి వచ్చిన నీళ్లు. ఉప్పొంగిన గంగా అంటూ ప్రచారం' అంటూ మరి కొంత మంది యూజర్లు పోస్టు చేశారు.బతుకమ్మ కుంటలో మోకాల్ల లోతుకే నీళ్లు వచ్చాయా, లేదా కనుకొనేందుకు పలువురు బతుకమ్మ కుంట వద్దకు వెళ్లి స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. హైడ్రా అధికారులు.. సాయంత్రం జలమండలి అధికారులను సంప్రదించారు. దీంతో జలమండలి అధికారులు అక్కడికి వచ్చి పరిశీలించారు. అది భూమి నుంచి వచ్చిన నీరేనని, అక్కడ ఎలాంటి పైప్ లైన్ లేదని చెప్పారు. బతుకమ్మ కుంటలో వచ్చింది ఊట నీరేనని, సోషల్ మీడియాలో కొంత మంది చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని స్పష్టం చేసింది. 'బతుకమ్మ కుంటలో ఎలాంటి డ్రైనేజీ పైపు లైన్లు లేవని జలమండలి అధికారులు స్పష్టం చేశారు. బతుకమ్మ కుంటలో వేరే చోట తవ్వినా నీళ్లు రావడంతో.. ఊట నీరుగానే పరిగణించారు. బతుకమ్మ కుంట పునరుద్ధరణలో భాగంగా హైడ్రా తవ్వకాలు చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే. ఈ తవ్వకాల్లో ఊట నీరు వస్తే.. అది డ్రైనేజ్ లైన్లు పగిలి వచ్చిన మురుగు నీరుగా కొంతమంది సోషల్ మీడియా ప్రతినిధులు పనికట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారు. వాటిని నమ్మవద్దని హైడ్రా కోరుతోంది' అని హైడ్రా అధికారిక హ్యాండిల్ నుంచి పోస్టు చేశారు.40 ఏళ్ల కింద బతుకమ్మ కుంట విస్తీర్ణం 16 ఎకరాలుగా ఉండేది. ప్రస్తుతం దీని విస్తీర్ణం 5.15 ఎకరాలుగా ఉంది. బతుకమ్మకుంట పునరుద్ధరణకు హైడ్రా చర్యలు చేపట్టింది.అంబర్‌పేట పరిధిలోని బతుకమ్మ కుంటలో హైడ్రా చేపట్టిన తవ్వకాల్లో 5 అడుగుల లోతులోనే నీరు వచ్చిన విషయం వాస్తవమే. పైప్ లైన్ పగలడం వల్ల వచ్చిన నీళ్లని జరుగుతున్న ప్రచారంలో నిజంలేదు. అక్కడ ఎలాంటి పైప్ లైన్ లేదని జలమండలి అధికారులు స్పష్టం చేశారు.

# తండేల్ లో కలెక్షన్ల జాతర

రియల్ స్టోరీ ఆధారంగా తెరకెక్కిన 'తండేల్ ' మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించాడు. ప్రేమ కోసం బ్రతికే జంట లవ్ స్టోరీతో పాటుగా దేశభక్తి ని కూడా యాడ్ చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, ప్రొడక్షన్ వ్యాల్యూస్ సినిమాకు హైలెట్ అయ్యాయి.. సినిమా బ్లాక్ బాస్టర్ హిట్ అయ్యింది. ఇక కలెక్షన్స్ కు భారీగా వసూల్ చేసింది. ఈ మూవీ తొలి రోజు నుంచి 11 రోజుల వరకు బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తుంది.. థియేటర్లలోకి వచ్చిన 5 రోజులకే 100 కోట్ల క్లబ్ లోకి చేరడం మామూలు విషయం కాదు.. ఇక ఆరు రోజులకు ఎన్ని కోట్ల గ్రాస్ ను వసూల్ చేసిందో ఒకసారి చూద్దాం..శ్రీకాకుళం జిల్లా సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే జాలర్ల పరిస్థితి ఎలా ఉంటుంది అనేది ఈ స్టోరీగా తీసుకున్నారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో జరుగుతున్న కొన్ని పరిణామాలతో కూడిన స్టోరీ లైన్ఆధారంగా తెరకెక్కిన తండేల్ సినిమాను దాదాపు రూ. 75 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించారు. చందూ మొండేటి, నాగ చైతన్య కాంబో రావడంతో మూవీపై భారీ అంచనాలు నెలకున్నాయి.. ఈ మూవీ ప్రీరిలీజ్ బిజినెస్ కూడా ఎక్కువగానే జరిగింది. తండేల్ సినిమా వరల్డ్ వైడ్ రూ.52 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ చేసిందని సమాచారం. ఈ మూవీ బ్రేక్ ఈవెన్ టార్గెట్‌ను 105 కోట్ల గ్రాస్ కలెక్షన్లు, 54 కోట్ల షేర్ వసూలు చేయాల్సి ఉంటుంది అని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి.. షో పడినప్పటి నుంచి ఐదు రోజుల వరకు 70 కోట్లకు పైగానే వసూల్ చేసింది. ఇక పదకొండు రోజులకు గాను 125 కోట్లకు పైగా వసూల్ చేసిందని మేకర్స్ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేశారు. మరి ఈ మూవీ ఆరు రోజులకు గాను ఎన్ని కోట్ల కలెక్షన్లను అందుకుందో ఒకసారి చూద్దాం..తండేల్ మూవీ 11 రోజుల కలెక్షన్ల వివరాల్లోకెళ్తే.. ఈ సినిమా ఫస్ట్ డే పాజిటివ్ టాక్ సొంతం చేసుకోవడంతో కాసుల వర్షం కురుస్తుంది. బాక్సాఫీస్ దగ్గర సాలిడ్ వసూళ్లు రాబట్టింది. ఇలా తండేల్ తొలి రోజు ప్రపంచ వ్యాప్తంగా రూ.21.27 కోట్ల గ్రాస్ చేసి, హీరో నాగ చైతన్య కెరీర్‌లో తొలి రోజు అత్యధిక వసూలు రాబట్టిన మూవీగా నిలించింది.. అదే జోరు రెండో రోజు కూడా కొనసాగింది. రూ.20 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇక మూడో రోజు రూ. 22 కోట్లు. ఇక నాలుగవ రోజు రూ. 10 కోట్లకు పైగా వసూల్ చేసింది. ఐదో రోజు కలెక్షన్స్ చూస్తే తెలుగు రాష్ట్రాలు, కన్నడలో కలిపి రూ. 5 కోట్లు, ఓవర్సీస్‌తో కలిపి తండేల్ మూవీ 5 డే రూ. 6.5 కోట్ల గ్రాస్ వసూళ్లను నమోదు చేసే అవకాశముందని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. అంటే 80 కోట్లకు పైగా వసూల్ చేసిందనేకొనసాగజులకు 100 కోట్ల కు పైగా వసూల్ చేసిందని వార్తలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి. కేవలం ఐదు రోజుల్లో బాక్సాఫీస్ రికార్డులు బ్రేక్ చేసేలా కలెక్షన్స్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.. 10 రోజులకు వందకోట్లను క్రాస్ చేసింది. అలాగే 11 రోజులకు 125 కోట్లు వసూల్ చేసిందని తెలుస్తుంది. ప్రస్తుతం థియేటర్లలో పెద్దగా చెప్పుకొదగ్గ సినిమాలు లేవు. కలెక్షన్స్ పెరిగే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీలో టాక్.






# గ్లామర్ పెంచేసిన వర్షబొల్లమ్మ

చైల్డ్ ఆర్టిస్ట్ గా వెండి తెరకు పరిచయమైంది అందాల భామ వర్ష బొల్లమ్మ. ఆతర్వాత పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసింది. విజయ్ సేతుపతి హీరోగా నటించిన 96సినిమాలో స్టూడెంట్ గా కనిపించింది. అలాగే దళపతి విజయ్ నటించిన విజిల్ లోనూ ఆకట్టుకుంది. దళపతి విజయ్ విజిల్ సినిమాలో ఫుట్ బాల్ ప్లేయర్ గా కనిపించింది వర్ష. ఇక హీరోయిన్ గా మారిన తర్వాత ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన మిడిల్ క్లాస్ మెలోడిస్ తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమాలో తన క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో ప్రేక్షకులను తన నటనతో ప్రేక్షకుల చూపును తనవైపు తిప్పుకుంది అందాల ముద్దుగుమ్మ వర్ష బొల్లమ్మ. పక్కింటి అమ్మాయిలా కనిపించే రూపంతో ఆకట్టుకుంటూ కుర్రకారును ఫిదా చేస్తోందీ బ్యూటీ.. తెలుగులో రీసెంట్ గా ఊరుపేరు భైరవకోన అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ మధ్య గ్లామర్ మీద కూడా ఫోకస్ పెడుతూ అప్పుడప్పుడు ఫొటోస్ తో ఆకట్టుకుంటుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ థన్ ఆ బ్యూటీఫుల్ ఫోటోలను అభిమానులతో పంచుకుంటుంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తెలుగు, తమిళ్ భాషల్లో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది. గ్లామరస్ ఫొటోలతో కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ వయ్యారి భామ.



# రక్తదానం చేసి అభిమానాన్ని చాటుకున్న మణిశర్మ

ఐ అండ్ బ్లడ్ బ్యాంక్‌ను అభిమానుల దానంతోనే ఈ బృహుత్ కార్యాన్ని నిర్వహిస్తున్నానని చిరంజీవి చెబుతుంటారు. విశేషం ఏమంటే... సాధారణ ప్రజలు, చిరంజీవి అభిమానులే కాదు... సినిమా రంగానికి చెందిన ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు సైతం చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌కు రక్తదానం చేస్తుంటారు. కొంతమంది తమ జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి రక్తదానం చేసిన సంఘటనలూ ఉన్నాయి. తాజాగా ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ రక్తదానం చేసి చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇలా మణిశర్మ రక్తదానం చేయటం ఇది రెండోసారి. ఈ సందర్భంగా మణిశర్మ మాట్లాడుతూ "ఎప్పటి నుంచో రక్త దానం చేయాలని అనుకుంటున్నాను. నేను నా సంగీతాన్ని చిరంజీవిగారి సినిమాలకు అందించటం ద్వారా అభిమానాన్ని చాటుకున్నాను. ఇప్పుడు రక్తదానం చేయటం అనేది సంతోషంగా ఉంది. ఇది నా వంతు కర్తవ్యంగా భావిస్తున్నాను. లక్షలాది మంది ఇందులో భాగమయ్యారు. అందులో నేను ఒక బొట్టులాగా భావిస్తున్నాను. ఇలాంటి మంచి కార్యక్రమంలో అందరూ భాగం కావాలి" అన్నారు.



# మోనాలిసా విషయంలో ఆ ఇద్దరి మధ్య గొడవ

## చిత్ర నిర్మాణంలో అడ్డంకులు తప్పవా..?



రాత్రికి రాత్రే వైరల్‌గా మారింది మోనాలిసా. తన తేనె కళ్లు, అందం, చిరునవ్వుతో నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. దీంతో తన పూసల బిజినెస్ వదిలేసి తన గ్రామంకి వెళ్లిపోయింది. ఇదిలావుంటే మోనాలిసా పరిస్థితి తెలుసుకున్న బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రా ఆమె చిత్రాలు చూసి హీరోయిన్‌గా అవకాశం ఇస్తానని తెలిపాడు. ఇప్పటికే మణిపూర్ నేపథ్యంలో రాబోతున్న ఒక మూవీకి సంతకం కూడా చేసింది మోనాలిసా. ఈ సినిమా కోసమే ప్రస్తుతం యాక్టింగ్ పై ట్రెయినింగ్ కూడా తీసుకుంటుంది మోనాలిసా. మరోవైపు మోనాలిసాకి సంబంధించిన అన్ని పనులను దగ్గరుండి చూసుకుంటున్నాడు దర్శకుడు సనోజ్ మిశ్రా. అయితే సనోజ్ మిశ్రా .. మోనాలిసాతో క్లోజ్‌గా ఉండటంపై బాలీవుడ్ నిర్మాత జితేంద్ర నారాయణ్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. సనోజ్ మిశ్రాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సనోజ్ మోనాలిసాను పబ్లిసిటీ కోసం వాడుకుంటున్నారని, ఆమెను ట్రాప్ చేస్తున్నారని, తప్పుదారి పట్టిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. తాజాగా ఈ వ్యాఖ్యలపై సనోజ్ మిశ్రా స్పందించారు. మోనాలిసా నా కూతురు లాంటిదని తెలిపాడు. ఆమె నా కూతురు వయసు ఉంటుంది. నేను ఆమెను వేధించట్లేదు. ఆమె ఇష్టపూర్వకంగానే సినిమాలో నటిస్తుంది. మోనాలిసా ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆమెను నేనే యాక్టింగ్ నేర్పిస్తున్నాను. ఇది తప్పుదోవ పట్టించడం కాదు. తనకి యాక్టింగ్ వచ్చింది అన్నప్పుడు సినిమా స్టార్ట్ చేస్తానని తెలిపాడు. మరో వైపు జితేంద్ర నారాయణ్‌పై కూడా విమర్శలు కూడా గుప్పించాడు. తన అబద్ధాలతో మొత్తం దేశాన్నే ట్రాప్ లోకి లాగుతున్నాడని మండిపడ్డారు. ఇక వీరిద్దరి గొడవతో ప్రాజెక్ట్ ఆగిపోతుందేమోనని భయపడుతుంది మోనాలిసా.

# ఐపీఎస్, ఐఎఎస్‌లు పాసవ్వొచ్చు..

## కానీ అమ్మాయిలు సినిమాలకు రావడం కష్టం




సినిమా ఇండ్రస్ట్రీలోకి అమ్మాయిలు రావడంపై ఆసక్తికర విషయాలను పంచుకుంటి నటి ధన్య బాలకృష్ణన్. ఆమె కీలక పాత్రలో వస్తున్న తాజా చిత్రం బాపు ఏ ఫాదర్స్ సూసైడ్ స్టోరీ.. అనేది ఉపశీర్షిక. సీనియర్ నటులు బ్రహ్మాజీ, ఆమని, బలగం సుధాకర్ రెడ్డి ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ సినిమాకు దయా దర్శకత్వం వహిస్తుండగా.. అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకృష్ణ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ వేడుకలో ధన్య మాట్లాడుతూ.. బాపు అనే సినిమా నా కెరియర్‌లో నేను ఎప్పుడూ నా లైఫ్‌లో మర్చిపోని ఒక ప్రాజెక్ట్ ఇది. ఎందు కంటే ఎందుకంటే ఫస్ట్ టైం నా బాపు నాకు ఫోన్ చేసి చాలా గర్వంగా ఉందని చెప్పాడు ఈ సినిమా చేసినందుకు. సిటీ అనేది ఒక శరీరం అయితే పల్లెటూరు అనేది దాని ఆత్మ. అందుకు పల్లెటూరు మీద వచ్చే సినిమాలలో ఒక ఆత్మ దాగి ఉంటుంది. అందుకే మా నాన్న చెబుతుండేవాడు. ఎప్పటికి ఒక పల్లెటూరు కథ చేయమని.. ఇన్ని రోజులకు ఆ కల నేరవేరింది. ముందుగా నేను నటి అవుదాం అనుకుంటున్నాను అని చెప్పినప్పుడు మా నాన్న ఒకే చెప్పినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. సినిమా ఇండస్ట్రీలోకి అమ్మాయిలను పంపించడం అనేది చాలా పెద్ద విషయం. ఇండియాలో అయితే చెప్పాల్సిన పనిలేదు. మేము పాస్ అవ్వొచ్చు కానీ.. అమ్మ నాన్నల్ని ఒప్పించడం వాళ్ళ చుట్టాలు ఉన్న వాళ్ళని ఒప్పించడం అనేది చాలాకష్టం. అలాంటి పరిస్థితుల్లో నాన్న నన్ను నమ్మాడు. నేను ఇండ్రస్ట్రీకి వెళ్లిన అనంతరం కూడా ఎప్పుడు అక్కడ ఎలా ఉంది పరిస్థితి అని అడుగలేదు. అలాంటి ఫ్యామిలీకి అలాంటి నాన్నకి పుట్టినందుకు నేను చాలా గర్వపడుతున్నాను అంటూ ధన్య చెప్పుకోచ్చింది.

# రాజమౌళికి లవ్ ట్రాక్..

## అది నిజమేనా.. ఏఐ సృష్టా..?

టాలీవుడ్ అగ్ర దర్శకుడు రాజమౌళి సినిమాల్ని డైరెక్ట్ చేయడమే కాదు.. ఆయన తీసే సినిమాల్లో అప్పుడప్పుడు ఏదో ఒక మూలన అతిథి పాత్రలో మెరుస్తుంటారు. సై', 'మజ్ను', 'బాహుబలి', 'కల్కి 2898 ఏడీ' వంటి చిత్రాల్లో ఆయన కనిపించిన సంగతి తెలిసిందే. సినిమాల్లోనూ కాదు గతంలో ఓ సీరియల్‌లోనూ ఆయన నటించారు. దీనికి సంబంధించిన రేర్ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. అందులో ఆయనకో లవ్ ట్రాక్ ఉంది. అది ఎవరితో అనుకుంటున్నారా? ఇప్పటి పాపులర్, హాట్ యాంకర్ రష్మీ గౌతమ్‌తో. వీరిద్దరికీ లవ్ స్టోరీ ఏంటి అనుకుంటున్నారా?



అయితే ఈ స్టోరీ చదివేయండి.. ఇప్పుడు స్టార్ యాంకర్‌గా, నటిగా కొనసాగుతున్న రష్మీ కెరీర్ బిగినింగ్‌లో టీవీ సీరియల్స్ కోసం వర్క్ చేసింది. ఆమె ప్రధాన పాత్ర పోషించిన సీరియల్ 'యువ'. అప్పట్లో ట్రెండ్ సృష్టించిన ఈ సీరియల్‌లో రాజమౌళి గెస్ట్ రోల్‌లో కనిపించారు. ఇందులో రాజమౌళి రష్మీపై ఒక సరదా లవ్ ట్రాక్ ఉంటుంది. 'ఐ లవ్ యూ' అంటూ ఆమె తన మనసులోని మాట చెబుతుంది. అందులో రష్మి రేడియో జాకీగా పని చేస్తుంది. రాజమౌళి రేడియో వ్యూవర్‌గా రోజు గంటలపాటు మాట్లాడటంతో లవ్ పుట్టికొస్తుంది. అది ఎంత వరకూ వెళ్లింది అనేది ట్రాక్. దీనికి సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు వండర్‌గా ఫీల్ అవుతున్నారు. వీరిద్దరూ ఎప్పుడు నటించారు? ఇదెప్పుడు జరిగిందంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరికొందరేమో ఇది నిజం కాదని.. ఏఐ జనరేటెడ్ వీడియో అని కామెంట్స్ చేస్తున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించిన రాజమౌళి 'శాంతి నివాసం' అనే సీరియల్‌తో దర్శకుడిగా మారారు. తదుపరి ఆయన స్టూడెంట్ నం.1'తో వెండితెరకు దర్శకుడిగా పరిచయమయ్యారు. అక్కడి నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ జక్కన్న సాధించిన ఘనత అందరికీ తెలిసిందే! ప్రస్తుతం ఆయన మహేశ్‌బాబు ప్రాజెక్ట్ కోసం వర్క్ చేస్తున్నారు.

# భారతజాతి ముద్దుబిడ్డ ...శివాజీ



**పుణె,ఫిబ్రవరి19( వెలుతురు ):**

భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు.. యావత్ భారతం వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే చత్రపతి శివాజీ జయంతి నేడు. మరాఠా రాజ్య స్థాపకుడు శివాజీ గొప్ప యోధుడు. అలాంటి యోధుడి జన్మధినాన్ని భారత్?లో వేడుకగా జరుపుకుంటుంటారు. మరీ ముఖ్యంగా మహారాష్ట్రలో పండగలాగా జరుపుకుంటారు. మాస్టర్ స్ట్రాటజిస్ట్?గా పేరుగాంచిన ఛత్రపతి శివాజీ మొఘలులపై అనేక యుద్దాలు చేసి మరాఠా సామ్రాజ్యాన్ని రూపొందిచాడు. 1674లో శివాజీకి చక్రవర్తిగా పట్టాభిషకం జరిగింది. అలాంటి గొప్ప వీరయోధుడి 395 వ జయంతి నేడు.ఛత్రపతి శివాజీ క్రీ.శ. 1630 ఫిబ్రవరి 19వ సంవత్సరం వైశాఖమాసపు శుక్లపక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర గల శివనేరి కోటలో షాహాజీ, జిజియాబాయి పుణ్యదంపతులకు జన్మించాడు. వీరు మహారాష్ట్రలోని వ్యవసాయ బొస్లే కులానికి చందినవారు.శివాజీ దేశ, కాల పరిస్థితులను అర్థం చేసుకుని దేశాన్ని కాపాడాడు. సమాజానికి సరియైన దిశా నిర్దేశర చేశాడు. ఆ కాలంలోనే శివాజీ 'హిందవీ స్వరాజ్' ని నిర్మించాడు. అప్పటి హిందూ రాజులకు భిన్నమైన రీతిలో సరికొత్తగా ఆలోచించాడు.శివాజీ ఎంతటి ధీరాగ్రేసరుడో అంతటి దయామూర్తి కూడా. హిందూ దేశంలో హిందువులు సగర్వంగా జీవించగలిగే స్థితిని నిర్మాణం చేసినవాడు శివాజీ.

# టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య

**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, (వెలుతురు) :**



అక్కయ్యపాలెం ఎన్జీజీఓఎస్ కాలనీలో విష్ణు విల్లా అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న టెన్త్ క్లాస్ విద్యార్థిని కే. సాస అనుమానాస్పద పరిస్థితుల్లో ఆత్మహత్యకు పాల్పడింది. సీతమ్మధారలోని ప్రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్న ఈ బాలిక ఏమి జరిగిందనేది స్పష్టంగా తెలియరాలేదు. కుటుంబ సభ్యులు గమనించి హాస్పిటల్‌కు తరలించేందుకు ప్రయత్నించినా, మార్గమధ్యంలోనే మృతి చెందింది. సమాచారం అందుకున్న నాలుగో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాలిక ఆత్మహత్యకు గల కారణాలపై అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.

# విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి

**మేడ్చల్, ఫిబ్రవరి 19, ( వెలుతురు) :**

మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కేశవనగర్ కాలనీలో శ్రీ అన్నపూర్ణ దేవి సహిత విశ్వనాథస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ కాశీ విశ్వనాధ ఆలయాలు తక్కువ సంఖ్యలో ఉంటాయి, బొడుప్పల్ లో ఈ ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన దాతలందరికి స్వామి వారి ఆశీస్సులు ఉండాలి. ఎన్నో ఏండ్లుగా పూర్తి కానీ ఘట్కేసార్ ఫ్లై ఓవర్ పనులు ప్రారంభం అయ్యాయి. పదేండ్లుగా పూర్తికాని సొంత ఇల్లు కలను మా హయంలో పూర్తి చేస్తున్నాము. కాశీ విశ్వనాథుని ఆశీస్సులు ప్రజలపై,రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రి వర్గం పై ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# ఢిల్లీని దాటేసిన భాగ్యనగరం

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ( వెలుతురు)**

హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హైదరాబాద్‌లో సెటిల్ అవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కూడా నగరబాట పడుతున్నారు. నగరంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉండంటతో సిటీలో సెటిల్ అయ్యేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దీంతో హైదరాబాద్ నగర జన సాంద్రత పెరిగుతోంది. జన సాంద్రత విషయంలో తాజాగా దేశ రాజధాని ఢిల్లీని హైదరాబాద్ వెనక్కి నెట్టింది.తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ -2024 నివేదిక గణంకాలు వెల్లడించింది. నగరంలో చదరపు కిలోమీటరుకు 18,161 మంది జనాభా సాంద్రత ఉన్నట్లు వెల్లడించింది. ఈ సంఖ్య రాజధాని ఢిల్లీలో చదరపు కిలోమీటరుకు 11,313 మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. జన సాంద్రత విషయంలో ఇండియాలో ముంబై తొలి స్థానంలో ఉంది. అక్కడ చదరపు కిలోమీటరుకు 28,508 ఉన్నట్లు గణాంకాల ద్వారా వెల్లడైంది. ప్రపంచంలో అత్యంత జనసాంద్రత కలిగిన నగరంగా ఫిలిప్పీన్స్‌లోని మనీలా నిలిచింది. అక్కడ ఒక చదరపు కిలోమీటరులో 43,079 మంది నివసిస్తున్నారు.అయితే వేగవంతమైన పట్టణీకరణ ఓ సవాల్ లాంటిదేనని నిపుణులు అంటున్నారు. అది రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిందని చెబుతున్నారు. జనాభా పెరుగుదలతో ఓ వైపు హైదరాబాద్ నగరం వృద్ధి పథంలోకి వెళ్తున్నా.. అదే సమయంలో అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించటం ప్రభుత్వానికి శక్తికి మించిన పని అంటున్నారు. పెరగుతున్న జనాభా మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, ఇండ్ల నిర్మాణంపై ఒత్తిడిని పెంచుతాయని చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. ఓ వైపు హైదరాబాద్ నగరంలో జన సాంద్రత పెరుగుతుండగా.. తెలంగాణలో మాత్రం పరిస్థితి వేరుగా ఉంది.2011 జనాభా లెక్కల డేటా ప్రకారం.. రాష్ట్ర జనాభా 3.5 కోట్లుగా ఉంది. తెలంగాణ మ్రొత్తం 1,12,077 చదరపు కిలోమీటర్ల భౌగోళిక విస్తీర్ణాన్ని కలిగి ఉంది. చదరపు కిలోమీటరుకు 312 మంది జనాభా సాంద్రతను కలిగి ఉంది. 2031 నాటికి ఇది మరింత తగ్గే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో యువ జనాభా కూడా తగ్గుతున్నట్లు అంచనా వేస్తున్నారు. 2031 నాటికి 39 ఏళ్ల వయస్సు లోపు ఉన్నవారి జనాభా 0.23 శాతం తగ్గే ఛాన్స్ ఉందని అంటున్నారు. అదే సమయంలో 40 ఏళ్లు పైబడిన వారి సంఖ్య పెరుగుతుందని.. దీని కారణంగా రాష్ట్రంలో వృద్ధ జనాభా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ అంశం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.

# మమతా వర్సెస్ పవన్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 (వెలుతురు)**

మహూ కుంభమేళాను మృత్యు కుంభమేళాగా యూపీ ప్రభుత్వం మార్చిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ,యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పై ఫైర్ అయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన మమత యూపీ ప్రభుత్వం కుంభమేళా నిర్వహించడంలో విఫలమైందని విమర్శించారు. జనవరి 29వ తేదీన ప్రయోగరాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో 30 మంది భక్తులు మృతి చెందారు. 60 మంది గాయపడ్డారు. గత శనివారం న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో కుంభమేళాకు వెళ్లే రైలు ఎక్కే క్రమంలో జరిగిన తొక్కిసలాటలో మరో 18 మంది మృత్యువాత పడ్డారు.కుంభమేళా అసెంబ్లీ వేదికగా పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. మహా కుంభమేళాను, యోగీ ఆధిత్యనాథ్ ప్రభుత్వం మృత్యుకుంభంగా మార్చి వేసిందని ఆరోపించారు. మృతుల సంఖ్యను తక్కువగా చూపించే ప్రయత్నం యూపీప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. ప్రజలు, మీడియా చేసే విమర్శలు నుంచి తప్పించుకునేందుకు వందల మృత దేహాలను దాచి పెట్టారని ఆరోపించారు. మహా కుంభమేళాను తాను కూడా గౌరవిస్తానని, గంగా మాత అంటే ఎంతో గౌరవమని చెప్పుకొచ్చారు మమతా బెనర్జీ. అయితే యూపీ ప్రభుత్వం చేసిన ఏర్పాట్లను తీవ్రంగా తప్పుబట్టారు. యోగి సర్కార్ సరైన ఏర్పాట్లు చేయలేదని, చేసి ఉంటే ఈ పరిస్థితి ఏర్పడేది కాదని మమత అభిప్రాయపడ్డారు. మహా కుంభమేళాలో వీఐపీ సంస్కృతి నడిచిందని, ధనికుల కోసం లక్ష డేరాలు, చక్కటి ఏర్పాట్లు చేశారన్నారు. అదే రీతిలో పేదలకు ఎందుకు ఏర్పాట్లు చేయలేదని యోగీ సర్కార్‌ను నిలదీశారు. పేద ప్రజలకు అవరమైన కనీస ఏర్పాట్లను యూపీ ప్రభుత్వం చేయలేదని, ఈ మహా కుంభమేళాను నిర్వహించడంలో ఎలాంటి ప్రణాళిక లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మమత బెనర్జీ చేసిన కామెంట్స్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ స్పందించారు. సనాతన ధర్మంపై కామెంట్స్ చేయడం నాయకులకు చాలా ఈజీ అయిపోయిందని మండిపడ్డారు. కోట్ల మంది విశ్వాసాలను దెబ్బతిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్ల మంది ఒక చోటకు చేరినప్పుడు చాలా సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. జరిగిన దుర్ఘటనలకు విచారం వ్యక్తం చేయాల్సిందే కానీ విమర్శలు సరికాదని సూచించారు. రికార్డు స్థాయిలో కుంభమేళాకు భక్తులు - యూపీ ప్రభుత్వం 37 రోజుల్లో 55 కోట్ల మంది మహా కుంభమేళాకు వచ్చారని యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ఇది రికార్డుగా యోగీ సర్కార్ పేర్కొంది. గంగ, యమున, సరస్వతి నదుల సంగం ప్రయాగ్ రాజ్‌లో ఫిబ్రవరి 14 నాటికి 50 కోట్ల మంది పవిత్ర స్నానాలు ఆచరించారని వెల్లడించింది. ఈ నాలుగు రోజుల్లోనే మరో 5 కోట్ల మంది మహా కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది.

# అయోధ్యలో కుట్ర భగ్నం





**లక్నో, ఫిబ్రవరి 19 ( వెలుతురు )**

అయోధ్యలోని రామమందిర పరిసరాల్లో అనుమానాస్పద డ్రోన్ ఎగురుతూ కనిపించడం కలకలం రేపింది. వెంటనే అప్రమత్తమైన భద్రతా అధికారులు డ్రోన్‌ను నేలకూల్చారు. ఆలయానికి సమీపంలో ఇలాంటి ఘటనలు జరగడం భద్రతాపరమైన ఆందోళనలను రేకిత్తించింది.. వాస్తవానికి రామమందిర ప్రాంతంలో, ఆలయానికి దగ్గరగా డ్రోన్ల ఉపయోగించడాన్ని ప్రభుత్వం నిషేధం విధించింది.. అయితే, యాంటీ డ్రోన్ వ్యవస్థను పరీక్షిస్తున్న సమయంలో ఈ అనుమానాస్పద డ్రోన్ గుర్తించినట్లు అధికారులు తెలిపారు. భద్రతా అధికారులు వెంటనే అప్రమత్తమై, డ్రోన్‌ను నేలకూల్చినట్లు ప్రకటించారు.రామాలయం ప్రాంతంలో గందరగోళం సృష్టించేందుకు, పెద్ద సంఖ్యలో భక్తులను చంపేందుకు ఇది ఒక లోతైన కుట్ర అంటూ పేర్కొంటూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో దర్యాప్తు జరుగుతోందన్న పోలీసులు మరిన్ని వివరాలు ఇవ్వడానికి నిరాకరించారు.ముందుగా, బాంబు నిర్వీర్య దళం డ్రోన్ కెమెరాను క్షుణ్ణంగా పరిశీలించి, ఎటువంటి భద్రతా ముప్పు లేదని నిర్ధారించిందని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి రామ జన్మభూమి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.డ్రోన్ ను నేలకూల్చిన తర్వాత.. వెంటనే రంగంలోకి అధికారులు అనుమానిత వ్యక్తిని గుర్తించి, అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.. ప్రాథమిక విచారణలో, నిందితుడు హర్యానాలోని గురుగ్రామ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిసింది. ఆలయ భద్రతను మరింత మెరుగుపరిచేందుకు నూతన భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలు నిర్ణయించాయి.రామమందిర పరిసరాల్లో డ్రోన్ల నిషేధాన్ని మరింత కఠినతరం చేస్తున్నట్లు భద్రతా అధికారులు ప్రకటించారు. ఆలయానికి రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఎక్కడైనా డ్రోన్ ఎగురుతున్నా, యాంటీ డ్రోన్ వ్యవస్థ వెంటనే గుర్తించి చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు. రామమందిరం వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండే కారణంగా, భద్రతా చర్యల్లో ఎటువంటి లోపం ఉండకూడదని.. ఈ ఘటన నేపథ్యంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులు నిర్ణయించారు.

# సైబర్ మోసాలకు చెక్...

**ముంబై, ఫిబ్రవరి 19, (వెలుతురు)**



సైబర్ నేరాల కట్టడి ఇప్పుడో సవాల్‌గా మారింది. అమాయకులను మోసం చేసేందుకు.. ప్రతీ సందర్భాన్ని అనుకూలంగా మార్చుకుంటున్నారు సైబర్ నేరగాళ్లు. నేడు సామాన్యులకు అతిపెద్ద సమస్య ఆన్‌లైన్ స్కామ్, సైబర్ మోసం. తమ సౌలభ్యం కోసం ప్రతి చెల్లింపు, ప్రయాణ టికెట్ బుకింగ్ నుంచి ప్రతిదీ ఆన్‌లైన్‌లోకి వచ్చింది. క్రమంగా మోసాలకు కొత్త డిజిటల్ పద్ధతులు కనిపెడుతూనే ఉన్నారు. టెలిమార్కెటర్ల ముసుగులో అనేక మోసాలు జరిగాయి. నేటికీ స్కామర్లు ఈ పద్ధతిని ఎక్కువగా అమలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. కానీ ఇప్పుడు స్కామర్లకు చెక్ పెట్టేందుకు ట్రాయ్ సిద్ధమవుతోంది. సామాన్యులను కాపాడటానికి, స్పామ్ కాల్స్, మెసేజ్‌లను నియంత్రించడానికి ట్రాయ్ కొత్త ప్రణాళికను సిద్ధం చేసింది.టెలికాం రంగాన్ని నియంత్రించే ట్రాయ్, ఇప్పుడు స్కామ్ సంఘటనలను ఆపడానికి స్పామ్ కాల్స్, సందేశాలను అరికట్టడానికి సిద్ధమైంది. టెలి మార్కెటింగ్ కంపెనీలు కూడా దీని పరిధిలోకి తీసుకువచ్చేందుకుంది ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా త్వరలో ఒక సంప్రదింపు పత్రాన్ని తీసుకురానుంది. ఇది టెలి మార్కెటర్లను నియంత్రించడానికి ఒక చట్రం కావచ్చు. స్కామర్లు స్కామ్ చేయడానికి సాధారణంగా అత్యంత ప్రజాదరణ పొందిన పద్ధతి అయిన టెలిమార్కెటింగ్ కాల్స్, %వామీ% లను పర్యవేక్షించడానికి నిబంధనలు ఉండవచ్చు. స్పామ్ కాల్స్, సందేశాలను నియంత్రించడానికి ఇప్పటికే ఉన్న నియమాలు ఇంకా వాటి ప్రభావాన్ని చూపించడం లేదు. ఈ నేపథ్యంలో కొత్త రూల్స్ తీసుకువచ్చేందుకు సిద్ధమవుతోంది.మరోవైపు, ట్రాయ్ ప్రణాళికను టెలికాం కంపెనీలు చాలా విమర్శిస్తున్నాయి. స్పామ్‌ను నియంత్రించడానికి ప్రస్తుతం రూపొందించిన నియమాలు ప్లేయర్‌లు, టెలి మార్కెటర్‌ల వంటి ప్రధాన వాటాదారులను మినహాయించాయని రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ మరియు వొడాఫోన్ ఐడియా వంటి కంపెనీలు చెబుతున్నాయి. అదే సమయంలో, దీనిపై కొత్త నిబంధనలు ఎప్పుడు తీసుకువస్తామో, అప్పుడు అన్ని పార్టీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని ట్రాయ్ తెలిపింది. వారి ఆందోళనలను తొలగించడానికి కృషి చేస్తామని ట్రాయ్ చెబుతోంది.టెలికాం కంపెనీల అతిపెద్ద ఆందోళన ఏమిటంటే వారు టెలి మార్కెటింగ్, %యు% ప్లాట్‌ఫామ్‌లకు మౌలిక సదుపాయాల ప్రదాత మాత్రమే. కానీ స్పామ్‌ను ఆపడానికి, అదనపు నియమాలు, నిబంధనలు, నిర్వహణ ఖర్చులను వాటిపై విధించడం జరుగుతుంది. ఇదిలావుంటే, భారతదేశంలో ప్రతిరోజూ 1.5 నుండి 1.7 బిలియన్ల వాణిజ్య సందేశాలు పంపడం జరుగుతుంది. ఈ విధంగా, ప్రతి నెలా దేశంలోని అన్ని టెలికాం వినియోగదారులకు మొత్తం 55 బిలియన్ వాణిజ్య సందేశాలు పంపడం జరుగుతుంది. అటువంటి పరిస్థితిలో, వీటిలో స్పామ్‌ను గుర్తించడం సంక్లిష్టమైన, ఖరీదైన పని. ఈ నేపథ్యంలో ఆందోళన వ్యక్తమవుతోంది. చూడాలి మరీ ట్రాయ్ తీసుకువచ్చే కొత్త నిబంధనలు ఏమేరకు సామాన్యులకు సైబర్ క్రైమ్ నుంచి రక్షణగా ఉంటాయో..!

# రీ సర్వే రాజకీయం...



**హైదరాబాద్, ఫిబ్రవరి 19, ( వెలుతురు)**

తెలంగాణలో కులగణన తప్పుల తడక అంటూ విపక్షాలు, బీసీ , ఎస్సీ ఎస్టీ సంఘాల నుంచి విమర్శలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. తొలిరోజు రీసర్వేకు మంచి స్పందన వచ్చిందన్నారు అధికారులు. ఈనెల 28వరకు రీసర్వే కొనసాగుతుందని.. కులగణనలో వివరాలు నమోదు చేసుకోనివారంతా ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. రెండోసారి సర్వేకోసం మూడంచెల విధానాన్ని అమలు చేస్తున్నారు అధికారులు. ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ లోనూ వివరాలు సేకరిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుంది తెలిపారు. ఫోన్ చేసిన వారి ఇళ్లకి వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేసుకుంటున్నారు. తొలి దశ కులగణనలో పాల్గొననివారు తమ ఆధార్, మొబైల్ నంబర్, అడ్రస్, పోస్టల్ పిన్‌కోడ్ లాంటి వివరాలను కాల్ సెంటర్‌కు అందజేస్తున్నారు. మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సెంటర్స్‌లో వివరాలు నమోదు చేసుకుంటున్నారు. ఆ డీటెయిల్స్ ఆధారంగా సర్వే అధికారులే వారి ఇళ్లకు వెళ్లి వివరాలను సేకరిస్తున్నారు.కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏకంగా బీసీ కమిషన్ రంగంలోకి దిగింది. ఛైర్మన్ నిరంజన్ సహా బీసీ కమిషన్ సభ్యులు.. రాపోలు జయప్రకాశ్, సురేందర్ కూడా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. బీసీ కమిషన్ ఛైర్మన్ చాంద్రాయణగుట్ట కుమ్మరివాడి బస్తీలో తిరిగారు. గతంలో సర్వేలో పాల్గొనని వారి ఇంటికెళ్లి.. కులగణనలో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని అవగాహన కల్పించారు.గతంలో నిర్వహించిన సర్వేలో మొత్తం కోటి 15లక్షల కుటుంబాలకు గాను కోటి 12 లక్షల కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్ఈలో వెల్లడించింది. కులగణనలో పాల్గనని 3లక్షల 56వేల మంది కోసం రెండోసారి సర్వేకు అవకాశం కల్పించింది.

కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు..

రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ కులంపై చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన కామెంట్స్ చేశారు. రాహుల్ గాంధీ కులము, మతము జాతి లేనివారంటూ వ్యాఖ్యానించారు. రాహుల్ తల్లి సోనియాగాంధీ క్రిస్టియన్ అని, రాహుల్ గాంధీ తాత ఫిరోజ్‌ఖాన్ గాంధీ.. రాజీవ్ గాంధీ తండ్రి ముస్లిం అయితే రాహుల్ గాంధీ కూడా ముస్లిం అవుతారన్నారు. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి కామెంట్లకు సంజయ్ కౌంటర్ ఇస్తూ.. తెలంగాణ రాష్ట్రంలో కులం, మతం మీద చర్చ జరుగుతుండటం దురదృష్టకరమన్నారు. 1994లో మోదీ కులాన్ని బీసీగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. తండ్రి కులమే కొడుకుకు వస్తుందంటున్న కాంగ్రెస్ వాళ్లు సమాధానం చెప్పాలని.. నరేంద్ర మోదీ పక్కా ఇండియన్ అంటూ పేర్కొన్నారు. 10 శాతం ముస్లింలను బీసీలుగా మార్చారు. బీసీలకు ఇచ్చేది 32 శాతమే. 42 శాతం ఎలా అవుతుందన్నారు. లవ్ జిహాదీ, మత మార్పిడిలకు వ్యతిరేకంగా మహారాష్ట్ర తరహాలో తెలంగాణలోనూ చట్టం రావాలన్నారు. హిందూ బీసీలకు 42శాతం ఇస్తే కేంద్రం సహకరిస్తుందంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.బీసీలకు రిజర్వేషన్ కల్పించాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. కాంగ్రెస్ చేసిన కులగణనను ఒక్క కులసంఘం కూడా ఆమోదించలేదని విమర్శించారు..కాంగ్రెస్ ప్రభుత్వం రెండోసారి కులగణన కూడా చిత్తశుద్ధితో చేయడం లేదంటున్నారు బీఆర్ఎస్ నేతలు. బీసీలకు న్యాయం చేయాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి కనిపించడం లేదని ఆరోపించారు..ఇక ఈ రీ సర్వేతోనైనా కులాల లెక్క తేలుతుందా? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తారా అని కులసంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com